For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books



https://amaravathiteacher.com

రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ
ఆంధ్రప్రదేశ్ - అమరావతి

# తేనె చినుకులు - 3

## తెలుగు వాచకం F

## ఎనిమిదో తరగతి

(ద్వితీయ భాష)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రచురణ
అమరావతి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ

https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

## విద్యార్థులకు సూచనలు

పిల్లలూ!...

- మీరందరూ ధారాళంగా చదవగలగాలి. తెలిసిన దాని గురించి సొంతంగా రాయగలగాలి. ఒకవేళ మీరు చదవడం, రాయడం చేయలేకుంటే మీ ఉపాధ్యాయుడి సాయంతో చదవడం, రాయడం నేర్చుకోండి.
- మీకోసం మీరు నేర్చుకోవలసిన అంశాలను దృష్టిలో పెట్టుకొని తెలుగు పుస్తకాన్ని రూపొందించారు. మీ పుస్తకంలో మీరు సాధించాల్సిన సామర్థ్యాల గురించి ఒక పేజీలో ఇచ్చారు. విద్యాసంవత్సరం పూర్తయ్యేసరికి మీరు వీటిని చేయగలగాలి. వాటిని చదవండి.
- ప్రతి పాఠం ప్రారంభంలో చిత్రం / పేరా / సంఘటన / పద్యం ఉంటుంది. వాటి గురించి మాట్లాడండి. ప్రశ్నలకు జవాబులను చెప్పండి.
- 'విద్యార్థులకు సూచనలు' అనే గడిలోని సూచనలు చదివి అర్థం చేసుకొని పదాల అర్థాలు తెలుసుకోండి.
- మీ ఉపాధ్యాయుడు పాఠంలోని విషయం గురించి బోధించేటప్పుడు తప్పనిసరిగా మీకు తెలియని పదాలు, వాక్యాలు, విషయాల గురించి ప్రశ్నించండి, చర్చించి తెలుసుకోండి.
- తరగతిగదిలో చర్చలు జరుగుతున్నప్పుడు, జట్టుపనులు నిర్వహిస్తున్నప్పుడు మీరు కూడా పాల్గొనాలి, మాట్లాడాలి, అవసరం అయితే ప్రశ్నించాలి.
- పాఠం తర్వాత 'ఇవి చేయండి' అనే పేరుతో అభ్యాసాలు ఉన్నాయి. వీటిని మీరు సొంతంగా చేయాలి. ప్రశ్నలకు మీరే ఆలోచించి సొంతంగా జవాబులు రాయాలి. ఎట్టి పరిస్థితుల్లో గైడ్లు, స్టడీ మెటీరియల్, ప్రశ్నల జవాబులు చూసి రాయకూడదు. ఒకవేళ అలా రాస్తే ఫార్మేటివ్ మూల్యాంకనంలో మీకు మార్కులు ఇవ్వరు.
- పాఠంలోని ప్రాజెక్టుపనులను, ప్రశంసకు సంబంధించిన అంశాలను మీరు మీ మిత్రుల సహాయంతో చేయవచ్చు. వీటిని ఎలా చేయాలో మీ ఉపాధ్యాయుణ్ణి అడిగి తెలుసుకోండి. వీటిని చేసిన తర్వాత మీరు ఎలా చేసారు? ఏం చేసారు? ఏం నేర్చుకున్నారు మీరే సొంతంగా చెప్పాల్సి ఉంటుంది.
- సృజనాత్మకతలోని అంశాలను ఎలా చేయాలో తరగతిగదిలో మీ ఉపాధ్యాయుణ్ణి అడిగి తెలుసుకోండి. మీరు తరగతిలో రాసి చూపాలి. దీనిపైన చర్చ జరిగిన తర్వాతనే మీ నోటుపుస్తకాలలో రాయాలి.
- చదవడం, పదజాలంలోని అభ్యాసాలను మీరే సొంతంగా చేయండి. చేయలేని వాటి గురించి మాత్రమే ఉపాధ్యాయుణ్ణి అడిగి తెలుసుకోండి.
- అభ్యాసాలలో ఇచ్చిన 'భాషను గురించి తెలుసుకుందాం'లోని వ్యాకరణాంశాలు మీకు అర్థంకావడానికి మొదట ఉదాహరణలు ఇచ్చారు. వాటి ఆధారంగా మీకు అర్థమయ్యేలా సూత్రాన్ని ఇచ్చారు. కాబట్టి ఉదాహరణలను జాగ్రత్తగా పరిశీలించి వాటిని విశ్లేషించి సూత్రాన్ని తెలుసుకోండి.
- ప్రతిపాఠంలో చివరకు 'నేనివి చేయగలనా?' అనే పేరుతో పట్టికలో కొన్ని వాక్యాలు ఉన్నాయి. ఒక్కొక్క వాక్యాన్ని చదవండి. చేయగలిగితే 'ఔను' వద్ద చేయలేకుంటె 'కాదు' వద్ద '✓' పెట్టండి. వీటిలో మీరు చేయలేనివాటి గురించి మీ ఉపాధ్యాయుడి సహాయంతో పునరభ్యాసం చేయండి.
- ఉపవాచకం పాఠాలను మీరే సొంతంగా చదవండి. వాటి గురించి మాట్లాడండి.
- పాఠాలకు సంబంధించిన ఇతర పుస్తకాలను, గ్రంథాలను పాఠశాల గ్రంథాలయానికి వెళ్ళి అడిగి తీసుకొని చదవండి.
- మీరు తప్పనిసరిగా నిఘంటువును ఉపయోగించడం అలవాటుచేసుకోండి. వార్తాపత్రికలు, మ్యాగజైన్లు, కథల పుస్తకాలు వంటివి చదవడం అలవాటుగా చేసుకోండి.
- కొన్ని పాఠాలలో నాటకీకరణ చేయడం, ఏకపాత్రాభినయం చేయడం, గేయాలను రాగంతో పాడడం – అభినయంచేయడం, పద్యాలను కంఠస్థం చేసి రాగాలతో పాడడం వంటిది ఉన్నాయి. వీటిని మీరు తప్పనిసరిగా సాధనచేయండి.
- మీరు తప్పనిసరిగా వ్యాసాలు, లేఖలు, నినాదాలు, కరపత్రం, సంభాషణ, పోస్టరు తయారీ వంటివి రాయగలగాలి.
- సృజనాత్మకతలోని అంశాలను మీరు రాసిన తర్వాత ఒక పుస్తకరూపంలో సంకలనంచేసి తరగతిలో ప్రదర్శించండి.

## జయగీతి

*– వానమామలై వరదాచార్యులు*

జయ భారతావనీ ! జయలోక పావనీ,
శాంతి సుఖదాయినీ ! జననీ ! నమస్తే !
సకల సంపత్ఖనీ ! నవ్యనందనవనీ !
ఆసేతు శతనగ హాటకావని జనని !
చత్వారింశత్కోటి – జయ ఘంటికాధ్వనీ,
సాశీతి కోటి భుజ బల మహావాహినీ ! ॥జయ॥

హిందూ ముసల్మాను ఈసాయి శిఖ్ జైన్
బౌద్ధ చార్వాక మత బహుమత కుటుంబినీ !
సంస్కృతాంధ్ర ద్రవిడ వంగ హిందీ ఓఢ్ర
ఘూర్జర మరాఠ కర్ణాట కలభాషిణీ ! ॥జయ॥

గంగా మహానదీ గౌతమీ కృష్ణాది
రంగత్తరంగిణీ ! రమ్యామృతస్తనీ
శాంత్యహింసా సత్య శస్త్రాస్త్ర ధారిణీ
వీర నారీమణీ ! విశ్వహిత కారిణీ ! ॥జయ॥

వేద వేదాంత విజ్ఞాన ప్రదాయినీ
బౌద్ధ సిద్ధాంత నిర్వాణ ప్రచారిణీ
కాళిదాస వ్యాస కావ్యమందాకినీ
సంగీత సాహిత్య సత్కళా మోహినీ ॥జయ॥

నీకు మువ్వంకలును నిలచి రత్నాకరుడు
వెలనురుగు తరగలను వింజామరలు వీచ
నీ హిమాలయ మకుట నిర్మాణమున దోచు
జీవమణులై సూర్య శశి తారకలు పూచు ॥జయ॥

నీ మహోన్నత హిమానీ గోత్ర శిఖరమ్ము
నీ పవిత్రత గాంగ నిర్ఝర ప్రవాహమ్ము
నీ చేతి సొమ్మెల్లోరా శిల్ప ఖండమ్ము
నీదు వాక్యమ్ము శ్రీ గీతోపదేశమ్ము ॥జయ భారతావనీ॥

https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

# తేనె చినుకులు - 3

## తెలుగు వాచకం (ద్వితీయభాష)

## ఎనిమిదో తరగతి


**సంపాదకులు**

**డా॥ పోరంకి దక్షిణామూర్తి**, విశ్రాంత ఉపసంచాలకులు, తెలుగుఅకాడమి, ఆంధ్రప్రదేశ్

**డా॥ దహగాం సాంబమూర్తి**, విశ్రాంత ప్రధానాచార్యులు, ప్రభుత్వ ఉపాధ్యాయవిద్యాకళాశాల, వరంగల్లు

**డా॥ ఆశావాది ప్రకాశరావు**, విశ్రాంత ప్రధానాచార్యులు, ప్రభుత్వ డిగ్రీకళాశాల, పెనుకొండ, అనంతపురం

**డా॥ నోరి రాజేశ్వరరావు**, ఉపన్యాసకులు, శ్రీఖండవల్లి లక్ష్మీరంజనం, ప్రాచ్యకళాశాల, నల్లకుంట, హైదరాబాద్

**విషయనిపుణులు**

**శ్రీ సువర్ణ వినాయక్**
కో-ఆర్డినేటర్, విద్యాప్రణాళిక,
పాఠ్యపుస్తక విభాగం, రాష్ట్ర విద్య,
పరిశోధన, శిక్షణ, సంస్థ,
ఆంధ్రప్రదేశ్

**డా॥ బూదాటి వేంకటేశ్వర్లు**
ప్రొఫెసర్
తెలుగు శాఖాధిపతి,
ద్రవిడవిశ్వవిద్యాలయం, కుప్పం,
చిత్తూరు జిల్లా.

**డా॥ డి. చంద్రశేఖర రెడ్డి**
విశ్రాంత ప్రధానాచార్యులు,
ఆంధ్ర సారస్వత పరిషత్తు
ప్రాచ్యకళాశాల,
హైదరాబాద్.

**సమన్వయకర్తలు**

**శ్రీ వొజ్జల శరత్ బాబు**, తెలుగుపండితులు, ప్ర.ఉ.పా., పోలీస్ బాయిస్, అంబర్‌పేట్, హైదరాబాద్

**శ్రీ పల్లెర్ల రామమోహన రావు**, యస్.ఎ.-తెలుగు, జి.ప.ఉ.పా., వేముల, మహబూబ్‌నగర్

**పాఠ్యపుస్తక అభివృద్ధి, ప్రచురణ సమితి**

**శ్రీ ఎస్. సురేష్ కుమార్** I.A.S
కమీషనర్, పాఠశాలవిద్య&
స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్, సమగ్ర శిక్ష
ఆంధ్రప్రదేశ్, అమరావతి.

**శ్రీ బి. ప్రతాప్‌రెడ్డి**
సంచాలకులు,
రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణసంస్థ,
ఆంధ్రప్రదేశ్, అమరావతి.

**శ్రీ కె. రవీంద్రనాథ్‌రెడ్డి**
సంచాలకులు,
ప్రభుత్వ పాఠ్యపుస్తక ముద్రణాలయం
ఆంధ్రప్రదేశ్, అమరావతి.


**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రచురణ, అమరావతి**

*విద్యవల్ల ఎదగాలి*
*వినయంతో మెలగాలి*

*చట్టాలను గౌరవించండి*
*హక్కులను పొందండి*

**'దేశభాషలందు తెలుగు లెస్స'**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

https://amaravathiteacher.com

https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

**© Government of Andhra Pradesh, Amaravathi**

*First Published 2013*
*New Impression 2018, 2019, 2021, 2022, 2023*

**All rights reserved**

No part of this publication may be reproduced, stored in a retrieval system, or transmitted, in any form or by any means without the prior permission in writing of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published and without a similar condition including this condition being imposed on the subsequent purchaser.

The copy right holder of this book is the Director of School Education, Amaravathi, Andhra Pradesh.

This Book has been printed on 70 G.S.M. SS Maplitho
Title Page 200 G.S.M. White Art Card

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ**



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

# ముందుమాట

భాష ఆలోచనలకు ఉపకరించే సమర్థవంతమైనసాధనం. పిల్లలు జన్మతః అనేక భాషలను నేర్చుకొనే సామర్థ్యాన్ని కలిగి ఉంటారని భాషా శాస్త్రవేత్తల సిద్ధాంతం. పాఠశాలకు రాకముందే పిల్లలు తమ గృహ వాతావరణంలోని, పరిసరాల్లోని భాషను ఎంతో సులువుగా గ్రహించి వినియోగిస్తూనే ఉంటారు. బాల్యంలోనే ఒకటికంటె ఎక్కువ భాషలను అలవరచుకొని వినియోగించే సమర్థత పిల్లలందరికీ ఉంటుంది.

ప్రాథమిక స్థాయిలో మాతృభాషనుఅభ్యసిస్తూ ఎలిమెంటరీ స్థాయిలో ద్వితీయభాషను అభ్యసించడానికి త్రిభాషా సూత్రం నిర్దేశిస్తున్నది. దాని కనుగుణంగానే ఎలిమెంటరీ స్థాయి పాఠ్యపుస్తకాల రూపకల్పనను ప్రభుత్వం 2011-12లో ప్రారంభించింది. అందులో భాగంగా ద్వితీయ భాషగా తెలుగుకోసం తేనె చినుకులు అనే పేరుగల పాఠ్యపుస్తకాలద్వారా చదవడం, రాయడం వంటి ప్రాథమిక సామర్థ్యాలను 6, 7వ తరగతుల్లో పొందిన పిల్లలు, భాషలోని నిర్మాణక్రమం, భాషామాధుర్యాన్ని పొందడానికి ఎనిమిదో తరగతిలోకి ప్రవేశిస్తారు. దాని కనుగుణంగానే ఈ నూతన పాఠ్యపుస్తకాన్ని తేనెచినుకులు-3 గా రూపొందించారు. ఉన్నత వైఖరులు, వ్యక్తిత్వ నిర్మాణం, సామాజిక స్పృహ, మానవతా విలువలు, తెలుగు భాషా మాధుర్యం, గొప్పతనం వంటి అంశాలను ప్రాతిపదికగా తీసుకొని దీన్ని తీర్చిదిద్దారు. దీనికి అనుగుణంగానే ప్రాచీన, ఆధునిక సాహిత్యాల నుండి పాఠ్యాంశాలను ఎంపికచేశారు. భాషలోని వివిధ ప్రక్రియలైన పద్యం, గేయం, వ్యాసం, కథ, సంభాషణ, వచనకవిత, ఆత్మకథ మొదలైన వాటిని చేర్చారు.

RTE 2009 ప్రకారం పిల్లలందరూ సాధించాల్సిన భాషా సామర్థ్యాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి పాఠం చివర అభ్యాసాలు చేర్చారు. ద్వితీయ భాషా పిల్లలు భాషపట్ల మక్కువ పెంచుకోవటానికి భాషా నిర్మాణాన్ని సులభంగా గ్రహించడానికి వీలుగా, విశ్లేషణాత్మక ధోరణిని, బహుకోణాల్లో అర్థంచేసుకొని ప్రతిస్పందించేలా వీటిని కూర్చటం జరిగింది. ఇవి పిల్లల్లో భాషాభిరుచిని, అవగాహన, నేర్పరితనం, సరైన భాషా నిర్మాణాన్ని పెంపొందించడానికి తోడ్పడుతాయి.

ద్వితీయ భాషా బోధనకు ఉపకరించే వ్యాకరణాంశాల్ని సులభంగా, వివరణాత్మకంగా పొందుపరిచారు. చివర అర్థాల పట్టిక పేరుతో నిఘంటువును సమర్థవంతంగా ఉపయోగించే విధంగా ఏర్పాటు చేశారు.

ఉపాధ్యాయులు సోపానక్రమం ప్రకారం పాఠ్యబోధన చేయడానికి వీలుగా పాఠాలనిర్మాణాన్ని అమర్చారు. భాషపట్ల అభిరుచి పెంపొందించే విధంగా, ఆలోచింప చేయడం కోసం చిత్రాలు, కార్టూన్లు, గేయాలు, పాటలు మొదలగు వాటిని చేర్చారు. భాషపై ఆసక్తికలగడానికి "చదువు-ఆనందించు" శీర్షికన కథలు, వ్యాసాన్ని చేర్చారు. పిల్లలు వీటిని చదివేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి.

పిల్లలు తెలుగు ఉపయోగించడానికి కావలసిన స్వేచ్ఛా వాతావరణాన్ని భాషోపాధ్యాయులు కల్పించాలి. తరగతి గది వాతావరణం తెలుగుబోధనకు అనుకూలంగా మార్చుకోవాలి. అవసరమైతే దానికొరకు వారి మాతృభాషను ఉపకరణంగా చేసుకోవాలి. ఉపాధ్యాయులకు పిల్లల మాతృభాష వాడడం ఇబ్బంది అయినప్పుడు, తెలుగు భాష వచ్చిన పిల్లల సహకారం తీసుకోవాలి. తెలుగులోని జాతీయాల, సామెతల మాధ్యుర్యాన్ని వివరించేలా బోధన జరపాలి. ఈ భాష నేర్చుకోవటంలో పిల్లలు చేసే తప్పులను తప్పులుగా పరిగణించకుండా ఉత్సాహం, ప్రోత్సాహాన్ని కల్పించినప్పుడు ఈ పాఠ్యపుస్తకం భాషా వ్యవహారాల్లో పిల్లలకు ఉపయోగపడుతుంది.

తెలుగు భాషా సంబంధమైన కథలు, నాటకాలు, గేయఖండికలు, కథాగేయాలు, నీతివాక్యాలు మొదలగు వాటికి సంబంధించిన పుస్తకాలను, తెలుగు కవులకు సంబంధించిన విశేషాలను చదివేలా ప్రోత్సహించాలి.

దీని రూపకల్పలో పాల్గొన్న సంపాదకమండలి సభ్యులకు, విషయనిపుణులకు, ఉపాధ్యాయులకు, ఉపన్యాసకులకు, సమన్వయకర్తలకు, డి.టి.పి., లే-ఔట్ చేసినవారికి, పాఠ్యప్రణాళికావిభాగ సభ్యులకు అభినందనలు. పాఠ్యపుస్తక రూపకల్పనలో సహకారమందించిన ఢిల్లీ విశ్వవిద్యాలయం విశ్రాంత ప్రొఫెసర్ రమాకాంత్ అగ్నిహోత్రిగారికి కృతజ్ఞతలు. ఈ పాఠ్యపుస్తకం భవిష్యత్తు అభ్యసనానికి అవసరమైన పాటవాన్ని, సామర్థ్యాలను పెంపొందిచడానికి తోడ్పడుతుందని ఆశిస్తున్నాం.

**సంచాలకులు**
రాష్ట్ర విద్య, పరిశోధన, శిక్షణసంస్థ, ఆంధ్రప్రదేశ్.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

# ఉపాధ్యాయులకు సూచనలు

- పాఠ్యపుస్తకాన్ని ఉపయోగించడానికి ముందు పాఠ్యపుస్తకం ద్వారా ఆశించే సామర్థ్యాలను, ముందుమాటను, విషయసూచికను తప్పనిసరిగా చదవాలి.
- ద్వితీయ భాష తెలుగు బోధనకు వారానికి మూడు పీరియళ్ళ చొప్పున సంవత్సరానికి 110 పీరియళ్ళు ఉంటాయి.
- ఈ పాఠ్యపుస్తకంలో మొత్తం పన్నెండు పాఠాలున్నాయి. వీటిని 100 పీరియళ్ళలో బోధించడానికి అనువుగా రూపొందించారు.
- ఒక్కొక్క పాఠానికి సగటున ఎనిమిది నుండి పది పీరియళ్ళు ఉపయోగించుకోవచ్చు.
- పాఠాన్ని బోధించడానికి, అభ్యాసాల సాధనకు పీరియళ్లు కేటాయించుకోవాలి. పాఠాన్ని బోధించడమంటే "ఉన్ముఖీకరణ" నుండి "ప్రాజెక్టుపని" పూర్తిచేయడం, "నేనివి చేయగలనా?" వరకు అని గుర్తుంచుకోవాలి.
- అభ్యాసాల విషయంలో విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కలిగేలా వివరించాలి. సూచనలనివ్వాలి.
- ప్రతి పాఠంలో "వినడం-మాట్లాడటం" కృత్యాన్ని తరగతి కృత్యంగా నిర్వహించాలి.
- "చదవడం, అవగాహనచేసుకోవడం" మొదలుగాగల కృత్యాలను విద్యార్థులు వైయక్తికంగాను, అవసరమైన చోట్ల జట్టు కృత్యంగాను నిర్వహించాలి.
- పాఠంలోని వివిధ సందర్భాలపైన విద్యార్థి స్పందించేటట్లు విశ్లేషించే విధంగా, సమన్వయపరచుకొనేటట్లు, తనదైన శైలిలో అభివ్యక్తీకరించేటట్లు చూడాలి. అందుకు అనువైన స్వేచ్ఛాయుత వాతావరణాన్ని కల్పించాలి.
- భాషను గురించి తెలుసుకోవడానికి ఉన్న అభ్యాసాలను వివరించేటప్పుడు వీలైనన్ని ఎక్కువ ఉదాహరణలనిస్తూ అవగాహన కల్పించాలి. అవసరాన్ని బట్టి పిల్లల మాతృభాషలోని వాక్యాల ఆధారంగా అన్వయిస్తూ, తులనాత్మకంగా బోధించాలి.
- తెలుగుపై ఆసక్తి, అభిరుచి కలిగించేలా పాఠశాల గ్రంథాలయంలోని తెలుగు సాహిత్యపుస్తకాలను పరిచయంచేసి చదివించాలి.
- ప్రతి పాఠ్యాంశం ముందు పిల్లలకు సూచనలు ఉన్నాయి. వీటిప్రకారం పిల్లలచేత పాఠాన్ని వ్యక్తిగతంగా చదివించాలి. అర్థంగాని పదాల విషయంలో "పదాలు – అర్థాలు" పట్టిక చూసి తెలుసుకొనేలా చేయాలి.
- అవగాహన కొరకై అవసరమైన చోట మాతృభాషలో ఆయాపదాల అర్థాలను వివరించాలి. ఇందుకు విద్యార్థుల సహాయాన్ని తీసుకోవచ్చు.
- పాఠ్యాంశ బోధనలో నాలుగు సోపానాలను గుర్తుంచుకోవాలి.

  అ) **ఉన్ముఖీకరణ** : దీని కొరకు చిత్రాలు, వివిధ సంఘటనలు, కథలు, గాయాలు మొదలైనవి ఉన్నాయి. ఇందుకోసం ఒక పీరియడ్ కేటాయించుకోవాలి.

  i) చర్చద్వారా ఉన్ముఖీకరణ చేయాలి. విద్యార్థి సృజన గుర్తించాలి.

  ii) చర్చ / ప్రశ్నల ద్వారా శీర్షికా ప్రకటన చేయాలి.

  iii) అర్థసంగ్రహణ – పఠనకృత్యం : విద్యార్థుల సూచనలననుసరించి విద్యార్థులచే అర్థ సంగ్రహణ చేయించాలి. అందుకై వ్యక్తిగతంగా మౌనపఠనం చేయించాలి. జట్టుకృత్యాన్ని నిర్వహించాలి.

  ఆ) **పాఠ్యాంశంపై చర్చ – అవగాహన** : కేటాయించుకోవాలి. ఉపాధ్యాయుడు పాఠ్యాంశంపై అవగాహన కల్గించడానికి చర్చను నిర్వహించాలి.



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

ఇ) **అభ్యాసాల సాధన** : "ఇవి చేయండి" శీర్షికలోని అభ్యాసాలను పిల్లలకు అవగాహన కల్పించాలి. పిల్లలు సొంతంగా చేసేలా చూడాలి.

ఈ) **అవగాహన పరిశీలన** : నా రోజు బోధించిన అంశాలపై పిల్లల అవగాహనను పరిశీలించాలి.

- ప్రతి పాఠాన్ని ఆ పాఠం ద్వారా సాధించాల్సిన సామర్థ్యాల సాధనకు కింది విధంగా ప్రణాళిక రూపొందించుకోవాలి.

1. పాఠం పేరు :
2. పీరియళ్ళ సంఖ్య :
3. సాధించాల్సిన సామర్థ్యాలు :
4. పీరియళ్ళ వారీ విభజన :

| పీరియళ్ళ సంఖ్య | బోధనాంశం | బోధనా వ్యూహం | బోధన సామగ్రి / వివరాలు |
|---|---|---|---|
| | | | |

5. ఉపాధ్యాయుని తయారీ, అదనపు సమాచారం :
6. ఉపాధ్యాయుని ప్రతిస్పందనలు :

- నిరంతర సమగ్ర మూల్యాంకనంలో భాగంగా పిల్లలప్రగతిని ఎప్పటికప్పుడు సామర్థ్యాల వారీగా అంచనావేయాలి. ప్రత్యేక రిజిష్టర్‌ను ఏర్పాటుచేసుకొని విద్యార్థిని/విద్యార్థుల వ్యక్తిగత ప్రగతిని నిర్ధారిత సామర్థ్యాల వారీగా నమోదు చేస్తూ ఉండాలి.
- నిరంతర సమగ్ర మూల్యాంకనంలో భాగంగా జూలై ,ఆగస్ట్, నవంబర్, ఫిబ్రవరి మాసాల్లో నిర్మాణాత్మక మూల్యాంకనంలో పిల్లల భాగస్వామ్యం పరిశీలన, పాక్షిక అంశాలు, ప్రాజెక్టుపనులు, లఘుపరీక్ష ఆధారంగా పిల్లల ప్రగతిని అంచనావేసి నమోదు చేయాల్సి ఉంటుంది.
- సెప్టెంబర్ / అక్టోబర్, డిసెంబర్ / జనవరి, ఏప్రిల్ మాసాల్లో నిర్వహించే సంగ్రహణాత్మక మూల్యాకనం పరీక్షల కోసం ఉపాధ్యాయులే సామర్థ్యాల ఆధారంగా ప్రశ్నపత్రాలు తయారుచేసుకొని విద్యార్థులను పరీక్షించాలి.
- పాఠశాలలోని అభ్యాసాలను సొంతంగా రాయడం ఆధారంగా పిల్లలు రాసిన అంశాలకు మార్కులు కేటాయించాలి. అట్లే ప్రాజెక్టుపనులు కేటాయించాలి.
- గైడ్లు, స్టడీమెటీరియల్స్ చూసి ప్రశ్నలకు జవాబులు, అభ్యాసాలు రాయడం చేయకూడదు. అలా రాస్తే మార్కులు కేటాయించకూడదు.
- "❇" గుర్తు ఉన్న పద్యాలను విద్యార్థులచేత కంఠస్థం చేయించాలి.
- ఆయా పాఠాలను ఆధారంగా చేసుకొని అవకాశమున్నచోట మానవత్వపు విలువలు, పర్యావరణం, కళలు, పని అనుభవం, జీవవైవిధ్యం మొదలగు వాటిని గురించి పిల్లలతో చర్చించాలి.
- "చదవండి-ఆనందించండి" శీర్షికతో ఉన్న వాటిని పిల్లలే చదివేలా చూడాలి. ఇవి మూల్యాంకనానికి ఉద్దేశించినవి కావు. వాటిలో ఉండే అంశాలను విద్యార్థులు చర్చించేలా అవకాశాలు కల్పించాలి.
- సృజనాత్మక వ్యక్తీకరణ, ప్రశంస, ప్రాజెక్టు పనులలో ఇచ్చిన అంశాలనందరు సాధించటానికి ముందుగా తరగతిలో సూచనలివ్వాలి. అవగాహన కల్పించాలి. తర్వాత పిల్లలను జట్లుగా చేసి, జట్లుగా సాధన చేసేట్లు చూడాలి. ఆ తదుపరి వీటిపైన తరగతిలో ప్రదర్శన జరిగేలా చేయాలి. అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలి. ఆ తర్వాత వాటిని విద్యార్థులు నోటుపుస్తకాల్లో రాసేలా చూడాలి.
- "భాషను గురించి తెలుసుకుందాం"లోని అభ్యాసాలను సరైన ఉదాహరణల ద్వారా అవగాహన కల్పించాలి. అవసరమైతే పిల్లల మాతృభాషలోని ఉదాహరణలతో అన్వయించాలి.
- ప్రాజెక్టుపనిని కేవలం ఒక సామర్థ్యంగా పరిగణించరాదు. దీనిద్వారా నాలుగైదు భాషాసామర్థ్యాలు సాధించబడతాయి.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

# వందేమాతరం

– బంకించంద్ర ఛటర్జీ

వందేమాతరం వందేమాతరం
సుజలాం సుఫలాం మలయజ శీతలాం
సస్యశ్యామలాం మాతరం; వందేమాతరం
శుభ్రజ్యోత్స్నా పులకిత యామినీం
ఫుల్లకుసుమిత ద్రుమదళ శోభినీం
సుహాసినీం సుమధుర భాషిణీం
సుఖదాం వరదాం మాతరం వందేమాతరం.

# మా తెలుగు తల్లి

– శంకరంబాడి సుందరాచారి

మా తెలుగు తల్లికి మల్లెపూదండ
మా కన్నతల్లికి మంగళారతులు
కడుపులో బంగారు కనుచూపులో కరుణ
చిరునవ్వులో సిరులు దొరలించు మా తల్లి
గలగలా గోదారి కదలిపోతుంటేను
బిరబిరా కృష్ణమ్మ పరుగులిడుతుంటేను
బంగారు పంటలే పండుతాయి
మురిపాల ముత్యాలు దొరలుతాయి
అమరావతీ నగర అపురూప శిల్పాలు
త్యాగయ్య గొంతులో తారాడు నాదాలు
తిక్కయ్య కలములో తియ్యందనాలు
నిత్యమై, నిఖిలమై నిలిచియుండేదాక
రుద్రమ్మ భుజశక్తి మల్లమ్మ పతిభక్తి
తిమ్మరుసు ధీయుక్తి కృష్ణరాయల కీర్తి
మా చెవుల రింగుమని మారుమ్రోగేదాక
నీ ఆటలే ఆడుతాం – నీ పాటలే పాడుతాం
జై తెలుగు తల్లీ ! జై తెలుగు తల్లీ ! జై తెలుగు తల్లీ !



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

# జాతీయ గీతం

– రవీంద్రనాథ్ ఠాగూర్

జనగణమన అధినాయక జయహే !
భారత భాగ్య విధాతా !
పంజాబ సింధ్ గుజరాత మరాఠా,
ద్రావిడ ఉత్కళ వంగా !
వింధ్య హిమాచల యమునా గంగా,
ఉచ్ఛల జలధి తరంగా !
తవ శుభనామే జాగే !
తవ శుభ ఆశిష మాగే !
గాహే తవ జయ గాథా !
జనగణ మంగళదాయక జయహే !
భారత భాగ్య విధాతా !
జయహే ! జయహే ! జయహే !
జయ జయ జయ జయహే !

## ప్రతిజ్ఞ

భారతదేశం నా మాతృభూమి.
భారతీయులందరూ నా సహోదరులు.
నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను.
సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం.
దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషి చేస్తాను.
నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను.
ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను.
జంతువులపట్ల దయతో ఉంటాను.
నా దేశంపట్ల, నా ప్రజలపట్ల, సేవానిరతి కలిగి ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.
వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

# రూపకల్పనలో పాల్గొన్నవారు

**శ్రీ సువర్ణ వినాయక్,** కో-ఆర్డినేటర్,
విద్యాప్రణాళిక, పాఠ్య పుస్తక విభాగం,
రాష్ట్ర విద్య, పరిశోధన, శిక్షణ సంస్థ, ఆంధ్రప్రదేశ్,

**శ్రీ పల్లెర్ల రామమోహన రావు,** యస్.ఎ., తెలుగు,
జి.ప.ఉ.పా., వేముల, మహబూబ్‌నగర్ జిల్లా.

**డా॥ దోనెపూడి నరేశ్ బాబు,** తెలుగుపండితులు,
జి.ప.ఉ.పా., గొస్పాడు, కర్నూలు జిల్లా.

**శ్రీ జి.నారాయణ,** ఉపన్యాసకులు,
డైట్, రాయచోటి, వై.యస్.ఆర్. కడపజిల్లా.

**శ్రీ కట్టా శ్రీనివాసరావు,** యస్.ఎ., తెలుగు,
జి.ప.ఉ.పా., తాడువాయి, పశ్చిమ గోదావరి జిల్లా.

**శ్రీ ఆకుల వేంకటరాములు,** యస్.ఎ., తెలుగు,
జి.ప.ఉ.పా., కోటగల్లి (శంకర్‌భవన్), నిజామాబాద్ జిల్లా.

**శ్రీమతి గూడా సుబ్బలక్ష్మి,**
తెలుగు పండితులు, జి.ప.ఉ.పా., పూడిపర్తి, నెల్లూరు జిల్లా.

**శ్రీ అయ్యగారి శ్రీనివాసరావు,** యస్.ఎ., తెలుగు,
జి.ప.ఉ.పా., కొనాడ, విజయనగరం జిల్లా.

**శ్రీ వొజ్జల శరత్ బాబు,** తెలుగు పండితులు,
ప్ర.ఉ.పా., పోలీస్ బాయిస్, అంబర్‌పేట్, హైదరాబాద్.

**శ్రీ వి. చెన్నయ్య,** యస్.ఎ., తెలుగు,
జి.ప.ఉ.పా., జగద్గిరి నగర్, రంగారెడ్డి జిల్లా.

**డా॥ ఎస్. రఘు,** తెలుగుపండితులు,
జడ్.పి. హెచ్.ఎస్ నామవరం, నల్గొండ.

**శ్రీ దివ్వెల చిన్నారావు,** తెలుగు పండితులు,
మం.ప.ప్రా.ఉ.పా., కూర్మరాజు పేట, విజయనగరం జిల్లా.

**డా॥ గుడిసేన విష్ణుప్రసాదు,** యస్.ఎ., తెలుగు,
జి.ప.ఉ.పా., భావదేవరపల్లి, కృష్ణా జిల్లా

**శ్రీ సి.హెచ్. అశోక్ కుమార్,**
జి.ప.ఉ.పా., రెబ్బనపల్లి, ఆదిలాబాద్ జిల్లా.

**శ్రీ బి.చంద్రశేఖర శర్మ,** యస్.ఎ., తెలుగు,
జి.ప.ఉ.పా., ముస్తాపురం, మెదక్ జిల్లా

**శ్రీ ఇరివెంటి వేంకటేశ్వర శర్మ,** యస్.ఎ., తెలుగు,
జి.ప.ఉ.పా., దేవరకద్ర, మహబూబ్ గనర్ జిల్లా.

## చిత్రకారులు

**శ్రీ కె.బాబు,**
జి.ప.ఉ.పా. వజ్జెపల్లి,
నిజామాబాద్ జిల్లా

**శ్రీ కూరెళ్ల శ్రీనివాసు,**
ప్రధానోపాధ్యాయుడు, జి.ప.ఉ.పా.
కుర్మెడ, నల్లగొండ జిల్లా.

**శ్రీ టి.వి.రామకృష్ణ,**
చిత్రకారుడు, జి.ప.ఉ.పా.
దుద్దెడ, మెదక్ జిల్లా.

**వడ్డేపల్లి వేంకటేశ్,**
ప్రా.పా. సోమవరం, నేరేడుచర్ల మండలం,
నల్లగొండ జిల్లా.

**లే ఔటు & డిజైనింగ్ : ప్రతిమ పాతూరి,** హైదరాబాద్.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

# విషయసూచిక


| | పాఠం | ఇతివృత్తం | ప్రక్రియ | మాసం | పేజీ సంఖ్య |
|---|---|---|---|---|---|
| **యూనిట్-I** | | | | | |
| 1. | సమైక్యభారతి | దేశభక్తి, సమానత్వం | గేయం | జూన్ | 1 |
| ✿ | మేకపోతు గాంభీర్యం | చదువు - ఆనందించు | కథ | జూన్ | 8 |
| 2. | కొయ్యగుఱ్ఱం | అద్భుతకథ | కథ | జూలై | 9 |
| 3. | పిల్లలం | పిల్లలస్వభావం, ఇష్టాలు | గేయం | జూలై | 17 |
| **యూనిట్-II** | | | | | |
| 4. | సమయస్ఫూర్తి | వికలాంగుల ఆత్మస్థైర్యం | కథ | ఆగస్ట్ | 27 |
| ✿ | మదర్‌థెరీసా | చదువు - ఆనందించు | వ్యాసం | ఆగస్ట్ | 36 |
| 5. | నీవేమైనా చేయగలవు | విశ్వాసకల్పన | వచన కవిత | సెప్టెంబర్ | 37 |
| 6. | విద్యార్థిగా నేను... | విద్య వ్యాయామము | ఆత్మకథ | అక్టోబర్ | 45 |
| **యూనిట్-III** | | | | | |
| 7. | సూక్తిసుధ | నీతి, విలువలు | పద్యం | నవంబర్ | 53 |
| 8. | ఎవరతను? | జాతీయ నాయకుడి జీవితవిశేషాలు | వ్యాసం | నవంబర్ | 61 |
| 9. | చిన్న వస్తువులు | పర్యావరణ విలువలు | పద్యం | డిసెంబర్ | 69 |
| ✿ | ఖరీదైన వాసన | చదువు - ఆనందించు | కథ | డిసెంబర్ | 76 |
| **యూనిట్-IV** | | | | | |
| 10. | బాలవాఙ్మయం | పిల్లల బాల్యం | వ్యాసం | జనవరి | 77 |
| 11. | వైజ్ఞానిక కబుర్లు | విజ్ఞానం | సంభాషణ | ఫిబ్రవరి | 89 |
| ✿ | ఉత్తర కుమార ప్రగల్భాలు | చదువు - ఆనందించు | కథ | ఫిబ్రవరి | 98 |
| 12. | సమ సమాజం | మానవతావిలువలు | పద్యం | మార్చి | 99 |
| | అర్థాల పట్టిక | | | | 107 |


✿ చదువు - ఆనందించులోని అంశాలు కేవలం చదవడానికి ఉద్దేశించినవి. వీటిని మూల్యాంకనంలో వినియోగించరాదు.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

# ఈ పాఠ్యపుస్తకం ద్వారా పిల్లలు సాధించాల్సిన సామర్థ్యాలు

**I. వినడం - మాట్లాడటం**

- పద్యాలు, గేయాలు, సంభాషణలు మొదలగు వాటిని విని అర్థం చేసుకోవాలి. వాటి సారాంశాలను సొంత మాటల్లో చెప్పగలగాలి.
- ఆయా అంశాలకు సంబంధించిన కారణాలు వివరించగలగాలి.
- ఇవ్వబడిన అంశాలను సమర్థిస్తూ, విభేదిస్తూ మాట్లాడగలగాలి.

**II. చదవడం, అవగాహనచేసుకోవడం**

- పద్యాలను, గేయాలను ధారాళంగా భావయుక్తంగా, రాగయుక్తంగా చదవగలగాలి. వాటి సారాంశాలను లేదా భావాలను గ్రహించాలి.
- అపరిచిత అంశాలను చదివి అర్థంచేసుకొని అవగాహనతో జవాబులు రాయగలగాలి.
- పాఠ్యాంశాల ఆధారంగా ఇవ్వబడిన ప్రశ్నలకు సరైనరీతిలో స్పష్టమైన జవాబులు రాయగలగాలి.
- నిర్దేశించిన అంశానికి శీర్షికను నిర్ణయించగలగాలి. ఆయా అంశాలను క్రమంలో ఉంచగలగాలి. భేదాలను గుర్తించి రాయగలగాలి.

**III. స్వీయ రచన**

- పాఠ్యాంశంలోని సంఘటనలను, ఆయా అంశాలను, ఆయా పాత్రలను, స్థలాలను, విషయాలను గురించి ఆలోచించి సొంతమాటల్లో రాయగలగాలి.
- ముగింపు లేని విషయాలకు లేదా అంశాలకు, కథలకు, గేయాలకు ముగింపు ఊహించి రాయగలగాలి.
- ఆయా సంఘటనల్లో తానుంటే ఏం చేసేవాడో అభిప్రాయాన్ని స్పష్టంగా సొంతమాటల్లో రాయగలగాలి.

**IV. పదజాలం**

- పదాలను సందర్భానుసారంగా సరైనరీతిలో సొంతవాక్యాల్లో వినియోగించగలగాలి.
- అర్థాలను, పర్యాయపదాలను గ్రహించి నిత్యజీవితంలో వినియోగించగలగాలి.
- భాషాక్రీడలు, పదపట్టికలు మొదలగు వాటి ద్వారా పదాలను రాయగలగాలి.

**V. సృజనాత్మక వ్యక్తీకరణ**

- తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియలు అంటే కథలు, కవితలు, గేయాలు, నినాదాలు, సూక్తులు, లేఖలు మొదలగు రూపాల్లో వాటిని రాయగలగాలి.
- ఆహ్వాన పత్రాలు, పోస్టర్లు మొదలగు వాటిని తయారు చేయగలగాలి.
- చిత్రాలను గీయటం, చిత్రాలకు వర్ణనలు రాయటం మొదలగునవి చేయగలగాలి.

**VI. ప్రశంస**

- కవులు/రచయితల రచనా విధానాన్ని, వారి భావాలను ప్రశంసించగలగాలి.
- స్ఫూర్తినిచ్చే ఏ అంశాన్నైనా లింగ, మత, వర్గ భేదరహితంగా ప్రశంసించగలగాలి.
- వివిధ సంస్కృతీసంప్రదాయాలను ప్రశంసించగలగాలి.

**VII. భాషను గురించి తెలుసుకుందాం**

- భాషాభాగాలను గుర్తించగల్గటం, విభక్తులను గుర్తించి భాషలో వాటి ప్రాముఖ్యాన్ని తెలుసుకోగలగాలి.
- వాక్యభేదాల్ని గుర్తించడం, వాక్య విభాగాలను తెలుసుకొని గుర్తించగలగాలి.
- లింగభేద పదాలను వాక్యాలను వాటిని రాసే విధానాన్ని తెలుసుకొని రాయగలగాలి.
- సంధి, సమాసాలను గురించి అవగాహన చేసుకోవటం, వాటిని గుర్తించాలి.



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

యూనిట్ I

# 1. సమైక్యభారతి

– దేవులపల్లి వేంకటకృష్ణశాస్త్రి

**ఆలోచించండి - మాట్లాడండి**



**ప్రశ్నలు:**

1. పై చిత్రంలో ఎవరెవరున్నారు? ఏమి చేస్తున్నారు?
2. మన జాతీయ జెండా ద్వారా ఏం గ్రహించాలనుకుంటున్నాము?
3. పిల్లలు ఒకరిభుజంపై మరొకరు చేతులు వేసుకున్నారు కదా! వారు ఏమనుకుంటుండవచ్చు? ఊహించండి.

**ఉద్దేశం:** కులమత భేదాలు వద్దని చెప్పడమే ఈ పాఠం ఉద్దేశం.

ప్రస్తుత పాఠ్యభాగం "కృష్ణశాస్త్రిగారి గేయ సంపుటి" లోనిది.

**విద్యార్థులకు సూచనలు:**

1. పాఠం చిత్రం గురించి మాట్లాడండి.
2. పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాల కింద, వాక్యాల కింద గీతలు గీయండి.
3. అర్థంకాని పదాలను, వాక్యాల గురించి మీ మిత్రులతో చర్చించండి.
4. తెలియని పదాల అర్థాలను పాఠ్యపుస్తకం చివరన ఉన్న 'అర్థాల పట్టిక' చూసి తెలుసుకోండి.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books



నారాయణ నారాయణ అల్లా అల్లా
మాపాలిట తండ్రీ నీ పిల్లల మేమెల్లా ॥నారా॥

మతమన్నది నా కంటికి మసకైతే
మతమన్నది నా మనసుకు మబ్బైతే
మతం వద్దు గితం వద్దు
మాయా మర్మం వద్దు ॥నారా॥





https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

ద్వేషాలు రోషాలు తెచ్చేదే మతమైతే
కలహాలు కక్షలు కలిగించేదే గతమైతే
మతం వద్దు గతం వద్దు
మారణహోమం వద్దు ॥నారా॥

మతమన్నది గాంధీజీ హితమైతే
మతమన్నది లోకానికి హితమైతే
హిందువులం ముస్లిములం
అందరం మానవులం
అందరం సోదరులం ॥నారా॥

**కవిపరిచయం:**



1. పేరు : దేవులపల్లి వేంకటకృష్ణశాస్త్రి
2. కాలం : 1897 – 1980
3. జన్మస్థలం : తూర్పుగోదావరి జిల్లాలోని పిఠాపురం దగ్గర చంద్రంపాలెం
4. రచనలు : కృష్ణపక్షం, ఊర్వశి, సాహిత్య వ్యాసాలు, సినీగేయాలు
5. బిరుదు : కళాప్రపూర్ణ, పద్మభూషణ్

## భావం

శ్రీమన్నారాయణుడైనా అల్లా అయినా మన పాలిట దైవమే. మనమందరం ఆయన పిల్లలం. మతం అనేది నా కంటికి మసకలాంటిదైతే, అది నా మనస్సుకు మబ్బు లాంటిదయితే ఆ మతం గితం నాకు వద్దు. ఆ మాయామర్మం అసలే వద్దు. మతం మన మధ్య పగ, కోపతాపాలను తెస్తే, గతం మన మధ్య కొట్లాటలు, కక్షలను కలిగిస్తే అలాంటి మతం వద్దు, గతం వద్దు. హత్యాకాండలు అసలే వద్దు. మహాత్మా గాంధీ గారు ప్రబోధించే మత సమానత్వమే ప్రపంచానికి మేలుచేస్తుంది. హిందువులు, ముస్లిములు అందరూ మనుషులే. అందరూ సోదరభావంతో నడుచుకోవాలి.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

# ఇవి చేయండి

## I. వినడం-మాట్లాడడం



1. ఈ గేయం దేన్ని గురించి చెబుతుంది?
2. గేయం విన్నారు కదా! దీంట్లో దేశభక్తికి సంబంధించిన విషయాలు ఏమేమి ఉన్నాయి?
3. 'సమైక్యభారతి' గేయాన్ని రాగయుక్తంగా పాడండి.

## II. చదవడం, అవగాహన చేసుకోవడం



1. పాఠం చదవండి "అల్లా, మేమెల్లా" వంటి ప్రాసపదాలను గుర్తించండి. వాటిని రాయండి.
2. కింది వాక్యాలు చదవండి. వీటికి సంబంధించిన పంక్తులు గేయంలో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి. వాటి కింద గీత గీయండి.



అ) గతం మనలో కలహాలు కక్షలను కలిగిస్తుంది.

ఆ) హిందువులు, ముస్లిములు అందరూ అన్నదమ్ములే.

ఇ) మతం అనేది నా మనస్సుకు మబ్బులాంటిది.

ఈ) హత్యాకాండలు అసలే వద్దు.

ఉ) మతం ద్వేషాలు, రోషాలను కోరకూడదు. కలహాలు, కక్షలకు కారణంకాకూడదు.

3. కింది ప్రశ్నలకు పాఠం ఆధారంగా జవాబులు రాయండి.

అ) మతానికి అతీతంగా ఉంటానని పాఠంద్వారా తెలిపాడు కదా! పాఠంలోని ఆ వాక్యాన్ని రాయండి.

ఆ) మతం వద్దు, గతం వద్దు అని కవి ఎందుకన్నాడు?

ఇ) పాఠానికి సరిపోయే శీర్షికలను సూచించండి.

ఈ) హిందువులు, ముస్లిములు ఎలా మెలగాలి?

## III. స్వీయరచన



1. కింది ప్రశ్నలకు ఐదు వాక్యాలలో జవాబులు రాయండి.

అ) ప్రపంచదేశాలు మనదేశ సంస్కృతీసంప్రదాయాలను ఎందుకు ప్రశంసిస్తాయి?

ఆ) "అందరం మానవులం, అందరం సోదరులం" దీన్ని సమర్థిస్తూ రాయండి.

ఇ) "మతం వద్దు, గతం వద్దు మాయామర్మం వద్దు" అని కవి అనడంలో ఆంతర్యమేమిటి?



https://amaravathiteacher.com

**2. కింది ప్రశ్నలకు పది వాక్యాలలో జవాబులు రాయండి.**

అ) పాఠం సారాంశాన్ని సొంతమాటల్లో రాయండి.

ఆ) మనది భిన్నత్వంలో ఏకత్వం సాధించిన దేశం కదా! మరి మతసమైక్యత అవసరమేమిటి?

## IV. పదజాలం



**1. కింది పదాలు ఒకే వాక్యంలో వచ్చేట్లు రాయండి.**

వేషం – భాష; పాడి–పంటలు; మానవులం – సోదరులం; శాంతి – క్రాంతి; సంస్కృతి – సంప్రదాయాలు; వేదాలు – పురాణాలు; కులం – మతం.

ఉదా: కులం – మతం

కులమెందుకు మతమెందుకు మనమంతా మానవులం.

**2. కింది వాక్యాల్లో గీతగీసిన పదానికి వ్యతిరేకపదం రాసి, వాక్యాలను తిరిగి రాయండి.**

అ) వర్షాభావంతో రైతులు బాధనుండి విముక్తులుకాలేదు.

ఆ) సభకు రావల్సిన ముఖ్యఅతిథి చేరుకోలేదు.



ఇ) ధనికులకు దానం ఇవ్వండి.

**3. కింది వాక్యాలలో గీత గీసిన పదాల స్థానంలో సమాన అర్థం కలిగిన పదాలను వాడి మరిన్ని వాక్యాలను రాయండి.**

అ) మనమందరం ధరిత్రీ గోళాన్ని కాపాడుకోవాలి.

ఆ) మనదేశ ప్రజలలో సమభావన నెలకొనాలి.

ఇ) భారతావనిలో కలహాలను నివారించాలి.

ఈ) బ్రిటిషువారు మనదేశ సంపదను అపహరించుకొని పోయారు.

**4. కింది పదాలకు సరియైన అర్థాన్నిచ్చే పదాన్ని ఎంపిక చేయండి.**

అ) హితం ( )

ఎ) రోషం బి) ద్వేషం సి) మేలు డి) చెడు

ఆ) లోకం ( )

ఎ) మానవుడు బి) పొగడ్త సి) మతం డి) ప్రపంచం

## V. సృజనాత్మకత



**కింది వాటిలో ఒక దాన్ని చేయండి.**

అ) "సమైక్య భారతి" గేయాన్ని అందరు కలిసి తరగతిలో అభినయిస్తూ పాడండి.

ఆ) మనదేశంలాగే మనం పుట్టిన ఊరుకూడ కన్న తల్లివంటిది. మీ ఊరిని పొగుడుతూ ఒక గేయం రాయండి.

## VI. ప్రశంస



### కింది వాటిలో ఏదైనా ఒకటి చేయండి.

అ) గేయంలో మీకు నచ్చిన పదాలను, పాదాలను గురించి రాయండి. అవి మీకు ఎందుకు నచ్చాయో తెలపండి.

ఆ) ప్రపంచంలోనే మనదేశపు సంస్కృతి సంప్రదాయాలకు ప్రత్యేకస్థానం ఉందికదా! ఎందుకో తెలపండి.

ఇ) గేయాన్ని మీ తరగతిలో ఎవరు బాగా అభినయించారు? బాగా ఉందని మీరు ఎందుకు అనుకుంటున్నారో చెప్పండి.

## VII. భాషాంశాలు



### 1. కింది వాక్యాల్లో గీత గీసిన పదాలు ఏ భాషా భాగాలో గుర్తించి రాయండి.

అ) హిమాలయాలు భారతదేశపు ఉత్తరసరిహద్దు.

ఆ) సరోజని పాట బాగా పాడింది. ఆమె ఈ గ్రామంలోనే ఉంది.

ఇ) వర్షంవల్ల మురుగు నీరు తొలగింది.

ఈ) తెల్ల పావురాలు శాంతికి గుర్తులు. అవి ఎంతో ముద్దొస్తాయి.

ఉ) రాము పరుగెత్తాడు.

ఊ) రాకేశ్ శర్మ అంతరిక్ష యాత్రచేశాడు.

### 2. కింది వాక్యాలను చదవండి.

కింది వాక్యాలు చదవండి. వీటిలో ఎవరు? అనే ప్రశ్నకు సమాధానం వచ్చే పదం ఏది? దేనిని, ఎవరిని అనే ప్రశ్నకు సమాధానం వచ్చే పదం ఏది? పనిని తెలిపే పదం ఏది?



(అ) రాణి సౌందర్యను కలుసుకున్నది.
1 2 3

(ఆ) మేము తెలుగు చదువుతున్నాం.
1 2 3

(ఇ) రహీం ఖురాన్ చదువుతున్నాడు.
1 2 3

వాక్యాలలోని 1వ పదం రాణి, రహీం, మేము అనే పదాలు 'ఎవరు' అనే ప్రశ్నకు సమాధానంగా వస్తుంది. దీన్నే 'కర్త' అంటారు.

వాక్యాలలోని 2వ పదం దేన్ని, ఎవరిని సూచిస్తుంది. దీన్నే 'కర్మ' అంటారు.

వాక్యాలలోని 3వ పదం పనిని సూచిస్తుంది. దీన్నే 'క్రియ' అంటారు.

ఇలా కర్త, కర్మ, క్రియ అనే క్రమంలో వాక్యాలు ఉంటాయి.

### 3. కింది వాక్యాల్లో గీతగీసిన పదాలు కర్త, కర్మ, క్రియల్లో వేటికి చెందుతాయో గుర్తించి రాయండి.

అ) సోము పరీక్ష రాశాడు. __________ __________

ఆ) విమల అన్నం తిన్నది. __________ __________

ఇ) యాస్మిన్ పాట పాడింది. __________ __________

ఈ) మీరంతా ఇళ్ళకు వెళ్ళండి. __________ __________

ఉ) మహాత్ములు పేదలను చేరదీశారు. __________ __________

**4. ఈ కింది గీతగీసిన పదాలను గమనించండి.**



అక్కడ బంతాట ఆడుతున్నారు.

అయ్యో! బంతి పోయిందా!

ఓహో! సినిమా ఎంత బాగుందో!

ఎలా? జరిగింది?

ఆహా! ఈగాలి ఎంత చల్లగా ఉంది!

పైన గీత గీసిన పదాలు గమనించారుకదా! అవి ఏ లింగానికి, ఏ వచనానికి, ఏ విభక్తికి సంబంధించినవి కావు కదా! ఇలా లింగవచనవిభక్తులు లేనివాటిని అవ్యయాలు అంటారు.

★ **ఈ కింది అవ్యయాలు గమనించండి. వాటిని వాక్యంలో ఉపయోగించండి.**

అక్కడ, ఇక్కడ, ఎక్కడ, ఔరా! భళీ!, అయ్యారే.

★ **మీకు తెలిసిన అవ్యయాలను రాయండి.**



## ప్రాజెక్టు పని

**కింది వాటిలో ఏదైనా ఒకటి చేయండి.**

అ) భరతమాతను స్తుతించే గేయాలను సేకరించండి.

ఆ) వార్తాపత్రికలు,పాఠశాల గ్రంథాలయంలో లభ్యమయ్యే దేశభక్తి గేయాలను సేకరించండి. వాటిని చార్టుమీద రాసి, మీ పాఠశాల గోడపత్రికలో ప్రదర్శించండి.



## నేనివి చేయగలనా..?



| | | |
|---|---|---|
| 1. | గేయాన్ని రాగంతో, అభినయంతో పాడగలను. | ఔను / కాదు |
| 2. | గేయ సారాంశాన్ని సొంతమాటల్లో చెప్పగలను. రాయగలను. | ఔను / కాదు |
| 3. | గేయంలోని ప్రాస పదాలను గుర్తించగలను. | ఔను / కాదు |
| 4. | ఊరిని పొగడుతూ గేయం రాయగలను. | ఔను / కాదు |

*"అవసరమైతే దేశం కోసం*
*ధన, ప్రాణ త్యాగాలకైనా సిద్ధపడటమే దేశభక్తి"*


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

https://amaravathiteacher.com

యూనిట్ I

# మేకపోతు గాంభీర్యం

చదువు-ఆనందించు

ఒకానొకప్పుడు ఒక మేకల కాపరి ఉండేవాడు. అతడికి చాలా మేకలున్నాయి. మేత కోసమని ఆ మేకల మందను ప్రతిరోజూ అడవికి తోలుకెళుతూ ఉండేవాడు. ఒకనాడొక మేకపోతు తప్పించుకునిపోయింది. ఆ విషయం అతడికి తెలియదు.

రాత్రి అయింది. దానికి త్రోవ తెలియలేదు. అటూఇటూ తిరగగా చివరకు ఒక కొండ గుహ కన్పించింది. లోపలకు పోయి పడుకొన్నది. ఆ గుహలో సింహమొకటి నివసిస్తూ ఉంది. మరికొంత సేపటికి సింహం కూడా తన నివాస స్థలానికి వచ్చింది.

సింహం తన గుహలో పడుకొని ఉన్న మరొక జంతువును చూసింది. చీకట్లో మేకపోతు కళ్ళు మిలమిల మెరుస్తున్నాయి. దానికి పెద్ద గెడ్డం, వాటికి తోడు వాడిగా ఉన్న కొమ్ములూ – వీటన్నిటితో ఉన్న ఆ వింత జంతువును చూడగానే సింహానికి భయం వేసింది. అలాంటి వింత జంతువును సింహం ముందెన్నడూ చూసి ఉండలేదు. జంకుతూ ఏమిచేయాలో తోచక, సింహం అలాగే గుహ ముంగిట నిలబడింది.

మేకపోతుకు కూడా సింహాన్ని చూడగానే గుండె గుభిల్లుమంది. భయాన్ని బయటకు కన్పించకుండా ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకొని, మేకపోతు అలాగే పడుకొన్నది. సింహం బారినుండి బయటపడి ప్రాణాలు దక్కించుకోవడం ఎలాగ అని ఆలోచిస్తూ!

తెల్లవారుతుండగా, బయటకు వచ్చింది మేకపోతు. సింహం జంకును కనిపెట్టిన మేకపోతు, "నీవెవరవు?" అని గద్దించింది. "నేను సింహాన్ని... మృగరాజును..." అని బిడియపడుతూ చెప్పి, "తామెవరు? అని భయంభయంగా తనబడుతూ అడిగింది సింహం.

'ఓహో! ...నీవేనా సింహానివి... మృగరాజువా... నా అదృష్టం పండింది... వేయి ఏనుగులనూ, నూరుకుపైగా పులులనూ, నేను ఇప్పటి వరకూ చంపాను తెలుసా! ...సింహాన్ని చంపేవరకూ... ఈ గడ్డం తీయనని ప్రతిజ్ఞ చేశాను... ఈనాటితో నా దీక్ష పూర్తి అయినట్టే... ఇప్పుడే నిన్ను చంపి నా గడ్డం పీడ వదిలించుకుంటాను..." అంటూ తలను మోరగించి గంభీరంగా మేకపోతు ముందుకాళ్లు రెండూ పైకెత్తి ఒక దూకు దూకింది. అది చూసిన సింహం హడలిపోయి పరుగులంకించుకొన్నది.

బ్రతుకు జీవుడా అనుకుని ఆ మేకపోతు అక్కడ నుండి వెళ్ళి తరువాత అడవికి వచ్చిన మేకలమందలో కలసి, సాయంకాలానికి ఇంటికి చేరింది.

డాబు ప్రదర్శించే దంబం రాయుళ్ళు ఒట్టి దర్పాన్ని ప్రదర్శించినప్పుడు అంతా డాబేనని అనటానికి ఈ పలుకుబడిని తరచూ ఉపయోగిస్తూ ఉంటాం.

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

యూనిట్ I

# 2. కొయ్యగుర్రం

## ఆలోచించండి - మాట్లాడండి



**ప్రశ్నలు:**

1. పై చిత్రంలో ఏమి కనిపిస్తుంది?
2. ఆకాశంలో ఎగిరే రెక్కలగుఱ్ఱం గురించి మీకు తెలుసా?
3. ఇలాంటి రెక్కలగుఱ్ఱాలతో మీరైతే ఏం చేస్తారు?

**ఉద్దేశం:** కథలంటే పిల్లలకిష్టం. ప్రాచుర్యంపొందిన జానపదకథను పరిచయం చేయడం ఈ పాఠం ఉద్దేశం. (ప్రస్తుత పాఠ్యభాగం 'బాలశ్రీ' గారు సంకలనం చేసిన "మనజానపదకథలు" అనే పుస్తకంలోనిది.)

**విద్యార్థులకు సూచనలు:**

1. పాఠం చిత్రాలు చూడండి. కథను ఊహించండి. 10, 11 పేజీలలో వ్యక్తులు ఏమి మాట్లాడుకుంటున్నారో చెప్పండి.
2. కథను చదవండి. అర్థంకాని పదాల కింద, వాక్యాల కింద గీతలు గీయండి.
3. అర్థంకాని పదాలను, వాక్యాలను గుర్తించి మీ మిత్రులతో చర్చించండి.
4. పాఠ్యపుస్తకం చివరన ఉన్న 'అర్థాల పట్టిక' చూసి తెలియని పదాల అర్థాలను తెలుసుకోండి.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

పూర్వం వత్సలదేశాన్ని కార్తికేయ మహారాజు పరిపాలించేవాడు. ఆయనకు ధర్మాత్ముడని, గొప్పవీరుడని పేరుంది. కార్తికేయ ప్రభువుకు ఒక్కగానొక్క కొడుకు యువరాజు జయసింహుడు. యువరాజు తండ్రిని మించిన తనయుడు. గొప్పవీరుడు, సాహసవంతుడు. చదువుసంధ్యలలో మేటి. దానధర్మాల్లోనూ ఆయనకు సాటి ఎవరూలేరు. వీర విద్యల్లో ఇంతవరకు అతన్ని ఎవ్వరూ ఓడించలేకపోయారు.

వత్సల రాజధాని రత్నపురికి దూరంగా రామాపురం అనే గ్రామం ఉంది. ఆ గ్రామంలో కోటయ్య అనే వడ్రంగి నివసిస్తున్నాడు. ఆయన గృహోపయోగ వస్తువులు, వ్యవసాయ పనిముట్లు, కొయ్యతో విచిత్రమైన అనేక వస్తువులు తయారుచేయటంలో దిట్ట. ఆయన తయారుచేసిన వస్తువులను ధనవంతులకు విక్రయించేవాడు.



ఒకసారి కోటయ్య తన ప్రతిభనంతా ఉపయోగించి ఒక కొయ్యగుర్రాన్ని తయారుచేశాడు. అచ్చం నిజమైన గుర్రంలా ఉన్న ఆ కొయ్యగుర్రం విశేషమేమంటే – దానిమీద కూర్చొని, ఆకాశంలో విహరించి రావచ్చు. దాని ప్రత్యేకత నలుగురికీ తెలియకూడదని రాత్రివేళ ఆ గుర్రం మీద ఆకాశంలో సంచరించి అనేకసార్లు పరీక్షించాడు. అయితే ఆ గుర్రం తనలాంటి వాడికి ఎందుకూ ఉపయోగపడదు. కాని ప్రభువులకైతే వన్నెతెస్తుంది; అవసరాలకు ఉపయోగపడుతుందని భావించాడు. కోటయ్య తన కొయ్యగుర్రాన్ని కార్తికేయ మహారాజుకు బహూకరిస్తే తగిన విధంగా ఆరాజు తనను సత్కరిస్తాడని, తనకూ కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయని అనుకున్నాడు. అలా ఊహించిందే తడవుగా తన భార్యబిడ్డలకు విషయం చెప్పి, వారిని జాగ్రత్తగా ఉండమని పది రోజుల్లో తిరిగి వచ్చేస్తానని ఆ రాత్రే తన కొయ్యగుర్రం మీద ఆకాశమార్గంలో ప్రయాణించాడు.

తెలతెలవారుతుండగా రత్నపురి చేరుకున్నాడు. ఉదయం తన కొయ్యగుర్రాన్ని రాజదర్బారుకు తీసుకెళ్లాడు. కార్తికేయ మహారాజు దర్శనం చేసుకుని, తను తెచ్చిన కొయ్యగుర్రాన్ని కానుకగా ఇచ్చుకున్నాడు. దాని విశిష్టతను తెలియచెప్పాడు.



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

అంతేగాక తానే ఆ గుర్రాన్ని ఎక్కి, గాల్లో పయనించి కిందకుదించాడు. సభ్యులందరూ కరతాళధ్వనులు చేసారు. కాని ఆ కొయ్య గుర్రంపై విహరించటానికి ఎవరికీ ధైర్యం చాలలేదు. అప్పుడు యువరాజు జయసింహుడు ముందుకొచ్చాడు.

జయసింహుడు కోటయ్య చెప్పిన విధంగానే గుర్రం ఎక్కి మీట తిప్పాడు. గుర్రం గాల్లోకి లేచి, రివ్వున ఆకాశంలోకి దూసుకుపోయింది. అలా వెళ్ళిన యువరాజు తిరిగి రాలేదు. సాయంకాలం వరకూ అందరూ ఉత్కంఠభరితంగా యువరాజుకోసం ఎదురుచూశారు. అయినా యువరాజు జాడలేదు. కోటయ్య భయపడిపోయాడు. కార్తికేయుడు కొడుకు జాడ దొరికేవరకు కోటయ్యను చెరలో వేయించాడు. తాను ఒకటి తలిస్తే దైవం ఒకటి తలచింది. రాజు సన్మానాన్ని ఆశించి వస్తే కారాగారవాసం దక్కింది. భార్యపిల్లలు ఎలా ఉన్నారోనని కోటయ్య కుమిలిపోసాగాడు.



అక్కడ...

జయసింహుడు ఆకాశమార్గంలో కొయ్య గుర్రం మీద శరవేగంతో పయనిస్తున్నాడు. తన నగరానికి తూర్పుగా కొండలు, కోనలు, అడవులు, నగరాలు దాటుకుంటూ చాలాదూరం వచ్చేశాడు. ఆయన గాలిలో ఎగురుతున్న ఆనందంలో కోటయ్య చేసిన సూచనలు మర్చిపోయాడు. దాంతో జయసింహునికి ఆ కొయ్యగుర్రాన్ని అదుపుచేసి, వెనక్కి మళ్ళించటం ఎలాగో తెలియలేదు. అయినా భయపడకుండా ఎన్నో విధాలుగా ప్రయత్నించాక, చివరకు చీకటిపడే వేళకు దాని కిటుకులు తెలుసుకుని అదుపులోకి తెచ్చుకోగలిగాడు. అది పున్నమిరాత్రి. వెన్నెల్లో గగనతలం అద్భుతంగా ఉంది. కాని ఉదయం నుంచి ఎడతెగని ప్రయాణం; ఆపై అన్నపానీయాలు తీసుకోకపోవడంతో జయసింహునికి ఆకలిగా, నీరసంగా ఉంది. ఎక్కడైనా ఆగాలని తన కొయ్యగుర్రాన్ని తక్కువ ఎత్తులో పోనిస్తూ కింద గమనించసాగాడు.

రాత్రి రెండోజాము గడిచేసరికి కొయ్యగుర్రం ఒక నగరాన్ని సమీపించింది. నగరం మధ్యలో పెద్ద కొండ మీద కోట కనిపించింది. అంతఃపురంలో దోమతెరల్లో ఎవరో నిద్రపోతున్నారు. కొయ్యగుర్రాన్ని భటులెవరూ గమనించకుండా అంతఃపురంమీద నిలిపి కిందకు దిగాడు. అక్కడ పట్టుపానుపును చుట్టి దోమతెరలున్నాయి. చుట్టూ అనేక మంది దాసీలు నిద్రిస్తున్నారు. దోమ తెరల్లో ఒక అద్భుత సౌందర్యరాశి గాఢ నిద్రలో ఉంది. ఆమె ఏదేశపు రాకుమారో తెలియదు. అక్కడ పళ్ళెంలో ఉన్న ఆహారపదార్థాలు, పళ్ళు ఆరగించి ఆకలి తీర్చుకున్నాడు. కొయ్యగుర్రం ఎక్కి సమీపారణ్యంలోకి పోయి ఒక మండపంలో ఆ రాత్రి నిద్రపోయాడు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

https://amaravathiteacher.com

మరునాడు అటుగా వచ్చిన వారిని జయసింహుడు విచారించగా, అది మాళవ రాజ్యమని, తను చూసిన సౌందర్యవతి మాళవ యువరాణి మణిమేఖల అని తెలిసింది. మరునాడు కూడ అంతఃపురంలో పళ్ళెంలోని తినుబండారాలు ఎవరో తినిపోయినట్లు గమనించింది మణిమేఖల. ఈ పని చేస్తున్నదెవరో తెలుసుకోడానికి మూడో రాత్రి పట్టుదలగా నిద్ర అభినయిస్తూ మెలకువగా ఉంది. ఆ విషయం తెలియని జయసింహుడు ఎప్పటిలాగే వచ్చి యువరాణి మణిమేఖల చేతికి చిక్కాడు. మణిమేఖల "ఎవరు నీవు? గంధర్వుడివా? యక్షుడివా?" అని అడిగింది. "నా పేరు జయసింహుడు, మీ పొరుగు రాజ్యమైన వత్సలరాజ్యం యువరాజుని" అన్నాడు. మణిమేఖల "ఇంత మంది కాపలవారుండగా, ఎలా వచ్చావు?" అని అడిగింది. "నా కొయ్యగుర్రమెక్కి ఆకాశ మార్గాన వచ్చానని" అన్నాడు జయసింహుడు.

"మా నాన్నగారు చనిపోగానే మేనమామ నన్ను వివాహమాడి, ఈ రాజ్యానికి రాజు కావాలని చూస్తున్నాడు. నాకది ఇష్టంలేదు! వాడొక దుర్మార్గుడు. మరి నన్ను నీవెంట తీసుకుపోగలవా?" అని మణిమేఖల అడిగింది. "అయితే ఇప్పుడే నిన్ను రాజ్యానికి తీసుకుపోతాను. నిన్ను రాణిగా చేసుకుంటాను. సరేనా!" అన్నాడు. ఆమె "అది నా అదృష్టంగా భావిస్తాను యువరాజా!" అన్నది. ఇద్దరూ కొయ్యగుర్రం మీద కూర్చొని, వత్సల దేశానికి బయలుదేరారు.



తెల్లవారేసరికి వారు తమ నగరానికి చేరుకున్నారు. ఆ సమయంలో నగరం వెలుపల వధ్య స్థలంలో అనేక మంది గుమిగూడి ఉన్నారు. ఎవరినో వధించబోతున్నారు. యువరాజు జాడ తెలియకపోవడంతో, దాన్ని కోటయ్య కుట్రగా భావించి ఆయనకు శిక్షను విధించారు. చివరిక్షణంలో జయసింహుడు వచ్చి శిక్షను ఆపించాడు.

రాజదంపతుల ఆనందానికి అంతులేదు. తమ కుమారుడు క్షేమంగా తిరిగిరావడమేకాదు,

అప్సరసలాంటి అందమైన కోడల్ని వెంట తీసుకొనివచ్చాడు. కోటయ్యను కాపాడి, నిర్దోషిని హతమార్చిన పాపం తమకు అంటకుండా కాపాడాడు. అంత కన్నా సంతోషం రాజదంపతులకేముంటుంది?

కోటకు వెళ్ళగానే తమసైన్యాన్ని సమాయత్తపరచి, పొరుగున ఉన్న మాళవరాజ్యం మీదికి దండెత్తాడు యువరాజు జయసింహుడు. యువరాణి మేనమామను యుద్ధంలో ఓడించి, మాళవరాజ్యాన్ని జయించాడు. ఆ వెనువెంటనే జయసింహుడికి, మణిమేఖలకు వైభవంగా వివాహం జరిగింది.

"ప్రభూ! నాకు సెలవిప్పిస్తే మా ఊరికి వెళ్లిపోతాను. నా భార్య పిల్లలు నాకోసం ఎదురుచూస్తుంటారు" అంటూ ప్రభువులను వేడుకున్నాడు కోటయ్య. "కోటయ్యా...! నువ్వు తెచ్చిన అద్భుత కానుకైన కొయ్యగుర్రం వచ్చిన వేళావిశేషం. మాళవ రాజ్యం మా వశమైంది. బంగారంలాంటి కోడలు లభించింది. ఇక నువ్వు ఎక్కడికీ వెళ్లవలసిన పనిలేదు. నీ భార్య బిడ్డలను ఇక్కడకే పిలిపిస్తాను. మీకు అన్ని వసతులు ఏర్పాటు చేస్తాం. మా ఆస్థానంలోనే ఉండిపో" అన్నాడు కార్తికేయుడు.

కోటయ్య నమస్కరిస్తూ "ప్రభూ! క్షమించాలి. ప్రభువులకు అనుగ్రహం వచ్చినా, ఆగ్రహం వచ్చినా తట్టుకోలేం. ఒకవేళ యువరాజా వారు రావటం కాస్త ఆలస్యమై ఉంటే నా ప్రాణాలు పోయి ఉండేవి. నా భార్య బిడ్డలు అనాథలై పోయేవారు. మా రామాపురంలోనే మేం సుఖంగా బతగ్గలం" అంటూ వేడుకున్నాడు.

అతని ఆవేదన అర్థంచేసుకున్న కార్తికేయుడు కోటయ్యకు కావలసినంత ధనం, ఎన్నో బహుమతులు యిచ్చి సగౌరవంగా రామాపురం పంపించాడు.

## ఇవి చేయండి

## I. వినడం-మాట్లాడడం



1. మీరు చూసిన జానపద సినిమా గురించి చెప్పండి.
2. ఈ కథలో ఆశ్చర్యం కలిగించిన సంఘటన ఏది? దాన్ని గురించి చెప్పండి.
3. కథలో మీకు నచ్చిన పాత్ర ఏది? ఎందుకు?
4. కథను సొంత మాటల్లో చెప్పండి.

## II. చదవడం, అవగాహన చేసుకోవడం



1. పాఠం చదవండి. కింది సూచనలకు అనుగుణంగా వాక్యాలను పాఠంలో వెతకండి. వాటి కింద గీతగీయండి.

అ) కోటయ్య గొప్పదనం.

ఆ) కోటయ్య తయారుచేసిన కొయ్య గుర్రం విశేషం.

ఇ) యువరాజు జయసింహుడు, యువరాణి మణిమేఖల మధ్య జరిగిన సంభాషణ.

ఈ) రాజానుగ్రహం, కోటయ్య వీడుకోలు.



https://amaravathiteacher.com
https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

### 2. కింది పేరా చదవండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.

మరునాడు కూడా అంతఃపురంలోని పళ్ళెంలోని తినుబండారాలు తినిపోయిన గుర్తులు గమనించింది మణిమేఖల. ఈ పని చేస్తున్న దెవరో తెలుసుకోడానికి మరోరాత్రి పట్టుదలగా నిద్ర అభినయిస్తూ మెలకువగా ఉంది. ఆ విషయం తెలియని జయసింహుడు ఎప్పటిలాగే వచ్చి యువరాణి మణిమేఖల చేతికి చిక్కాడు. మణిమేఖల "ఎవరునీవు? గంధర్వుడివా? యక్షుడివా?" అని అడిగింది. "నా పేరు జయసింహుడు. మీ పక్క రాజ్యమైన వత్సలరాజ్యం యువరాజుని" అన్నాడు. మణిమేఖల "ఇంతమంది కాపలావారుండగా "ఎలావచ్చావు?" అని అడిగింది. "నా కొయ్య గుర్రమెక్కి ఆకాశమార్గాన వచ్చానని" అన్నాడు జయసింహుడు.



అ) పై పేరాలోని సంభాషణ ఎవరెవరి మధ్య జరిగింది?

ఆ) పై పేరాలో "అభినయిస్తూ" అనే పదానికి అర్థమేమిటి?

ఇ) జయసింహుడు ఏ రాజ్యానికి వచ్చాడు?

ఈ) పై పేరాలో ఎవరు ఎవరి చేతికి దొరికారు?

ఉ) ఈ పేరాకు తగిన శీర్షికను సూచించండి.

### 3. పాఠం ఆధారంగా కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

అ) జయసింహుడు కొయ్య గుర్రమెక్కి వెళ్ళిపోయిన తర్వాత జరిగిన పరిణామాలేమిటి?

ఆ) జయసింహుడు ఆకాశ మార్గంలో పయనిస్తుండగా ఏం జరిగింది?

ఇ) జయసింహుడు నగరాన్ని చేరుకున్న తర్వాత ఏం జరిగింది?

ఈ) మాళవ రాజ్య అంతఃపురంలో మూడోరోజు ఏం జరిగింది?

## III. స్వీయరచన



### 1. కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో సమాధానాలు రాయండి.

అ) వృత్తి పని వాళ్ళంటే ఎవరు? మీ ప్రాంతంలోని వృత్తుల గురించి రాయండి.

ఆ) మీకు తెలిసిన వృత్తినిపుణుడు తయారుచేసిన వస్తువును వర్ణించండి.

ఇ) మీరే జయసింహుని స్థానంలో ఉంటే ఎలా ప్రవర్తించేవారో రాయండి.

ఈ) ఈ కథకు ఇంకే పేరు పెట్టవచ్చు? ఎందుకు? కారణాలు రాయండి.

### 2. కింది ప్రశ్నలకు పదేసి వాక్యాలలో సమాధానాలు రాయండి.

అ) కథలో కోటయ్య, జయసింహుడు ఇద్దరూ కొయ్యగుర్రమెక్కి ఆకాశమార్గంలో విహరించారుకదా! కొయ్యగుర్రం ఎక్కి మీరైతే ఏం చేస్తారో ఆలోచించి రాయండి.

ఆ) ఈ కథను సొంతమాటలలో రాయండి.



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

## IV. పదజాలం



**1. కింది ఆధారాలను చదవండి. వృత్తులను సూచించే పదాలు రాయండి.**

ఉదా:- కలపను వినియోగించి గృహోపయోగ వస్తువులు తయారుచేయువారు వడ్రంగి.

అ) మట్టిని వినియోగించి, కుండలు తయారుచేసేవారు ____________

ఆ) కొలిమిలో లోహాలు కరిగించి వివిధ వస్తువులు తయారుచేసేవారు __________

ఇ) బంగారంతో నగలు తయారుచేసే వారు ____________

ఈ) బట్టలు వినియోగించి దుస్తులు తయారుచేసేవారు ____________



**2. కింది పదాలకు అర్థాలు రాయండి. వాటిని సొంతవాక్యాలలో ఉపయోగించండి.**

అ) విశిష్టత = __________ ఆ) సభ్యులు = __________

ఇ) వధ్య స్థలం = __________ ఈ) కుట్ర = __________

ఉ) వైభవం = __________ ఊ) అనుగ్రహం = __________

**3. కింది పదాలకు వ్యతిరేక పదాలను పాఠంలో గుర్తించండి. ఆ పదాలతో వాక్యాలు రాయండి.**

అ) అవమానం × ____________________

ఆ) దురదృష్టం × ____________________

ఇ) దోషి × ____________________

ఈ) అధైర్యం × ____________________

## V. సృజనాత్మకత



**కింది వాటిలో ఒక దాన్ని చేయండి.**

అ) కొయ్యగుర్రం కథను చిన్ననాటికగా రాయండి. మీ తరగతిలో ప్రదర్శించండి.

ఆ) వడ్రంగి గురించి ఆత్మకథ రాయండి. ఏకపాత్రాభినయం చేయండి.

## VI. ప్రశంస



**కింది వాటిలో ఒకదాన్ని చేయండి.**

అ) మీ ప్రాంతంలో / గ్రామంలో వృత్తి కళాకారులు తయారుచేసిన వస్తువుల లాంటి వస్తువులు తరగతి ఉపాధ్యాయుల నేతృత్వంలో తయారుచేసి ఉపాధ్యాయ లేదా ప్రముఖ దినోత్సవాలలో పాఠశాలలో ప్రదర్శించండి?

ఆ) మీ ప్రాంతంలోని కొన్ని కళారూపాలను గురించి తెలుసుకొని నచ్చిన కళారూపం గురించి రాయండి.



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

## VII. భాషాంశాలు



1. చెప్పు కు ముల్లు గుచ్చుకుంది.
2. నదిలో నీళ్ళు ప్రవహిస్తున్నాయి.
3. వర్షం కురవడం వల్ల బడికి వెళ్ళడం ఆలస్యమయింది.

పై వాక్యాలలో గీతగీసిన అక్షరాలు, పదం లోపిస్తే మీకు అర్థమవుతోందా? ఆయా వాక్యాలకు కు, లో, వలన, కి అనేవి చాలా ముఖ్యమయినవి. ఇటువంటి వాటిని విభక్తిప్రత్యయాలని అంటారు. విభక్తి లేకుండా వాక్యార్థం సరిపోదు. అంటే "వాక్యాలు పూర్తి అర్థాన్ని ఇవ్వాలంటే విభక్తులు అవసరం."

తెలుగులో ఉన్న విభక్తులు ఎనిమిది. కింది పట్టికలో ఉన్నాయి. చదవండి.

| విభక్తులు | – | ప్రత్యయాలు |
|---|---|---|
| ప్రథమ | – | డు, ము, వు, లు |
| ద్వితీయ | – | నిన్, నున్, లన్, కూర్చి, గురించి |
| తృతీయ | – | చేతన్, చేన్, తోడన్, తోన్ |
| చతుర్థీ | – | కొరకున్, కై, కోసం |
| పంచమీ | – | వలనన్, కంటెన్, పట్టి, వల్ల |
| షష్ఠి | – | కిన్, కున్, యొక్క, లోన్, లోపలన్ |
| సప్తమీ | – | అందున్, నన్ |
| సంబోధన ప్రథమా విభక్తి | – | ఓ , ఓయి, ఓరి, ఓసి. |

పాఠం చదవండి. పాఠంలోని విభక్తులను గుర్తించండి. వాటి కింద గీత గీయండి.

### ప్రాజెక్టు పని

మీ ప్రాంతంలో / గ్రామంలో పెద్దలు చెప్పే జానపదకథలు సేకరించండి. ప్రదర్శించండి.

### నేనివి చేయగలనా..?

| | | |
|---|---|---|
| 1. | కొయ్యగుర్రం కథను సొంతమాటలలో రాయగలను. | ఔను / కాదు |
| 2. | కథను ధారాళంగా చదివి సొంతమాటలలో చెప్పగలను. | ఔను / కాదు |
| 3. | కథలోని పదాలను సొంతమాటలలో ప్రయోగించగలను. | ఔను / కాదు |
| 4. | 'కొయ్యగుర్రం' కథను సంభాషణలు రాసి నాటకీకరణ చేయగలను. | ఔను / కాదు |

*"స్తబ్దత, సోమరితనమే మరణం.*
*కార్యోత్సాహమే జీవితం."*



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

యూనిట్ I

# 3. పిల్లలం

– ఏటుకూరి ప్రసాద్

**ఆలోచించండి-మాట్లాడండి**



**ప్రశ్నలు:**

1. చిత్రాన్ని చూశారా? చిత్రంలో ఎవరెవరున్నారు?
2. వారేం చేస్తున్నారు?
3. వారి ప్రవర్తన, స్వభావం ఎలా ఉంటుంది?
4. వారికి ఏమంటే ఇష్టం? ఏం చేస్తుంటారు? ఏం మాట్లాడుకుంటారు?

**ఉద్దేశం:** ఆటపాటలతో కాలంగడుపుతూ, కల్లాకపటం, మాయామర్మం తెలియని అమాయకపు పసిపిల్లల నిష్కల్మష స్వభావాన్ని, ఇష్టాలను తెలియజెప్పడం పాఠం ఉద్దేశం.

ప్రస్తుత పాఠ్యభాగాన్ని "సుప్రసిద్ధ గేయాలు – పాటలు" అనే గేయసంపుటినుంచి తీసుకొన్నారు. ఈ గేయ రచయిత ఏటుకూరి ప్రసాద్.

**విద్యార్థులకు సూచనలు:**

1. పాఠం చిత్రం గురించి మాట్లాడండి.
2. పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాల కింద, వాక్యాల కింద గీతలు గీయండి.
3. అర్థంకాని పదాలను, వాక్యాలను గుర్తించి మీ మిత్రులతో చర్చించండి.
4. పాఠ్యపుస్తకం చివరన ఉన్న 'అర్థాల పట్టిక' చూసి తెలియని పదాల అర్థాలను తెలుసుకోండి.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

https://amaravathiteacher.com

పిల్లలం పసిపిల్లలం
ముసిముసి నవ్వుల జల్లులం
విచ్చే రేపటి పూవులం
అరవిచ్చినట్టి చిరునవ్వులం ॥పిల్ల॥ 1

నల్లా తెల్లా ఎల్లా గున్నా
అందరు ఒకటను వాళ్ళం
గొప్పా బీదా భేదాలంటే
ఒప్పని మనసుల వాళ్ళం ॥పిల్ల॥ 2

మనుషుల మంతా ఒకటంటే చిరు
నవ్వుతో బహుమానిస్తాం
రంగుల భేదం ఉందంటే – ఛీ
ఛీ అని అవమానిస్తాం ॥పిల్ల॥ 3

కల్లా కపటం కల్తీ మోసం
అంటే గిట్టనివాళ్ళం
తెల్లనివన్నీ పాలని నమ్మి
చెడు తలపెట్టనివాళ్ళం ॥పిల్ల॥ 4

కాయాకష్టం చేసేవారి
కలల ప్రతిరూపాలం
మాయా మర్మం ఊసేఉండని
నవలోకపు దీపాలం ॥పిల్ల॥ 5



For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

హాయి గొల్పుతూ
మేలుకొల్పుతూ
గిళ్ళపాడు సన్నాయిలం
కలయ దిరుగుతూ కళ్ళయెదుట, తు
ళ్ళింతలాడు తువ్వాయిలం ॥పిల్ల॥ 6

పిల్లలమండీ పిల్లలము
తెల్లగ విచ్చిన మల్లెలము
కల్లాకపటం ఎరుగని తెల్లని
మనసులున్న పసిపిల్లలము ॥పిల్ల॥ 7

నిరాశ చీకటి నిండిన ఇళ్ళకు
ఆశల మణిదీపాలం
నవ్వుల పువ్వులు రువ్వుచు తుర్రున
తిరిగే చక్కని గువ్వలం ॥పిల్ల॥ 8

కోపం, తాపం, మోసం, ద్వేషాల్
మనిషి మనసులకు మానని గాయాల్
చల్లనైన మాటలను జల్లి
ఉల్లాసపర్చు పసివైద్యులం ॥పిల్ల॥ 9

మంచువంటి మాటలతో ప్రజల ప్రే
మించు టెట్లో నేర్పించెదం
వంచక కీచక లంచగొండులను
మంచిమార్గముకు తిప్పెదం ॥పిల్ల॥ 10

రాయీ రప్పా మట్టీ బెడ్డకు
మొక్కే తల్లుల పిల్లలం
ఆయా పనులకు అర్థాలడుగుతు
ఆలోచించే పిల్లలం ॥పిల్ల॥ 11

వాడూ వీడను భేదాలుండని
నవలోకపు నిర్మాతలమూ
చేయీ చేయీ కలిపి అందరికి
హాయిని పంచే పసిపిల్లలమూ ॥పిల్ల॥ 12

### సారాంశం

1. మేమంతా పిల్లలం. చిన్న పిల్లలం. మేం ముసిముసి నవ్వులు జల్లుల్లా కురిపిస్తాం. ఇంకా చెప్పాలంటే ఆ జల్లులం మేమే. ఈ రోజు మొగ్గలుగా ఉన్న మేం రేపటికి విచ్చుకునే పూవులం. మేం అరవిరిసిన చిరునవ్వులమే!
2. ఒంటి రంగు నలుపైనా, తెలుపైనా అందరం ఒక్కటే అంటాం. బీదవారు, గొప్పవారు అనే తేడాలు మా మనసుకు అసలేనచ్చదు.
3. 'మానవులందరూ ఒక్కటే' అనే వాళ్ళకు చిరునవ్వు బహుమతిస్తాం. రంగులను బట్టి తేడా చూపితే ఛీకొట్టి అవమానిస్తాం.
4. కల్లాకపటం మాకు తెలియదు. కల్తీలు, మోసాలు మేం చేయం అవన్నీ మాకు నచ్చవు. 'తెల్లగా ఉండేవన్నీ పాలు' అని మేం నమ్ముతాం. ఎప్పుడూ ఎవరికీ, ఏ హానీ మేం చేయబోం.
5. కాయా కష్టం చేస్తూ మమ్మల్ని పోషించే కన్నవాళ్ళ కలలు నిజాలు చేయాలని చూసే వాళ్ళం. మాయలూ మర్మాల మాటే లేని కొత్తలోకాన్ని చూపెట్టే దీపాలం.
6. హాయిని కల్గిస్తూ మేల్కొల్పుపాటలు పాడేసన్నాయిలం. అంతటా కలియ తిరుగుతుండి తుళ్ళిపడే లేగదూడలం.
7. పిల్లలమండీ! మేం పిల్లలం! విరిసిన మల్లెపూవుల్లా తెల్లగా నవ్వుతాం. కల్లాకపటం మాకు తెలియదు. మాది తెల్లని మనసు.



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

8. నిరాశ అనే చీకట్లో మునిగిన ఇండ్లలో ఆశలనే వెలుగుల్ని నింపే మణిదీపాలం మేం. నవ్వుల పువ్వులు వెదజల్లుతాం. తుర్రుమంటూ ఎగురుతూపోయే గువ్వ పిల్లలం మేము.

9. మాకు కోపం రాదు. తాపం (బాధలు) లేదు. మోసం చేయం. ద్వేషాన్ని చూపించం. ఈ లక్షణాలన్నీ మానవుల మనసులకు గాయాలు చేస్తాయి. ఆ గాయాల్ని మా చల్లని మాటలని చల్లి మాన్పివేస్తాం. గాయపడినవారిని ఉల్లాస పరుస్తూ వైద్యులమైపోతాం.

10. మంచులా చల్లని మాటల్తో తోటివారినెలా ప్రేమించాలో నేర్పిస్తాం. మోసగాళ్ళను, కీచకులను, లంచగొండులను మంచిమార్గానికి తిప్పేస్తాం / మళ్ళిస్తాం.

11. సంతానం లేదని బాధపడ్తూ కనిపించిన రాయికీ, రప్పకూ మొక్కుతూ ఆరాటపడే తల్లులకు కన్న పిల్లలం. వారు చేసే ప్రతిపనికీ అర్థాలను అడిగి, ఆలోచింప చేస్తూ, ఆలోచించే పిల్లలం.

12. మాదో కొత్తలోకం. అక్కడ వాడు, వీడు అనే తేడాలుండవు. అంతా మనవాళ్ళే. చేయీ చేయీ కలుపుతాం. అందరికీ హాయిని పంచుతాం మేమంతా పిల్లలం, చిన్న పిల్లలం.

## ఇవి చేయండి

### I. వినడం-మాట్లాడడం



1. 'పిల్లలం' - గేయాన్ని రాగంతో అభినయంతో పాడండి.
2. పాఠంలో మీకు నచ్చిన గేయభాగం ఏది? దాన్ని చదివి భావం చెప్పండి.
3. పసిపాపల ప్రవర్తన పెద్దవారిలో మార్పులను కల్గిస్తుందా?
4. పసిపాపల దినచర్యలను చెప్పండి.

### II. చదవడం, అవగాహన చేసుకోవడం



1. మీ పాఠంలో వచ్చిన నల్లా తెల్లా, గొప్పా బీదా వంటి జంట పదాలున్నాయి. పాఠం చదివి ఇటువంటి పదాలను తీసిరాయండి.

| | |
|---|---|
| అ) ________ | ఉ) ________ |
| ఆ) ________ | ఊ) ________ |
| ఇ) ________ | ఋ) ________ |
| ఈ) ________ | ఎ) ________ |



https://amaravathiteacher.com

https://amaravathiteacher.com

**2. కింది గేయ భావాన్ని చదివి ప్రశ్నలను తయారుచేయండి.**



కోపం తాపం మోసం ద్వేషాల్
మనిషి మనసులకు మానని గాయాల్
చల్లనైన మాటలను జల్లి
ఉల్లాసపరుచు పసివైద్యులం॥

అ) ____________

ఆ) ____________

ఇ) ____________

ఈ) ____________



**3. పాఠ్యాంశాన్ని చదివి కింది ఖాళీలను పూరించండి.**

అ) అరవిచ్చినట్టి ____________.

ఆ) నవలోకపు ____________.

ఇ) తుళ్ళింతలాడు ____________.

ఈ) తెల్లని మనసులున్న ____________.

ఉ) తుర్రున తిరిగే చక్కని ____________.

ఊ) ఉల్లాసపర్చు ____________.

ఋ) ఆలోచించే ____________.

**4. పాఠం ఆధారంగా కింది ప్రశ్నలకు తగిన జవాబులు రాయండి.**



అ) పిల్లలు ఎలాంటి మనసు కలవాళ్ళని రచయిత తెలిపాడు?

ఆ) పిల్లలు ఎలా వైద్యులుగా మారతారు? వారెలా వైద్యం చేస్తారు?

ఇ) పిల్లలు ప్రజలను ఎలా ప్రేమిస్తారు? దుర్మార్గులను ఎలా మంచి మార్గానికి మళ్ళిస్తారు?

ఈ) పిల్లలలోకం ఎలాంది? అక్కడి వాళ్ళు ఎలా ఉంటారు?

ఉ) గాయపడిన పెద్దలమనసులకు పిల్లలు ఎలా ఊరటకలిగిస్తారు?



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

## III. స్వీయరచన



**1. కింది వాటికి ఐదేసి వాక్యాల్లో జవాబులు రాయండి.**

అ) పిల్లలు 'విచ్చే రేపటి పూవులు' అని రచయిత అన్నాడు కదా! అలా ఎందుకు అని ఉంటాడు?

ఆ) పిల్లలు పెద్దల ప్రవర్తనను ఎలా స్వీకరిస్తారో రాయండి?

ఇ) ఇదే గేయానికి మీరు ఒక మంచి పేరు పెట్టండి. ఆ పేరు ఎందుకు పెట్టారో రాయండి.

ఈ) మీరు పసిపిల్లలుగా ఉన్నప్పుడు మీ ప్రవర్తన ఎలా ఉండేదో జ్ఞాపకం తెచ్చుకొని రాయండి.

**2. కింది వాటికి పదేసి వాక్యాల్లో జవాబులు రాయండి.**

అ) పసిపిల్లల నిష్కల్మషమైన ప్రవర్తనను, వాళ్ళ భావాలను తెల్పండి.

ఆ) సంస్కరణ భావాలుగల పిల్లలుగా మీరు సమాజాన్ని ఎలా మార్చడానికి ప్రయత్నిస్తారో ఊహించి రాయండి.

## IV. పదజాలం



**1. కింది పదాలు ఉపయోగించి సొంతవాక్యాలు రాయండి.**

అ) నవ్వుల జల్లు : ______________

ఆ) బహుమానం : ______________

ఇ) కల్లాకపటం : ______________

ఈ) కాయకష్టం : ______________

ఉ) ప్రతిరూపాలు : ______________

ఊ) సన్నాయి : ______________

ఋ) మానని గాయం : ______________

ఎ) లంచగొండ్లు : ______________



**2. మీ పాఠంలో 'లం' అవే అక్షరంతో పూర్తయ్యే పదాలున్నాయి. వాటిని రాయండి. మరికొన్ని కొత్త పదాలు రాయండి.**

ఉదా: పిల్ల లం

(i) ______________
(ii) ______________
(iii) ______________
(iv) ______________
(v) ______________




(vi) ______________
(vii) ______________
(viii) ______________
(ix) ______________



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books



### 3. కింది పదాలకు వ్యతిరేక భావం గల పదాలను రాయండి.

ఉదా: నవ్వు × ఏడ్పు

అ) అవమానం × ______________

ఆ) చల్లని × ______________

ఇ) చెడు × ______________

ఈ) నిరాశ × ______________

ఉ) చీకటి × ______________

### 4. కింది గడిలో ఉన్న అక్షరాలను వాడుకొని వీలైనన్ని ఎక్కువ పదాలను రాయండి.



| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| జ | పూ | తు | ళు | మే | ఆ | వై |
| మ | మ | హా | ల్లు | ళ్ళిం | త్రీ | యి |
| రం | న | గు | త | లు | వ్వు | మో |
| క | వు | సు | ర్మం | టం | ల | శ |
| క | పు | ప | ట | యి | ల్లి | లు |
| చె | పా | మం | క | చ | ర్మా | సం |
| మా | ద్యు | టం | డు | రా | కు | ర్గం |
| క్రీ | త | య | ని | చు | చే | త |

ఉదా : కీలు

అ) __________ ఆ) __________ ఇ) __________ ఈ) __________

ఉ) __________ ఊ) __________ ఋ) __________ ఎ) __________

ఏ) __________ ఐ) __________ ఒ) __________ ఓ) __________

ఔ) __________ అం) __________ అః) __________ క) __________

### 5. కింది వాక్యాల ఆధారంగా గీతగీసిన పదాలకు అర్థాన్ని రాయండి.

ఉదా: చిన్న పిల్లలు మంచి పనులు చేస్తే పెద్దవాళ్ళు బహుమతులు ఇస్తారు.

బహుమతి = కానుక.

అ) వాన వచ్చేముందు చిరుజల్లులు కురుస్తాయి.

జల్లులు = ______________



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

ఆ) <u>కల్ల</u> మాటలు మాట్లాడవద్దు.

కల్ల = ____________

ఇ) పసిపిల్లలు పెద్దవాళ్ళ ఆశలకు <u>ప్రతిరూపాలు</u>.

ప్రతిరూపాలు = ____________

ఈ) ఆటలాడుతూ కిందపడ్డ పిల్లలకు <u>గాయాలు</u> అయినాయి.

గాయాలు = ____________

## V. సృజనాత్మకత



ఈ గేయ భావం స్ఫురించేలా ఒక చిత్రాన్ని గీయండి. దానికి రంగులు వేయండి. ఆ చిత్రానికి ఆలోచింపజేసే పేరు పెట్టండి. చిత్రాన్ని గురించి రెండు వాక్యాలు రాయండి.

## VI. ప్రశంస



మీరు చిన్నపిల్లల వద్దకు వెళ్ళినప్పుడు వాళ్ళు ఆనందంగా ఉండడానికి మీరేం చేస్తారో రాయండి.

## VII. భాషాంశాలు



1. కింది పదాలను విడదీయండి.

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| అ) | ఉదా: రామానుజుడు | = | రామ | + | అనుజుడు | = | (అ + అ = ఆ) |
| | 1) రామాలయం | = | ______ | + | _________ | = | (      ) |
| ఆ) | ఉదా: కవీంద్రుడు | = | కవి | + | ఇంద్రుడు | = | (ఇ + ఇ = ఈ) |
| | 1) కవీశ్వరుడు | = | ______ | + | _________ | = | (      ) |
| ఇ) | ఉదా: భానూదయం | = | భాను | + | ఉదయం | = | (ఉ + ఉ = ఊ) |
| | 1) వధూపేతుడు | = | ______ | + | _________ | = | (      ) |
| ఈ) | ఉదా: పితౄణం | = | పితృ | + | ఋణం | = | (ఋ + ఋ = ౠ) |
| | 1) మాతౄణం | = | ______ | + | _________ | = | (      ) |





https://amaravathiteacher.com

అ – ఇ – ఉ – ఋ అనే వర్ణాలకు అవే వర్ణాలు (సవర్ణాలు) కలిసినప్పుడు దీర్ఘం తప్పనిసరిగా రావడాన్ని **'సవర్ణదీర్ఘ సంధి'** అంటారు.

ఈ విధంగా సంస్కృత పదాల మధ్య జరిగే సంధులను సంస్కృత సంధులు అంటారు.

## 2. కింది పదాలను విడదీయండి.

ఉదా: విద్యార్థి = విద్యా + అర్థి = (ఆ + అ = ఆ)

అ) మహీంద్రుడు = ______ + ______ = (          )

ఆ) కోటీశ్వరులు = ______ + ______ = (          )

ఇ) సువర్ణాధ్యాయం = ______ + ______ = (          )

ఈ) కరీంద్రం = ______ + ______ = (          )

ఉ) సమరాంగణం = ______ + ______ = (          )

ఊ) శుభారంభం = ______ + ______ = (          )

ఋ) కవీంద్రులు = ______ + ______ = (          )

## 3. కింది పదాలను విడదీసి అవి ఏ సంధులో గుర్తించండి.

అ) హితార్థులు = __________ + __________ (          )

ఆ) భానూదయం = __________ + __________ (          )

ఇ) దేవాలయం = __________ + __________ (          )

## 4. పాఠం ఆధారంగా పదాలను కలిపి రాయండి.

అ) తెల్లనివి + అన్ని = ____________________ (          )

ఆ) భేదాలు + అంటే = ____________________ (          )

ఇ) అర్థాలు + అడుగుతూ = ____________________ (          )

ఈ) పిల్లలము + అండీ = ____________________ (          )

## 5. కింది పదాలను విడదీయండి.

ఉదా: అతడెక్కడ = అతడు + ఎక్కడ ; (డ్ + ఉ) + ఎ = డె

మనమున్నాము = __________ ; __________

ఎవరిచ్చారు = __________ ; __________

మొదటి పదం చివర ఉన్న హ్రస్వ ఉకారానికి (ఉత్తు) అచ్చు కలిసినపుడు 'ఉ' కారంలోపించి రెండో పదంలోని అచ్చు మిగులుతుంది. దీన్నే 'ఉత్వ సంధి' అంటారు.

**ఉత్తుకు అచ్చు పరమైనప్పుడు సంధి నిత్యం – (నిత్యం అంటే తప్పకుండా జరుగుతుంది అని అర్థం).**

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

**6. కింద పదాలు కలిసినప్పుడు జరిగే మార్పును చర్చించండి.**

ఉదా: మనుషులము + అంతా = (మ్ + ఉ) + అ = మ= మనుషులమంతా

అ) మనసులు + ఉన్న = ______________

ఆ) అర్థాలు + అడుగుతూ = ______________

ఇ) పిల్లలము + అండీ = ______________

ఈ) భేదాలు + ఉండని = ______________



## ప్రాజెక్టు పని

కొన్ని దిన-వార-మాస పత్రికలలో 'బాలగేయాలు' ప్రచురిస్తూ ఉంటారు. వాటిలో మీకునచ్చిన కవితలను సేకరించి సంపుటిగా తయారుచేయండి. అట్లాగే మీరు బాలగేయాలను రాసి, ఉపాధ్యాయునికి చూపించి గోడపత్రికలో ప్రదర్శించండి.



## నేనివి చేయగలనా..?



| | | |
|---|---|---|
| 1. | గేయాన్ని లయబద్ధంగా, అభినయంతో పాడగలను. | ఔను / కాదు |
| 2. | గేయంలోని భావాన్ని సొంతమాటల్లో చెప్పగలను. రాయగలను. | ఔను / కాదు |
| 3. | గేయంలోని పదాలతో సొంతవాక్యాలు రాయగలను. | ఔను / కాదు |
| 4. | గేయం భావానికి అనుగుణంగా చిత్రంగీసి, రంగులు వేయగలను. | ఔను / కాదు |

*"పిల్లలూ, దేవుడూ చల్లనివారే,*
*కల్లకపటమెరుగని కరుణామయులే"*



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

యూనిట్ II

# 4. సమయస్ఫూర్తి

**ఆలోచించండి-మాట్లాడండి**




**ప్రశ్నలు:**

1. రాజు గుర్రాన్ని తక్కువ ధరకు ఎందుకు కొనాలనుకున్నాడు?
2. కథలో ఎవరెవరి మధ్య సంభాషణ జరిగింది?
3. రాజు, వర్తకుడు చెప్పిన ధరకంటే ఎక్కువ చెల్లించడానికి కారణాలు ఊహించి చెప్పండి.

**ఉద్దేశం:** ప్రత్యేక అవసరాలు గలవారికి సానుభూతిగాదు, ఆత్మస్థైర్యం కావాలనిచెప్పడం, సేవాభావంతో సహకరించాలని తెలపడమే ఈ పాఠం ఉద్దేశం.

**విద్యార్థులకు సూచనలు:**

1. పాఠం చిత్రం చూసి కథను ఊహించి చెప్పండి. 28వ పేజీలో రాజుకు, వ్యక్తికి మధ్య సంభాషణను ఊహించి చెప్పండి.
2. పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాల కింద, వాక్యాల కింద గీతలు గీయండి.
3. అర్థంకాని పదాలను, వాక్యాలను గుర్తించి మీ మిత్రులతో చర్చించండి.
4. పాఠ్యపుస్తకం చివరన ఉన్న 'అర్థాల పట్టిక' చూసి తెలియని పదాల అర్థాలను తెలుసుకోండి.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

ఇతరులకు సాయపడే మనస్తత్వం ఉన్నవాడు రామానందుడు. ఆ గ్రామంలో ఉన్న సోముడితో అతనికి పరిచయం ఉంది. సోముడు గుడ్డివాడు. కాబట్టి సోముడికి సాయపడాలనుకున్నాడు. సోముడు అంగవైకల్యాన్ని అధిగమించి జీవితంలో స్థిరపడాలంటే ఏదైనా విద్య నేర్పించడం అవసరమని గ్రహించి, తన సంపాదనలో కొంత ఖర్చు చేసి ఒక సంగీత విద్వాంసుడి దగ్గర చేర్పించాడు.



భగవంతుడు దయామయుడు. సోముడికి కళ్లు ఇవ్వలేకపోయినా గొంతులో మాధుర్యాన్ని ఇచ్చాడు. నిరంతరసాధనతో సోముడు కొద్ది కాలంలోనే గురువు మన్ననలను పొందాడు.

సోముడు రామానందుడికి కృతజ్ఞతలు చెప్పుకుంటూ "మొదట నువ్వు సాయపడతానంటే ఎంతో కొంత డబ్బు ఇచ్చి తాత్కాలిక సాయం చేస్తావనుకున్నాను. ఇలా శాశ్వతసంపద అందజేస్తావనుకోలేదు. నీలా ప్రతి ఒక్కరూ ఆలోచిస్తే బాగుంటుంది. అంగవైకల్యం ఉన్నవారికి తాత్కాలిక సాయంగాని, సానుభూతిగాని పెద్దగా ఉపయోగపడదు. ఆత్మస్థైర్యం పెంచే నీ సాయం కొండంత అండ" అంటూ రామానందుణ్ణి ఆలింగనం చేసుకున్నాడు సోముడు.

"నా మనస్సుకు పుట్టిన బుద్ధితో నాకు చేతనైనంత సాయం చేశాను. ఇందులో కృతజ్ఞతలు చెప్పుకోవాల్సినంత గొప్పతనం లేదు. ఇచ్చి పుచ్చుకోడమే మానవ జీవితం. రేపటి రోజు ఈ సంగీతాన్ని నలుగురికీ నేర్పి ప్రతిభావంతుల్ని వెలికి



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

తీస్తావు. ఈ రోజు నేను అందజేసినది రేపు నువ్వు నలుగురికి పంచుతావు ఇది నిజం కదా!" అంటూ తల నిమిరాడు రామానందుడు.

రామానందుడి ఆప్యాయతకు సోముడి కళ్ళు చెమర్చాయి. "అన్నా! నువ్వు చెప్పినట్టే ఈ శాశ్వత సంపదను నలుగురికి పంచుతాను" అన్నాడు సోముడు.

"ఈ రాజ్యంలో రాజుగారు కళాప్రియులు. అతని దగ్గర నీ ప్రతిభ చూపించి సంగీత కళాశాలకు అవసరమైన నిధులు సమకూర్చుకుందాం" అంటూ అభయమిచ్చాడు రామానందుడు.

సోముడితో కొద్దిరోజుల సావాసంవల్ల రామానందుడికి కూడా సంగీతంలో ప్రవేశం కలిగింది. సోముడిలో ఒంటరితనం పోగొట్టేందుకు రామానందుడు తనకు తీరిక దొరికినప్పుడల్లా వచ్చి సోముడితో సంగీత సాధన చేస్తుండేవాడు. చివరకు రామానందుకు కూడా సంగీతంలో ప్రావీణ్యం సంపాదించాడు.





https://amaravathiteacher.com

ఒకరోజున రామానందుడు సోముడ్ని వెంటపెట్టుకుని సంగీత ప్రదర్శన ఇచ్చేందుకు రాజుగారి కోటకు చేరుకున్నారు. ప్రవేశ ద్వారం దగ్గర అడ్డంకులు ఎదురయ్యాయి. రాజదర్శనం అంత తేలిక కాదన్నారు కాపలాదారులు.

కాపలా భటులు లంచం ఆశిస్తున్నట్టు గ్రహించిన రామానందుడు రాజుగారు ఇచ్చే కానుకల్లో సగం ముట్టచెబుతామని ఒప్పందం కుదుర్చుకున్నాడు.

రాజాస్థాన ప్రవేశం కలిగింది. రాజుగారి అనుమతితో సంగీత ప్రతిభను ప్రదర్శించారు. చూసిన వారంతా చప్పట్లతో జేజేలు పలికారు.

రాజు సంతృప్తిచెంది చెరో వంద బంగారు నాణేలు ఇద్దరికి బహూకరించాడు.

రామానందుడు తన వాటాలో యాభై నాణేలను లెక్కించి రాజుగారికి తిరిగి ఇవ్వబోయాడు.

రామానందుడి చర్య రాజుగారిని అవమానించేట్టు ఉండడంతో రాజుగారికి కోపం వచ్చింది. పక్కనే ఉన్న మంత్రి కలగజేసుకుని 'నువ్వు చేస్తున్న పని ఏమిటి?' అని నిలదీసాడు.

"క్షమించండి! నిజం చెప్పమంటారా? అబద్ధం చెప్పమంటారా?" అని ధైర్యంగా అడిగాడు రామానందుడు.

రాజుగారికి కోపం చల్లారింది. రామానందుడి చేతల్లో ఏదో ఆంతర్యం ఉందని గ్రహించి "ముందు అబద్ధం చెప్పు. అది మాకు సబబుగా అనిపించకపోతే మీ తల కోట గుమ్మానికి వేలాడుతుంది" హెచ్చరికగా చెప్పాడు.

"అబద్ధం వినండి! మేమిద్దరం గుడ్డివాళ్ళమనే సానుభూతితో చెరో వంద బంగారునాణేలు కానుకగా ఇచ్చారు. నాకు ఒక కన్ను కనిపిస్తోంది. నా మిత్రునికి రెండు కళ్ళూ కనిపించవు. అతనికి వంద నాణేలు ఇచ్చినప్పుడు న్యాయంగా యాభై నాణేలు మాత్రమే నేను తీసుకోవాలిగా అందుకే తిరిగి యాభై నాణేలు మీకు అందించింది" అన్నాడు రామానందుడు.

రాజు సంతృప్తి చెందాడు. 'అయితే ఈ సారి నిజం చెప్పు' అన్నాడు రాజు.

"మీరు నటనా సార్వభౌములు. గొప్పగా నటించగలరు. అందులో ఇప్పుడు నటిస్తున్న గుడ్డివాడి పాత్ర అమోఘంగా ఉంది. తోటి కళాకారుడ్ని ప్రోత్సహించడం కళాకారుడిగా నా ధర్మం. అందుకే యాభై నాణేలు ప్రోత్సాహ బహుమతిగా ఇవ్వచూపింది" అన్నాడు రామానందుడు.

ఒక్కసారిగా రాజుగారి ముఖ కవళికలు మారిపోయాయి. "నేను గుడ్డివాడిగా నటిస్తున్నానా! రుజువేంటి?" కోపంతో అడిగాడు.

అప్పుడు కాపలా భటుల లంచాల గురించి తెలియజేస్తూ, "కోటలో జరుగుతున్న అవినీతి చర్యలను చూడలేని మిమ్మల్ని గుడ్డివాడిగా అంచనా వేయడంలో తప్పులేదుగా! అదే రుజువు," అన్నాడు రామానందుడు.

అవినీతి బండారాన్ని సమయస్ఫూర్తితో తెలియజేసిన రామానందుడిని మెచ్చుకొన్నాడు. మరిన్ని కానుకలతో ఆ ఇద్దరినీ సత్కరించాడు రాజుగారు.

ఆ కానుకలతో సంగీత కళాశాల స్థాపనకు పూనుకున్నాడు రామానందుడు.



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

# ఇవి చేయండి

## I. వినడం-మాట్లాడడం



1. తాత్కాలిక సాయానికి, శాశ్వత సాయానికి తేడా ఏమిటి?
2. సోముడు, రామానందుడు, రాజు ఈ ముగ్గురిలో ఎవరి పాత్ర నీకునచ్చింది? ఎందుకు?
3. ఈ పాఠంలోని సందేశాన్ని సొంతమాటల్లో చెప్పండి.
4. రాజు కళ్ళు ఉండి గుడ్డివాడు ఎందుకయ్యాడు?

## II. చదవడం, అవగాహన చేసుకోవడం



1. పాఠం చదవండి. కింది సూచనలకు అనుగుణంగా వాక్యాలను పాఠంలో వెతకండి. వాటి కింద గీతగీయండి.

అ) 'సాయపడడం' అనే అర్థాన్నిచ్చే వాక్యాలు.

ఆ) కృతజ్ఞతలు తెలిపే భావం వచ్చే వాక్యాలు.

ఇ) బహుమానం, సత్కారం లాంటి భావం వచ్చే వాక్యాలు.

ఈ) రాజుకు కోపాన్ని తెప్పించిన వాక్యాలు.

2. కింది పేరా చదవండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.

కళ్ళులేనివాళ్లు, కాళ్ళులేనివాళ్ళు, చెవులు వినిపించనివాళ్ళను మనం వికలాంగులుగా భావిస్తుంటాం. కానీ వీరుకూడా మనలాగే జీవిస్తున్నారు. ఎవరిపైనా ఆధారపడకుండా తమ పనులను తామే చేసుకుంటారు. చెవులువినిపించని, మాటలు రాని వారుకూడా మాట్లాడేవారిలాగే సైగల భాషలో (sign language) తమ భావాలను వ్యక్తపరుచుకుంటారు. ఇలా భావవినిమయం చేసుకోడంలో అక్షరాలు, పదాలు, వాక్యాలు... అన్నీ ఉంటాయి. అంటే ఇవన్నీ ధ్వనుల రూపంలో కాకుండా సైగల రూపంలో ఉంటాయి. అన్ని అవయవాలున్న వారు కూడా కొన్ని పనులు చేయలేరు. వికలాంగులను ప్రత్యేక అవసరాలు గల పిల్లలని అంటున్నారు. అన్నీ ఉన్నా కొన్ని పనులు చేయలేని మనం కూడా ఒక రకంగా వికలాంగులమే! ఒక రోజు కళ్ళు మూసుకొని గడపగలమా? ఒక కాలిని ముడుచుకొని కదలగలమా? మాట్లాడకుండా ఉండగలమా? ఇలా చేసి చూస్తే అవయవాలు లేనివారిలో ఉండే గొప్పతనం మనకు తెలుస్తుంది.

అ) పై పేరాలో ఎవరెవరి గురించి చెప్పారు?

ఆ) పై పేరాకు చక్కని పేరు పెట్టండి.



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

ఇ) మాటలురాని వారు తమ భావాలను ఏరూపంలో వ్యక్తం చేస్తారు?

ఈ) వికలాంగులైన పిల్లలను మనం ఇప్పుడు ఏమని పిలుస్తున్నాం?

ఉ) "మనం ఒక రకంగా వికలాంగులమే" ఎలాగో చెప్పండి.

3. **పాఠం ఆధారంగా కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

అ) రామానందుడు సోముడికి ఎందుకు సాయం చేశాడు?

ఆ) రాజభటులతో రామానందం, సోముడు ఏమి ఒప్పందం చేసుకొన్నారు?

ఇ) రాజుగారు రామానందున్ని ఎందుకు సత్కరించాడు?

## III. స్వీయరచన

1. **కింది ప్రశ్నలకు ఐదు వాక్యాల్లో సమాధానాలు రాయండి.**



అ) కళ్ళులేనివారు, కాళ్ళు లేనివారు... ఇలాంటి వారికి మీరైతే ఏం సహాయం చేస్తారు?

ఆ) 'రాజు కళా ప్రియుడని' రామానందుడు చెప్పాడు కదా! దీన్ని మీరు ఎలా సమర్థిస్తారు?

ఇ) రాజు కళ్ళున్న గుడ్డివాడని రామానందుడు చెప్పటాన్ని నువ్వు ఎలా అర్థం చేసుకున్నావు?

ఈ) ఇచ్చిపుచ్చుకోడమే మానవ జీవితం. అవునా? కాదా? ఎందుకు?

ఉ) సమయస్ఫూర్తి అంటే ఏమిటి?

ఈ) సానుభూతి కంటే ఆత్మస్థైర్యం ఎందుకు గొప్పది?

2. **కింది ప్రశ్నలకు పది వాక్యాలలో సమాధానాలు రాయండి.**

అ) కష్టసమయంలో సమయస్ఫూర్తి మనిషిని గట్టెక్కిస్తుందని, ఉదాహరణలతో చెప్పండి.

ఆ) అవినీతివల్ల కలిగే నష్టాలు వివరించండి.

ఇ) కథను సొంతమాటల్లో రాయండి.

## IV. పదజాలం



1. **కింది వాక్యాలలో గీత గీసిన పదాన్ని బహువచనంలోకి మార్చి, తిరిగి వాక్యం రాయండి.**

అ) <u>గ్రామం</u> ప్రకృతి అందాలకు నిలయం

ఉదా:-బహువచనం రూపం : గ్రామాలు

వాక్యం : గ్రామాలు ప్రకృతి అందాలకు నిలయాలు.



https://amaravathiteacher.com



ఆ) మాకు చదువు చెప్పిన గురువు మహాజ్ఞాని.

ఇ) మానవుడు సంఘజీవి.

ఈ) లోపలికి వెళ్ళకుండా రాజభటుడు అడ్డుకున్నాడు.

**2. కింది పదాలకు అర్థాలు రాయండి. వాటితో సొంతవాక్యాలు రాయండి.**

అ) గోపాలుని ప్రతిభను ఉపాధ్యాయుడు గుర్తించాడు.

ఉదా:- ప్రతిభ = తెలివి

తెలివైనవారు సమస్యల నుండి బయటపడతారు.

ఆ) ప్రజ్ఞకు పాటల పోటీలో ప్రథమ బహుమతి వచ్చింది.

ఇ) గీత మొదటి ర్యాంకు తెచ్చుకొని, తెలివైనదని రుజువు చేసుకుంది.

ఈ) అబద్ధం చెప్పటం ఉత్తముల లక్షణం కాదు.

**3. కింది ప్రకృతి, వికృతి పదాలను చదివి జతపరచండి.**

అ) వృద్ధ ( ) i) విద్దె

ఆ) సహాయం ( ) ii) పెద్ద

ఇ) విద్య ( ) iii) నిక్కం

ఈ) నిజం ( ) v) సాయం

**4. కింది గళ్ళలోని సమానార్థ పదాలు గుర్తించి, ఒక వరసలో రాయండి.**

| | | | |
|---|---|---|---|
| అసత్యం | మంత్రి | భూపాలుడు | కల్ల |
| పల్లె | మనసు | గ్రామం | చిత్తం |
| నృపుడు | అబద్ధం | బుద్ధి | ప్రెగ్గడ |
| ఊరు | అమాత్యుడు | బొంకు | మతి |
| రాజు | నియోగి | ప్రభువు | పల్లె |

అ) మంత్రి, అమాత్యుడు, నియోగి, ప్రెగ్గడ

ఆ) ______________________

ఇ) ______________________

ఈ) ______________________

ఉ) ______________________



https://amaravathiteacher.com

5. పాఠం ఆధారంగా తప్పొప్పులను గుర్తించండి.

అ) రామానందుడు సంగీతంలో ప్రావీణ్యం సంపాదించాడు. (    )

ఆ) సోము ఇంటిదగ్గరే సంగీతం నేర్చుకున్నాడు. (    )

ఇ) రామానందునిది సాయపడే మనస్తత్వం కాదు. (    )

ఈ) భటులను రాజు శిక్షించాడు. (    )

ఉ) సోముడు సమయస్ఫూర్తిని ప్రదర్శించాడు. (    )

## V. సృజనాత్మకత



కింది వాటిలో ఏదైనా ఒకటి రాయండి / చేయండి.

అ) సమయస్ఫూర్తి పాఠాన్ని సంభాషణ రూపంలోకి మార్చి రాయండి.

ఆ) నేడు అవినీతి దేశమంతా వ్యాపించింది. లంచం ఇవ్వనిదే ఏ పనీ జరగటం లేదు. అవినీతి నిర్మూలనపై ప్రజలలో చైతన్యం నింపే విధంగా ఒక పోస్టరు తయారుచేయండి.

## VI. ప్రశంస



రామానందుడు కళ్ళు లేని సోముడికి సహాయం చేశాడు కదా! మీరు కూడా ఇలాంటివారికి ఎలాంటి సహాయం చేస్తారో రాయండి.

## VII. భాషాంశాలు



1. కింది పదాల్లోని భాషాభాగాలు గుర్తించి రాయండి.

జాన్, అహో!, చేశాను, నల్లని, వారు, మెల్లగా, చల్లని, వంకాయలు, ఓహో!, తిన్నాను, పొడుగ్గా, పుస్తకం, ఆంధ్రప్రదేశ్, రాశాను, అలానా?, బడి, మీరు, వెతికాను, హమ్మయ్య, అతను, నవ్వుతున్నారు, గట్టిగా, ఆమె, ఇది, భలే!, చేదైన.

2. కింది వాక్యాలలోని విభక్తి ప్రత్యయాలను గుర్తించి అవి ఏ విభక్తులో రాయండి.

ఉదా॥ సమావేశంలో చదివిన విషయం బాగుంది = –'లో' – షష్ఠీవిభక్తి

అ) జాతీయ జెండా గాలికి రెపరెపలాడుతున్నది. = ________ ________

ఆ) ప్రకృతి రహస్యాలను అన్వేషించండి. = ________ ________



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

| | | | | |
|---|---|---|---|---|
| ఇ) | నిఖిల్ నితీష్ కంటె పెద్దవాడు. | = | ________ | ________ |
| ఈ) | జ్ఞానేంద్రియాలచేత గ్రహిస్తాం. | = | ________ | ________ |
| ఉ) | బాధవల్ల దుఃఖం వస్తుంది. | = | ________ | ________ |
| ఊ) | ధ్వనులనుబట్టి జంతువులను గుర్తించవచ్చు. | = | ________ | ________ |
| ఋ) | చెరువునందలి నీరు పంటకు వాడుచున్నారు. | = | ________ | ________ |



## ప్రాజెక్టు పని

**వికలాంగులకు సంబంధించిన విజయాలను కథలను, సేకరించి, వీటిని ఒక నోటుబుక్‌లో అతికించండి. వాటిని మీరు, మీ మిత్రులు చదవండి. వాటి ఆధారంగా సూక్తుల్ని, నినాదాల్ని తయారుచేయండి.**



## నేనివి చేయగలనా..?



| | | |
|---|---|---|
| 1. | కథను సొంత మాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 2. | పాఠాన్ని ధారాళంగా చదవగలను, కీలక పదాల ఆధారంగా పేరాలు గుర్తించగలను. | ఔను / కాదు |
| 3. | కథను సొంతమాటల్లో రాయగలను. | ఔను / కాదు |
| 4. | అవినీతిపై చైతన్యం కలిగించేలా పోస్టరు తయారుచేయగలను. | ఔను / కాదు |

*"ప్రవచనాల కంటే ప్రవర్తనే ముఖ్యం."*



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

యూనిట్ II

# మదర్ థెరిసా

చదువు-ఆనందించు

దీనులు, ఆర్తులు, అనాథల పాలిట కల్పవల్లిగా పేరొందిన మదర్ థెరిసా ప్రపంచంలో ఆబాలగోపాలానికి గౌరవనీయురాలు.

మదర్ థెరిసాగా పేరొంది ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఈమె అసలు పేరు ఆగ్నస్ గోన్ షా బొజాక్షువా. అందరూ ఈమెను ఆగ్నస్ అని పిలిచేవారు. ఈమె యుగోస్లావియా దేశంలో 1910వ సంవత్సరంలో ఆగస్టు 26వ తేదీన జన్మించింది. ఈమె తండ్రి సాధారణ రైతు. ఈమెకొక తమ్ముడు, చెల్లెలు ఉన్నారు. సద్బుద్ధి, దయాగుణం ఈమెకు బాల్యంలోనే అలవడ్డాయి. దీనులకు, రోగులకు ఆమె చిన్నతనంలోనే యథాశక్తి సేవ చేస్తుండేది.

ఆగ్నస్‌కు పద్దెనిమిది ఏళ్ళప్పుడు పెద్దవాళ్ళు పెళ్ళిచేయాలని నిశ్చయించారు. కాని ఆగ్నస్ మఠకన్యగా మారి తన జీవితాన్ని దీనజన సేవలో గడపాలనే నిశ్చయం తల్లిదండ్రులకు తెలిపి, వారు అంగీకరించేట్లు చేసింది.

ఆగ్నస్ డబ్లిన్‌లో మఠకన్యగా మారి 1929లో భారతదేశానికి వచ్చి, మఠకన్యగా శిక్షణ పొందిన తరవాత మదర్ థెరిసాగా మారింది.

కలకత్తాలో "లోరెట్" వారు నడిపే బాలికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయినిగా ఆమెను నియమించారు. కానీ, ఈ వృత్తి థెరిసాకు తృప్తినివ్వలేదు. ప్రజల జీవన వ్యత్యాసాలు, దరిద్రుల హీనస్థితులు ఆమెను కలచివేశాయి. దివ్యవాణి ప్రబోధంతో కలకత్తా నగరాన "మోతీలాల్" అనే మురికిపేటలో తన సంఘసేవోద్యమానికి శ్రీకారం చుట్టింది. పిల్లలకోసం పాఠశాల ప్రారంభించింది. ఆకలితో వచ్చే పిల్లలకు పాలు, అనారోగ్యంతో ఉన్నవాళ్ళకు మందులు ఉచితంగా ఇస్తూండేది. ఆమెచేత ప్రభావితులై ఎంతోమంది సేవకులుగా చేరారు.

అనతి కాలంలో స్త్రీలకు, పురుషులకు ప్రత్యేకంగా ధార్మిక సంస్థలు నెలకొల్పింది. ఈ సంస్థల అమూల్య సేవలు ప్రపంచదేశాలలోని మానవతావాదుల దృష్టిని ఆకర్షించాయి. దీని ఫలితంగా వెనిజులా, శ్రీలంక, ఆస్ట్రేలియా దేశాలలో సేవాసదనాలు నెలకొల్పింది. ఇప్పటికి ఇటువంటి కేంద్రాలు ప్రపంచ వ్యాప్తంగా ఉన్నాయి.

ఈ కేంద్రాలన్నింటికీ ప్రేమ, సేవ అనేవి మూలసూత్రాలు. హైదరాబాదునగరంలో అనాథ శరణాలయాన్ని, కుష్టురోగ చికిత్సా కేంద్రాన్ని, నిర్మల హృదయ్‌లను స్థాపించింది.

ఈమె సేవలను గుర్తించి చాలా దేశాలు, అంతర్జాతీయ బహుమతులెన్నో ఆమెకు ప్రకటించాయి. మన ప్రభుత్వం పద్మశ్రీ, నెహ్రూ అవార్డు, భారతరత్న వంటి పురస్కారాలతో గౌరవించింది. 1979లో విశ్వవిఖ్యాతమైన నోబెల్ బహుమతి కూడా ఈమెకు లభించింది.

80 సం॥ల పండువయసులో కూడా దీనజనుల కోసం అవిశ్రాంతంగా కృషి చేసి చిరస్మరణీయురాలైన మదర్ థెరిసా 1997, సెప్టెంబర్ 05న కన్నుమూసింది.



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

యూనిట్ II

# 5. నీవేమైనా చేయగలవు

– బోయి భీమన్న

## చదవండి–ఆలోచించండి–మాట్లాడండి

నేను సైతం ప్రపంచాగ్నికి
సమిధనొక్కటి ఆహుతిచ్చాను!
నేను సైతం విశ్వవృష్టికి
అశ్రువొక్కటి ధారపోశాను!
నేను సైతం భువనఘోషకు
వెర్రిగొంతుక విచ్చి మ్రోశాను!...

నేను సైతం ప్రపంచాబ్జపు
తెల్లరేకై పల్లవిస్తాను
నేను సైతం విశ్వవీణకు
తంత్రినై మూర్ఛనలు పోతాను.
నేను సైతం
భువన భవనపు
బావుటానై పైకి లేస్తాను.

– శ్రీశ్రీ

**ప్రశ్నలు:**

1. పై కవిత చదవడంవల్ల మీకేమి అర్థమయింది?
2. కవి చెప్పదలచుకున్నది ఏమిటి?
3. కవి భావనతో మీరు ఏకీభవిస్తున్నారా? ఎందుకు?

**ఉద్దేశం:** అన్నింటికీ మనసే మూలమని, మంచి మనసుతో ఎవరినైనా జయించవచ్చని తెలుపుతూ, ఆత్మ విశ్వాసాన్ని కలిగించడమే ప్రస్తుత పాఠ్యభాగం "పాటలతోట" అనే గ్రంథం లోనిది.

**విద్యార్థులకు సూచనలు:**

1. పాఠంలోని చిత్రాలను చూడండి. భావాలను ఊహించి చెప్పండి.
2. పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాలకింద, వాక్యాలకింద గీతలు గీయండి.
3. అర్థంకాని పదాలను, వాక్యాలను గుర్తించి మీ మిత్రులతో చర్చించండి.
4. పాఠ్యపుస్తకం చివరన ఉన్న 'అర్థాల పట్టిక' చూసి తెలియని పదాల అర్థాలను తెలుసుకోండి.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

నీ మనసే నీదైవం
నీ ప్రజ్ఞే నీ ప్రగతి
నీవే నీ జాతి నిర్మాతవు
నీవే నీ సుఖశాంతుల కర్తవు.





ఫల వృక్షం పెంచేవా
ఫలము లారగించేవు
ముళ్ళ మొక్క నాటేవా
ముళ్ళు గుచ్చి వగచేవు

నీకు నీవే దాసోహం
నీకు నీవె అభయంకరం
నీ పరిశ్రమే నీ సౌభాగ్యం
నీవే నీకు సమస్తం.





పద్మం వికసించే కొలదీ
పరిమళం వ్యాపించు
వేగం పెరిగే కొలదీ
విశ్వం వ్యాకోచించు



మనసును గెల్చినవాడవు
మనోవేగ మొక లెక్కా
కోటి కాంతి వర్షాలను
గుప్పిట గొనిరాగలవు



ఏ గ్రహతారాసీమల
ఏ సేద్యం చేసేవో
ఏ లోకాంతరవాసుల
తో స్నేహం నెరిపేవో



https://amaravathiteacher.com



మనోవేగమేనోయ్ ఈ
మహామహస్సు
మంచి మనసె పురుషోత్తమ
మహదోజస్సు

జ్ఞానివి నీవు నీ
వేమైనా చేయగలవు.



**కవిపరిచయం:**



1. కవిపేరు : బోయి భీమన్న
2. జన్మస్థలం : తూర్పుగోదావరి జిల్లా మామిడి కుదురు గ్రామం
3. జననం-మరణం : 1911-2005
4. తల్లిదండ్రులు : నాగమ్మ, పల్లయ్యలు
5. రచనలు : పాలేరు, కూలిరాజు, అనసూయ, జానపదుని జాబులు, దీపసభ మధుబాల, రాఖీలు, ధర్మంకోసం పోరాటం, రాగవాశిష్ఠం, మానవుని మరో మజిలీ, పైరుపాట, చిత్రకళాప్రదర్శనం, మధుగీత, రాగోదయం అనార్కలి, పిల్లిశతకం మొదలైనవి. వీరి "గుడిసెలు కాలిపోతున్నాయి" అనే గ్రంథానికి కేంద్ర సాహిత్య అకాడమీ వారి బహుమతి వచ్చింది.
6. బిరుదులు : పద్మశ్రీ, మహాకవి, పద్మభూషణ్.
ఆంధ్రవిశ్వవిద్యాలయంవారి కళాప్రపూర్ణ బిరుదు పొందారు.
కాశీవిద్యాపీఠంవారు గౌరవ డాక్టరేటు పట్టానిచ్చి గౌరవించారు.

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

## సారాంశం

1. దేవుడు మరెక్కడో లేడు. నీ మనసులోనే ఉంటాడు. నీ తెలివి తేటలే నీ అభివృద్ధికి మార్గాలవుతాయి. నీ జాతిని నీవే నిర్మించుకుంటావు. నీవు పొందే కష్టాలకైనా, సుఖాలకైనా నీవే కారణం.
2. పండ్ల చెట్లను పెంచితే పండ్లను తినగలవు కానీ ముళ్ళ చెట్లను పెంచితే అవి గుచ్చుకుని బాధపడటం కంటే మరే లాభం ఉండదు.
3. నువ్వు ఎవరికీ లొంగి ఉండాల్సిన అవసరంలేదు. నీకు నువ్వే యజమానివి. దాసుడివి. నీకు నువ్వే ధైర్యాన్ని కలిగించుకోవాలి. నీ కష్టంవల్ల మాత్రమే నీకు సంపదలు కలుగుతాయి. నీ జీవితంలో జరిగే సమస్త విషయాలకు నీవే బాధ్యత వహించాలి.
4. పద్మం వికసించినపుడే దాని పరిమళం వ్యాపిస్తుంది. ఆ పరిమళాలు వ్యాపించే వేగం ఎంత పెరిగితే అంత వేగంగా అవి విశ్వవ్యాప్తమవుతాయి.
5. ఇతర గ్రహాలమీద కూడా నివసించాలనీ, అక్కడ కూడా పంటలు పండించాలనీ, గ్రహాంతర వాసులతో స్నేహం చేయాలని ఆశపడుతున్నావు.
6. నువ్వు మనసునే జయించావు. ఇక నీకు దాని వేగం ఒక లెక్కకాదు. కోట్ల కాంతిసంవత్సరాల దూరంలో ఉన్న దాన్ని కూడా నీ గుప్పిట్లో తీసుకుని రాగలవు.
7. ఇలాంటి మనోవేగం కలిగిన మంచి మనసుగల వారే పురుషోత్తములనిపించుకుంటారు.

అలాంటి జ్ఞానివి నీవే. నీవు ఏమైనా చేయగలవు.

## ఇవి చేయండి

### I. వినడం-మాట్లాడడం



1. గేయం దేన్ని గురించి చెబుతున్నది?
2. పాఠ్యభాగ సారాంశాన్ని సొంతమాటల్లో చెప్పండి.
3. "నీవేమైనా చేయగలవు" అనే గేయాన్ని చదివిన తర్వాత నీకెలా అనిపించింది?
4. ఈ గేయం విన్నారు కదా! కవి బోయి భీమన్న గారి గురించి మీరేమి అర్థం చేసుకొన్నారు?

### II. చదవడం, అవగాహన చేసుకోవడం



1. కింది పదాలు చదవండి. పాఠంలో ఆ పదాలతో వచ్చే వాక్యాలు ఎక్కడున్నాయో గుర్తించండి.

| | | | |
|---|---|---|---|
| అ) ప్రగతి | ఆ) నిర్మాతవు | ఇ) సుఖశాంతులు | ఈ) ఫలములు |
| ఉ) ముళ్ళ మొక్క | ఊ) దాసోహం | ఋ) సమస్తం | ౠ) వ్యాకోచించు |



https://amaravathiteacher.com

**2. కింది పేరా చదవండి. మూడు ప్రశ్నలు రాయండి.**

బోయి భీమన్న ప్రముఖ తెలుగుకవి. ఈయన రచనలు సరళంగా ఉంటాయి. కొంతకాలం వీరు ఆంధ్రప్రదేశ్ విధానమండలి సభ్యులుగా పనిచేశారు. సాంఘికన్యాయం కోసం పోరాటంచేశారు. అంబేద్కర్ సిద్ధాంతాలకు అనుగుణంగా పోరాడారు.

అ) ప్ర. ________________________ ?

ఆ) ప్ర. ________________________ ?

ఇ) ప్ర. ________________________ ?

**3. కింది వాక్యాలు తారుమారైనాయి. పాఠం చదివి సరిచేయండి.**

ముళ్ళ మొక్క నాటేవా
ఫలములారగించేవు
ఫలవృక్షం పెంచేవా
ముళ్లు గుచ్చి వగచేవు
......................
......................
......................



**4. కింది ప్రశ్నలకు పాఠం ఆధారంగా సమాధానాలు రాయండి.**

అ) ఎందుకు ఫలవృక్షాలను పెంచాలి?

ఆ) ముళ్ళమొక్కలను ఎందుకు పెంచగూడదు?

ఇ) వేగం పెరిగే కొద్దీ ఏమౌతుంది?

ఈ) ఎక్కడ సేద్యం చేశావని కవి అంటున్నాడు.

## III. స్వీయరచన



**కింది వాటికి సమాధానాలు రాయండి.**

అ) పాఠ్యభాగ సారాంశాన్ని సొంతమాటల్లో రాయండి.

ఆ) "జ్ఞానివి నీవు నీవేమైనా చేయగలవు" అని కవి ఎందుకన్నారు?

ఇ) లోకాంతరవాసులు నిన్ను కలిస్తే మీరు వారితో ఏం మాట్లాడుతారు?

ఈ) "నీ పరిశ్రమే నీ సౌభాగ్యం" అనే వాక్యం ద్వారా మీరు గ్రహించిందేమిటి?

ఉ) "నీ సుఖశాంతులకు నీవే కర్తవు" దీనిపై మీ అభిప్రాయం తెల్పండి.



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

## IV. పదజాలం



**1. కింది వాక్యాలలో గీతగీసిన పదాలకు సమానమయిన అర్థాలతో ఉన్న పదాలను పాఠం ఆధారంగా రాయండి.**

అ) భారతదేశం ప్రగతి పథంలో పయనిస్తూ ఉంది ____________

ఆ) మా పెరటిలో పెద్ద మామిడి వృక్షం ఉంది ____________

ఇ) పుష్పాలు సౌరభాలు వెదజల్లుతాయి ____________

**2. కింద ఉన్న ప్రకృతి – వికృతి పదాలను జత చేయండి. తిరిగి సరిగా ప్రకృతి – వికృతులను పట్టిక రూపంలో రాయండి.**

1) నెయ్యం — అ) పగ్గె ( )

2) దయ్యం — ఆ) ఆకసం ( )

3) ప్రజ్ఞ — ఇ) స్నేహం ( )

4) ఆకాశం — ఈ) దైవం ( )

**3. కింది పద్యం చదవండి. నీకు నచ్చిన పదాలను పట్టికలో రాసి, వాటితో వాక్యాలు రాయండి.**

అమ్మ ప్రేమనిచ్చు అమృతంపుభాషరా
తండ్రిమనసు వంటి ధన్యభాష
గురువు దీవనవలె గురియైన భాషరా
దేవగణము మెచ్చు తెలుగుభాష



| పదం | వాక్యం |
|---|---|
| అమ్మ | అమ్మ మొదటి గురువు |
| తండ్రి | |
| గురువు | |
| తెలుగుభాష | |

## V. సృజనాత్మకత



**గేయాన్ని ఆధారం చేసుకుని సూక్తులను, నినాదాలను తయారుచేయండి. వాటిని ప్రదర్శించండి. లేదా ఒక్కొక్కరు బడితోట గురించి ఒకమొక్క నాటమని తెలియజేయడానికి పోస్టరు తయారుచేయండి.**



https://amaravathiteacher.com

## VI. ప్రశంస



**"నీవేమైనా చేయగలవు" పాఠంలో మీ తెలివితేటలే మన అభివృద్ధికి మార్గమని తెలుసుకొన్నారు కదా! మీ తెలివితేటలతో మీరు ఏమేం చేయాలనుకుంటున్నారో రాయండి.**

## VII. భాషాంశాలు



సీత బడికి వెళ్ళింది.

సీత అన్నం తిని, బడికి వెళ్ళింది.

సీత అన్నం తిన్నది, కాని బడికి వెళ్ళలేదు.

ఇలా ఉన్న వాక్య భేదాల గురించి మీరు తెలుసుకున్నారు. అవేమిటంటే సామాన్య, సంశ్లిష్ట సంయుక్తవాక్యాలు. ఐతే ఈ వాక్యాలు ఇలా వేరువేరుగా కనబడటానికి కారణం ఆ వాక్యాల్లోని క్రియ. అంతే కదూ! క్రియనుబట్టే కాక అర్థాన్నిబట్టి వాక్యాల్లో తేడాలుగమనించవచ్చు. అలాంటి వాక్యభేదాలు చాలా ఉన్నాయి. వాటిలో కొన్నింటిని తెలుసుకుందాం!

**1. కింది వాక్యాల్ని చదివి అర్థంచేసుకోండి.**

అ) ఆహా! ఎంత బాగుందో!

ఆ) చేతులు కడుక్కో!

ఇ) చాలాసేపు టీ.వీ. చూడవద్దు.

ఈ) లోపలికి రావచ్చు.

ఉ) గోపాల్ చెట్టు ఎక్కగలడు.

చదివారు కదా! పై వాక్యాలు ఒక్కో భావాన్ని సూచిస్తున్నాయి. అదెలాగో చూద్దాం!

'ఆహా! ఎంత బాగుందో!' ఇది ఆశ్చర్యానికి సంబంధించిన అర్థాన్ని సూచిస్తుంది. కనుక ఈ వాక్యం ఆశ్చర్యార్థక వాక్యం.

ఇక రెండో వాక్యం. 'చేతులు కడుక్కో' ఇది 'విధిగా' చేయాలి అనే అర్థాన్ని సూచిస్తున్నది. చేయాల్సిన పనిని విధిగా చెయ్యాలి అనే అర్థాన్ని సూచించే వాక్యాన్ని విధ్యర్థక వాక్యం అంటాం.

ఇక మరో వాక్యం చూడండి.

'చాలా సేపు టీ.వీ. చూడొద్దు.'

ఈ వాక్యం టీ.వీ. చూడటం వద్దని చెబుతున్నది. టీ.వీ. చూడటాన్ని నిషేధిస్తున్నది కదూ! అంటే నిషేధార్థక వాక్యం.

ఒక పనిని చేయవద్దని నిషేధించే అర్థాన్ని సూచించే వాక్యం నిషేధార్థక వాక్యం.

ఇక నాలుగో వాక్యం 'లోపలికి రావచ్చు'.

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books



ఈ వాక్యం ఒక వ్యక్తికి అనుమతిని ఇస్తున్నట్లు సూచిస్తున్నదికదూ! అంటే అది అనుమత్యర్థక వాక్యం.

ఏదైనా ఒక పనిని చేయడానికి అనుమతినిచ్చే అర్థాన్ని సూచించే వాక్యం అనుమత్యర్థక వాక్యం.

ఇక చివరి వాక్యం "గోపాల్ చెట్టు ఎక్కగలడు".

ఈ వాక్యంలో గోపాల్ చెట్టు ఎక్కగలడు. అంటే గోపాల్‌కున్న చెట్టును ఎక్కే సామర్థ్యాన్ని సూచిస్తున్నది.

ఇది సామర్థ్యార్థక వాక్యం.

ఒక వ్యక్తికి గాని, వ్యవస్థకుగాని లేదా యంత్రానికిగాని ఉన్న సమర్థతను సూచించే అర్థం గల వాక్యాన్ని సామర్థ్యార్థక వాక్యం అంటాం.

**2. కింది వాక్యాలు వాటిలోని భావాన్ని అనుసరించి ఏ వాక్యాలు అవుతాయో గుర్తించి రాయండి.**



అ) సీత కలెక్టరైందా? ______________________

ఆ) మీరు తర్వాత కొట్టుకోవచ్చు. ______________________

ఇ) అక్క చెప్పేది విను. ______________________

ఈ) రసాభాస చేయకండి. ______________________

ఉ) సబిహ లెక్కలు బాగా చేసింది. ______________________

ఊ) నీవు ఇంటికి వెళ్ళవచ్చు. ______________________

ఇలాంటి మరిన్ని వాక్యాలు మీ పాఠ్యాంశాల్లో నుంచి రాయండి.



## ప్రాజెక్టు పని

**పరిమళాలను ఇచ్చే పూలను సేకరించండి, వాటితో అందంగా బొకే తయారుచేయండి. ప్రదర్శించండి.**



## నేనివి చేయగలనా..?



| | | |
|---|---|---|
| 1. | గేయాన్ని చదవగలను. భావాన్ని సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 2. | గేయాలలోని పదాలను సొంతవాక్యాలలో రాయగలను. | ఔను / కాదు |
| 3. | గేయాన్ని సొంత మాటల్లో రాయగలను. | ఔను / కాదు |
| 4. | గేయం ఆధారంగా సూక్తులు, నినాదాలు రాయగలను. | ఔను / కాదు |

*"ఇతరులకోసం నిరీక్షించడం అలవాటైతే నువ్వు వెనకబడిపోతావు."*



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

యూనిట్ II

# 6. విద్యార్థిగా నేను..

మూలం : మోహన్‌దాస్ కరమ్ చంద్ గాంధీ
తెలుగుసేత : వేమూరి రాధాకృష్ణ

## ఆలోచించండి-మాట్లాడండి



**ప్రశ్నలు:**

1. చిత్రంలో ఎవరున్నారు?
2. ఆయనను గౌరవంగా మనం ఏ పేర్లతో పిలుస్తాం?
3. అతడిని మహాత్ముడని ఎందుకు కీర్తిస్తాం?
4. "విద్యార్థి"గా ఉన్నప్పుడు వారు ఎలా ఉండి ఉంటారు?

**ఉద్దేశం:** మహాత్ముల జీవితాలు ఎల్లకాలం అందరికీ ఆదర్శం. మహాత్ముల అనుభవాలు సత్ప్రవర్తనకు, లక్ష్యసాధనకు ప్రేరణ కలిగిస్తాయి. కాబట్టి గాంధీ మహాత్ముడు విద్యార్థిగా పొందిన అనుభవాల ద్వారా విద్యార్థుల్లో ప్రేరణ కలిగించడమే ఈ పాఠం ఉద్దేశం.

ఈ పాఠం వేమూరి రాధాకృష్ణగారు అనువాదం చేసిన గాంధీమహాత్ముని "సత్యశోధన ఆత్మకథ" లోనిది.

**విద్యార్థులకు సూచనలు:**

1. పాఠం చిత్రంలోని వ్యక్తి ఏం మాట్లాడుతున్నాడో ఊహించి చెప్పండి.
2. పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాల కింద, వాక్యాల కింద గీతలు గీయండి.
3. అర్థంకాని పదాలను, వాక్యాలను గుర్తించి మీ మిత్రులతో చర్చించండి.
4. పాఠ్యపుస్తకం చివరన ఉన్న 'అర్థాల పట్టిక' చూసి తెలియని పదాల అర్థాలను తెలుసుకోండి.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

మేం ముగ్గురు సోదరులం ఒకే హైస్కూల్లో చేరి చదువుతున్నాం. మా పెద్దన్నయ్య పెద్ద తరగతిలో ఉన్నాడు. నాతోపాటు రెండోఅన్నయ్య నాపై తరగతిలో ఉన్నాడు. ఆయన బడి మానివేశాడు. మా అన్నవలె ఎంతమంది పిన్న వయస్సులో యీ విధంగా చదువు మానివేశారో ఆ భగవంతునికే ఎరుక.

నా చదువు మాత్రం ఆగిపోలేదు. హైస్కూల్లో నాకు మొద్దబ్బాయి అని పేరురాలేదు. ఉపాధ్యాయులకు నాయెడ




వాత్సల్యం మెండు. పిల్లవాడి నడతను గురించి, అతని చదువును గురించి ప్రతి సంవత్సరం స్కూలు నుండి ఒక సర్టిఫికెట్ తల్లిదండ్రులకు పంపుతూ ఉంటారు. వాళ్ళు ఎప్పుడూ నా నడతను గురించి కాని, నా చదువును గురించి కాని వ్యతిరేకంగా రాయలేదు. రెండో తరగతి తరవాత నేను బహుమతులు కూడా కొన్ని సంపాదించాను. అయిదవ, ఆరవ తరగతుల్లో నెలకు నాలుగు రూపాయలు, ఆ తరువాత పదిరూపాయల చొప్పున విద్యార్థి వేతనం కూడా పొందాను.

నాకు తెలిసినంతవరకు తెలివితేటల్ని గురించిన గర్వం నాకు ఉండేదికాదు. బహుమతులు లేక స్కాలర్‌షిప్పులు లభించినప్పుడు ఆశ్చర్యం కలిగేది. కాని నడతను గురించి మాత్రం జాగ్రత్తగా ఉండేవాణ్ణి. ఆచరణలో దోషం కనబడితే ఏడుపు వస్తూ ఉండేది. ఉపాధ్యాయులు నన్ను మందలించడం కాని, అట్టి పరిస్థితి ఏర్పడడం కాని నేను సహించలేకపోయేవాణ్ణి. నాకు బాగా జ్ఞాపకం. దొరాబ్జీ ఎదల్జీ గిమీ హెడ్‌మాష్టరు. ఆయన విద్యార్థులకు ఇష్టుడు. తాను నియమబద్ధంగా పనిచేస్తూ ఇతరులచేత పనిచేయించేవాడు. చదువు బాగా చెప్పేవాడు. పెద్ద తరగతి విద్యార్థులకు వ్యాయామం, క్రికెట్టు అనివార్యం చేశాడు. నాకు ఇవి ఇష్టంలేదు. నేను వాటిలో పాల్గొనేవాణ్ణి కాదు. నా అయిష్టం సరికాదని ఇప్పుడు నాకు అనిపిస్తుంది. ఆ రోజుల్లో చదువుకు, వ్యాయామానికి ఏమాత్రం సంబంధం లేదని నేను అనుకునేవాణ్ణి. విద్యార్జనతోబాటు అంటే మానసిక శిక్షణతోబాటు వ్యాయామం శారీరకశిక్షణ కూడా విద్యార్థికి అవసరమని తరవాత బోధపడింది. తెరపగాలిలో వాహ్యాళి ఎంతో ప్రయోజనకరమైదని చదివాను. ఆ సలహా నాకు నచ్చింది. దాంతో పెద్ద తరగతుల్లో చదువుకునేటప్పటి



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

నుంచి నాకు కాలినడకన వాహ్యాళికి వెళ్ళడం అలవాటైపోయింది. చివరివరకు ఈ అలవాటు నన్ను వదలలేదు. కాలినడకన తిరగడం కూడా మంచి వ్యాయామమే. అందువల్ల నా శరీరంలో కొంచెం బిగువు వచ్చింది. నా తండ్రికి సేవ చేయాలనే తలపు కూడా వ్యాయామంలో పాల్గొనకపోవడానికి మరో కారణం.

ఒక శనివారం నాడు స్కూలు ఉదయంపూట నడిపారు. సాయంకాలం మేఘాలు క్రమ్మాయి. అందువల్ల టైం ఎంత అయిందో తెలియలేదు. మేఘాలవల్ల మోసపోయాను. క్లాసుకు వెళ్ళాను. ఎవ్వరూ లేరు. రెండో రోజున గేమీ గారు హాజరు పట్టిని చూశారు. నేను పాల్గొనలేదని తేలింది. కారణం అడిగారు. నేను నిజం చెప్పాను. నేను చెప్పింది నిజం కాదని ఆయన భావించారు. నేను అబద్ధం చెప్పలేదని రుజువుచేయడం ఎలా? ఉపాయం ఏమీ కనబడలేదు. ఊరుకున్నాను. బాగా ఏడ్చాను. నిజం మాట్లాడేవారు, నిజాయితీగా వ్యవహరించేవారు ఏమరచి ఉండకూడదని గ్రహించాను. చదువుకునే రోజుల్లో అజాగ్రత్తగా ఉండడం అదే ప్రథమం. అదే అంతిమం కూడా.

మరో పొరపాటువల్ల కలిగిన ఫలితం నేను ఈనాటికీ అనుభవిస్తున్నాను. చదువుకునేటప్పుడు అందంగా రాయడం నేర్చుకోవలసిన అవసరం లేదనే తప్పు అభిప్రాయం నా బుర్రలో ఎలా దూరిందో తెలియదు; దూరిపోయింది. విదేశానికి బయలుదేరేంత వరకు ఆ అభిప్రాయం మారలేదు. కాని దక్షిణాఫ్రికాకు వెళ్ళిన తరువాత, అక్కడి వకీళ్ళు అక్కడి ప్రజలు ముత్యాల్లాంటి అందమైన అక్షరాలు రాస్తూ ఉంటే చూసి సిగ్గుపడ్డాను. వంకరటింకర అక్షరాలు అసంపూర్ణ విద్యకు చిహ్నంగా భావించాలనే భావం అప్పుడు నాకు కలిగింది. తరువాత నా అక్షరాల్ని అందంగా రాద్దామని ఎంతో ప్రయత్నించాను. కాని వ్యవహారం చేయిదాటిపోయింది. దస్తూరీ మార్చుకోలేకపోయాను. నన్ను చూసి ప్రతి బాలుడూ బాలికా జాగ్రత్తపడాలని కోరుతున్నాను. మంచిదస్తూరీ విద్యలో భాగమని అందరూ గుర్తించాలి. అక్షరాలు దిద్దించుటకు ముందు బాలురకు చిత్రలేఖనం నేర్పడం అవసరమని నాకు అనిపించింది. పూవులు, పిట్టలు మొదలుగా గల వాటిని పరిశీలించి చిత్రించినట్లే అక్షరాల్ని కూడా పరిశీలించి రాయడం అవసరం. వస్తువుల్ని చూసి గీయడం నేర్చుకున్న తరవాతే రాత నేర్పడం మంచిది. అప్పుడు అక్షరాలు అందంగా ఉంటాయి.

ఆనాటి మా బడిని గురించిన రెండు విషయాలు చెప్పవలసినవి ఉన్నాయి. నా(కు) ఒక సంవత్సర కాలం వ్యర్థమైపోయింది. దాన్ని సరిచేసేందుకు ఉపాధ్యాయుడు నన్ను పై క్లాసులో చేర్పించాడు. కష్టపడి చదివేవాళ్ళకు అట్టి అవకాశం లభిస్తూ ఉండేది. అందువల్ల నేను మూడో తరగతిలో ఆరునెలలు మాత్రమే ఉండి ఎండాకాలపు సెలవులకు పూర్వం జరిగే పరీక్షలు పూర్తి అయిన తరవాత నాలుగోతరగతిలో చేర్చబడ్డాను. నాలుగో తరగతి నుండి పాఠ్య విషయాలు ఎక్కువభాగం ఇంగ్లీషులో బోధించేవారు. నాకు నడి సముద్రంలో ఉన్నట్లు అనిపించేది. రేఖాగణితం నాకు కొత్త. ఇంగ్లీషులో రేఖాగణితం బోధించడంవల్ల నాపాలిట అది గుదిబండ అయింది. ఉపాధ్యాయుడు పాఠం బాగా చెప్పేవాడు. కాని ఏమీ బోధపడేది కాదు. పాఠాలు కష్టంగా ఉండడం వల్ల నా మనస్సు కలత చెంది తిరిగి మూడో తరగతిలోనే చేరదామని భావించాను. రెండేండ్ల చదువు ఒక సంవత్సరంలో పూర్తి చేయడం కష్టమనిపించింది. కాని నాకంటే కూడా నా ఉపాధ్యాయునికి ఇలా తిరిగి నేను మూడో తరగతిలో చేరడం అవమానమనిపించింది. నా చదువుమీద గల విశ్వాసంతో ఆయన నన్ను నాలుగో తరగతిలో చేర్పించాడు. ఇంత శ్రమపడిన తరవాత తిరిగి మూడో తరగతిలో నేను చేరడం సబబా? అందువల్ల నేను నాలుగో తరగతిలోనే ఉండిపోయాను. బాగా కష్టపడి చదవడం ప్రారంభించాను. యూక్లిడ్‌లో 13వ ప్రిపోజిషన్ వరకురాగా, అక్కడినుండి రేఖాగణితం సులభంగా బోధపడిపోయింది. తెలివితేటల్ని ఉపయోగించి సరళప్రయోగాలు చేస్తూ కృషిచేస్తే ఏ విషయమైనా తప్పక బోధపడుతుంది. అప్పటి నుండి నాకు రేఖాగణితం యెడ అభిరుచి పెరిగింది.



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

సంస్కృతం బాగా కష్టమనిపించింది. రేఖాగణితంలో బట్టీపట్టవలసిన అవసరం ఉండేదికాదు. కాని సంస్కృతం అంతా బట్టీపట్టడమే. అది చూసి సంస్కృత ఉపాధ్యాయుడు చాలా బాధపడ్డాడు. నన్ను పిలిచి "అబ్బాయి! నీవు ఎవరికొడుకువో ఆలోచించుకో. నీ ధార్మిక భాష సంస్కృతం. దాన్ని నీవు నేర్చుకోవా? సంస్కృతం రాకపోతే నా దగ్గరికి రావచ్చుకదా? శక్తి కొద్దీ పిల్లలకు సంస్కృతం నేర్పడం నా లక్ష్యం. ముందు ముందు సంస్కృతం తేలిక అవుతుంది. అధైర్యపడవద్దు" అని మంచిగా చెప్పాడు.

ఆయన పేరు కృష్ణశంకర పాండ్యా. ఇప్పుడు వారిని, వారు చెప్పిన పాఠాల్ని గుర్తుచేసుకుంటే నా హృదయం వారి ఉపకారాన్ని మర్చిపోలేక కృతజ్ఞతతో నిండిపోతుంది. ఆనాడు వారిదగ్గర ఆ కొద్దిపాటి సంస్కృతం నేర్చుకుని ఉండకపోతే ఆనందించలేకపోయేవాణ్ణి. నిజానికి నేను సంస్కృతం ఇంకా ఎక్కువ నేర్చుకోలేకపోయాననే బాధ ఇప్పుడు నాకు కలుగుతూ ఉంటుంది. ప్రతి బాలుడూ బాలికా సంస్కృతం చక్కగా నేర్చుకోడం అవసరమని తరవాత గ్రహించాను. నా అభిప్రాయం ప్రకారం ఒక భాషను శాస్త్రీయంగా అభ్యసిస్తే మిగతా భాషలు సులభతరం అవుతాయి.

**ప్రక్రియ – "ఆత్మకథ"**

తనను గురించి తాను రాసుకున్న కథ ఆత్మకథ. గొప్పవ్యక్తుల ఆత్మకథలు వారి కాలంలోని ప్రజల రాజకీయ, సాంఘిక, ఆర్థిక, ఆచార వ్యవహారాలను గురించి తెలుసుకోడానికి ఉపయోగపడతాయి.

## ఇవి చేయండి

### I. వినడం–మాట్లాడడం



1. చదువుకొనే రోజుల్లో గాంధీగారి ఆలోచనకు, ఇప్పటి మీ ఆలోచనకు పోలికలేమిటి? తేడాలేమిటి?
2. విద్యార్థిదశ నుండి గాంధీగారు దేనికి ముఖ్యమైన విలువనిచ్చారు?
3. గాంధీగారి విద్యార్థి అనుభవాలు చదవడం మీకు ఎలా అనిపించింది?
4. ఆనాటి పాఠశాలపరిస్థితులకు, ఈనాటి పరిస్థితులకు తేడాలు ఏమైనా ఉన్నాయా? ఉంటే అవి ఏమిటి?

### II. చదవడం, అవగాహన చేసుకోవడం



1. పాఠంలోని ఐదవ, ఏడవ పేరాలు చదివి, ఆ పేరాలకు తగిన 'పేర్లు' పెట్టండి.
2. కింది పేరాలలో ఖాళీలను సరైన పదాలతో పూరించండి.

దస్తూరీ విద్యలో ____________ అందరూ గుర్తించాలి. అక్షరాలు ముందు బాలురకు చిత్రలేఖనం ____________ అవసరమని నాకు అనిపించింది. ____________, పిట్టలు



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

మొదలయిన వాటిని ____________ చిత్రించినట్లే అక్షరాల్ని కూడా ____________ రాయడం అవసరం.



**3. కింది వాక్యాలలో గీతగీసిన పదం ఎవరిని సూచిస్తుందో గుర్తించి రాయండి.**

అ) నాకు మొద్దబ్బాయి అని పేరు రాలేదు.

______________________________

ఆ) నేను చెప్పింది నిజం కాదని ఆయన భావించారు.

______________________________

ఇ) సంస్కృతం రాకపోతే నా దగ్గరకు రావచ్చుకదా?.

______________________________

**4. పాఠం ఆధారంగా కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

అ) మంచి దస్తూరీ గురించి గాంధీగారి అభిప్రాయం ఏమిటి?

ఆ) తన ప్రవర్తనను గురించి గాంధీ తీసుకున్న జాగ్రత్త ఏమిటి?

ఇ) నాలుగో తరగతిలో గాంధీకి ఎదురైన ఇబ్బందులు ఏవి?

ఈ) సంస్కృత భాషను గురించి గాంధీ అభిప్రాయాలు ఏమిటి?

## III. స్వీయరచన



**1. కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాలలో సమాధానాలు రాయండి.**

అ) గాంధీగారి విద్యార్థి జీవితంలో మీకు నచ్చిన విషయాలు రాసి, అవి ఎందుకు నచ్చాయో రాయండి.

ఆ) "వంకర టింకర అక్షరాలు అసంపూర్ణ విద్యకు చిహ్నం" దీనిపై మీ అభిప్రాయం రాయండి.

**2. కింది ప్రశ్నలకు పదేసి వాక్యాలలో సమాధానాలు రాయండి.**



అ) వ్యాయామం విషయంలో గాంధీజీ పొరబడినట్లు మీరేదైనా విషయంలో పొరబడ్డారా? దాన్నెలా సరిచేసుకున్నారు?

ఆ) గాంధీజీ తన నడతను గురించి ఎంతో జాగ్రత్తగా ఉండేవారుకదా! మీరు ఏయే విషయాలలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకుంటారు?

ఇ) గాంధీ ఆత్మకథ చదివారు కదా! దీనిద్వారా మీరు ఏయే విషయాలు గ్రహించారో తెలపండి.



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

## IV. పదజాలం



1. కింది వాక్యాలలో గీతలు గీసిన వికృతి పదాలకు, పాఠంలో ఉన్న ప్రకృతి పదాలను గుర్తించి వాక్యంలో చేర్చి వాక్యాన్ని తిరిగి రాయండి.

అ) విద్దె లేనివాడు వింత పశువు.

______________________________

ఆ) నాశనమునకు ముందు గరువము నడుచును.

______________________________



2. ఈ పాఠంలో మీరు కొత్తగా తెలుసుకున్న పదాలు కొన్నింటిని రాసి, ఆ పదాల అర్థాలు రాయండి.

| పదం | | అర్థం |
|---|---|---|
| అ) ______________ | = | |
| ఆ) ______________ | = | |
| ఇ) ______________ | = | |
| ఈ) ______________ | = | |
| ఉ) ______________ | = | |

## V. సృజనాత్మకత



కింది వానిలో ఒకటి రాయండి.

అ) మీ అనుభవంలోని సంగతులను కొన్నింటిని "ఆత్మకథ" రూపంలో రాయండి.

ఆ) గాంధీ-సంస్కృత ఉపాధ్యాయుల మధ్య జరిగిన సంఘటనను "సంభాషణ" రూపంలో రాయండి.

## VI. ప్రశంస



గాంధీ ఆత్మకథ ద్వారా నీవు పొందిన స్ఫూర్తిని వివరిస్తూ, నీ స్నేహితుడు / స్నేహితురాలిని కూడా తప్పకుండా చదవమని ప్రోత్సహిస్తూ ఒక లేఖ రాయండి.



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

## VII. భాషాంశాలు



### 1. కింది వాటిని జటపరచండి.

| | | | | |
|---|---|---|---|---|
| అ) | షబానా పాడగలదు. | (    ) | ఎ) | విధ్యర్థక వాక్యం |
| ఆ) | నితిన్, బస్సు ఎక్కవద్దు. | (    ) | బి) | అనుమత్యర్థక వాక్యం |
| ఇ) | మామిడి పండ్లు తీసుకురావాలి. | (    ) | సి) | ఆశ్చర్యార్థక వాక్యం |
| ఈ) | నువ్వు కూర్చోవచ్చు! | (    ) | డి) | సామర్థ్యార్థక వాక్యం |
| ఉ) | రామాయణం ఎంత బాగుందో! | (    ) | ఇ) | నిషేదార్థక వాక్యం |

### 2. పురుషలు :

పురుషలు మూడు రకాలు.

అ) ప్రథమ పురుష – ఎక్కడో ఉన్నవారి గురించి తెలిపేది – అతడు, ఆమె, అది, ఇది, వీరు, వారు – వీటికి సంబంధించినది.

అతను డాక్టరు. ఆమె ఉపాధ్యాయిని. వారు ఇద్దరు ఆదర్శ దంపతులు అని అంటూ ఉంటారందరు.

పైనున్న వాక్యాలలోని అతను, ఆమె వారు అనే పదాలను గమనించండి. ఇవి నా గురించి, నీగురించి / మా గురించి, మీ గురించి కాకుండా వేరేవారి గురించి లేదా ఇతరుల గురించి తెలుపుతాయి. అలాంటి పదాలనే ప్రథమ పురుషపదాలు అంటారు.

ఆ) మధ్యమ పురుష – ఎదుట ఉన్నవారి గురించి తెలిపేది – నీవు – మీరు – వీటికి సంబంధించినది.

నీవు ఎక్కడ నుండి వచ్చావు?

మీరు ఎక్కడికి వెళ్ళుతున్నారు?

ఇందులో నువ్వు, మీరు అనే పదాలు దేన్ని గురించి తెలుపుతున్నాయో గమనించండి.

ఇలా ఎదుటి వారిని గురించే తెలిపేపదాలను మధ్యమ పురుషపదాలు అంటారు.

ఇ) ఉత్తమ పురుష – తనను గురించి తెలిపేది – నేను – మేము – మనం – వీటికి సంబంధించినది.

ఇలా తనను, తనవారిని గురించి తెలియజేసేవాటిని ఉత్తమ పురుషలు అంటారు.



ఈ) ఇలాంటివే మరికొన్ని వాక్యాలు రాయండి.

నేను మాకుటుంబం ఒక జాతరకు వెళ్ళాం.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

<u>మేం</u> అక్కడ ఒక నదిని చూశాం.

<u>మనం</u> అందరం కలిసి కాలుష్యాన్ని నివారించాలి.

ఇందులో నేను, మేము, మనము అనే పదాలు దేన్ని గురించి తెలియజేస్తున్నాయో గమనించండి.

**అ. కింది వాక్యాలలోని పురుషలు గుర్తించండి.**

అ) వారు ఆడుకొంటున్నారు.

ఆ) మీరు చదువుకొంటున్నారు.

ఇ) నేను రాస్తున్నాను.



## ప్రాజెక్టు పని

**మీ పాఠశాల గ్రంథాలయం నుండి వివిధ ఆత్మకథలు / జీవితచరిత్రలు సేకరించి, వాటిపేర్లు రచయితల పేర్లను పట్టికలో పొందుపరచండి.**



## నేనివి చేయగలనా..?



| | | |
|---|---|---|
| 1. | గాంధీగారి గురించి సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 2. | 'ఆత్మకథ'లను చదివి అర్థం చేసుకోగలను. పాఠం ఆధారంగా ఖాళీలను పూరించగలను. | ఔను / కాదు |
| 3. | ఆలోచించి సొంతమాటల్లో సమాధానాలు రాయగలను. | ఔను / కాదు |
| 4. | ఆత్మకథ రాయగలను. | ఔను / కాదు |

*"లక్ష్యాన్ని సాధించడం కోసం చేసే నిరంతర ప్రయత్నమే అభ్యాసం."*



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

యూనిట్ III

# 7. సూక్తిసుధ

## ఆలోచించండి-మాట్లాడండి




ప్రశ్నలు:

1. చిత్రంలో ఎవరెవరున్నారు?
2. ఉపాధ్యాయురాలు ఏం చెపుతుండవచ్చు? ఊహించండి.
3. మీకు తెలిసిన సూక్తులు చెప్పండి.
4. ఇలాంటి మరికొన్ని మంచి మాటలను పాఠం ద్వారా తెలుసుకుందాం!

**ఉద్దేశం:** విద్యార్థులలో నైతికవిలువలు పెంపొందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం ఈ పాఠం ఉద్దేశం.

ఈ పాఠంలో ఉండే అన్ని పద్యాలను కంఠస్థం చేయండి.

**విద్యార్థులకు సూచనలు:**

1. పాఠం చిత్రాలను చూడండి. పద్యభావాలను ఊహించండి.
2. పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాలకింద, వాక్యాలకింద గీతలు గీయండి.
3. అర్థంకాని పదాలను, వాక్యాలను గుర్తించి మీ మిత్రులతో చర్చించండి.
4. పాఠ్యపుస్తకం చివరన ఉన్న 'అర్థాల పట్టిక' చూసి తెలియని పదాల అర్థాలను తెలుసుకోండి.



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books



✻ కం॥ ఏరకుమీ కసుగాయలు
దూరకుమీ బంధుజనుల దోషము సుమ్మీ
పారకుమీ రణమందున
మీరకుమీ గురువులాజ్ఞ మేదిని సుమతీ!

*– బద్దెన*



✻ ఆ.వె. నిక్కమైన మంచి నీల మొక్కటి చాలు
తళుకు బెళుకు రాళ్ళు తట్టెడేల?
చదువ పద్యమరయ చాలదా ఒక్కటి
విశ్వదాభిరామ వినురవేమ!

*– వేమన*

✻ క॥ చేయకుము కాని కార్యము
పాయకుము మదిన్ శుభం బవని, భోజనమున్
చేయకుము రిపు గృహంబున
గూయకుమొరుమనసు నొచ్చుకూత కుమారా!

*– పక్కి అప్పలనరసయ్య*



✻ ఆ.వె. కష్టసాధ్యమైన కార్యమ్ము నెరవేర్ప
నైకమత్యమే మహాబలమ్ము
పావురములు వలను పైకెత్తుకొని పోవె
లలిత సుగుణజాల తెలుగు బాల!

*– కరుణశ్రీ*

✻ క॥ ఆపదలకోర్చి సంపద
నా పయి భోగింపు మనెడి హర్షోక్తుల నీ
లోపలఁ దలంచుచు లాంతరు
దీపము చందమున వెలుగ దివురు కుమారీ!

*– పక్కి అప్పలనరసయ్య*



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

❋ శా॥ జాతుల్సెప్పుట, సేవజేయుట, మృషల్ సంధించుట న్నా యప
ఖ్యాతిం పొందుట, కొండెగాడవుట, హింసారంభకుండౌట, మి
థ్యా తాత్పర్యములాడు టన్నియు పరద్రవ్యంబు నాశించి యా
శ్రీ తానెన్ని యుగంబు లుండగలదో శ్రీకాళహస్తీశ్వరా!

– ధూర్జటి

**కవుల పరిచయాలు:**

| | కవి | కాలం | రచనలు |
|---|---|---|---|
| 1. | బద్దెన | 13వ శతాబ్దం | సుమతీశతకం |
| 2. | పక్కి అప్పల నరసయ్య | 16వ శతాబ్దం | కుమార, కుమారీ శతకాలు |
| 3. | ధూర్జటి | 16వ శతాబ్దం | 1. శ్రీకాళహస్తీశ్వర శతకం<br>2. శ్రీకాళహస్తీశ్వర మాహాత్మ్యం |
| 4. | వేమన | 17వ శతాబ్దం | వేమన శతకం |
| 5. | కరుణశ్రీ (జంధ్యాల పాపయ్య శాస్త్రి) | 1912–1992 | తెలుగుబాల శతకం, ఉదయశ్రీ, కరుణశ్రీ, విజయశ్రీ |

**భావములు**

1. లేత కాయలను కోయగూడదు. చుట్టాలను నిందించగూడదు. యుద్ధంలో పిరికివాడిలా వెన్ను చూపి పారిపోగూడదు. గురువుల ఆజ్ఞను అతిక్రమించగూడదు.
2. తళతళ మెరిసే తట్టెడు రాళ్ళకన్నా శ్రేష్ఠమైన నీలమణి ఒక్కటి చాలు. అలాగే మంచి నీతిబోధచేసే పద్యం ఒకటి చాలు.
3. చెడ్డపనులు చేయవద్దు. మంచి పనులను విడవవద్దు. శత్రువుల ఇంటిలో భోజనం చేయవద్దు. ఇతరుల మనసుకు బాధ కలిగేటట్లు మాట్లాడవద్దు.
4. సుకుమారమైన, చక్కటి గుణాలున్న తెలుగు బాలా! చాలా కష్టమైన పని చేయాలంటే ఎంతో బలం కావాలి. ఐకమత్యంగా ఉంటే అలాంటి బలాన్ని పొందవచ్చు. పావురాలన్నీ కలిసి వేటగాడు పన్నిన వలనే పైకి ఎత్తుకొనిపోయాయి కదా!
5. “కష్టాలను ఎదుర్కొని ఆ తర్వాత సుఖపడాలి” అనే పెద్దల మాటలను గుర్తుచేసుకో! లాంతరు లోపల నిశ్చలంగా ఉన్న దీపంలా స్థిరంగా ఉండడానికి ప్రయత్నించు.
6. ఓ శ్రీకాళహస్తీశ్వరా! మానవులు ఇతరుల ధనాన్ని ఆశించి వంశపు గొప్పతనాన్ని చెప్పుకోవడం, సేవలు చేయడం, అబద్ధాలాడడం, అన్యాయాలకు పూనుకోవడం, చాడీలు చెప్పడం, ఇతరులను హింసించడం ఉన్నది లేనట్లు నమ్మబలకడం చేస్తున్నారు. ఇట్లా సంపాదించిన ధనం అతని దగ్గర ఎన్ని యుగాలపాటు ఉంటుంది? (ఉండదని తాత్పర్యం).



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

## ఇవి చేయండి

### I. వినడం-మాట్లాడడం



1. పాఠంలోని పద్యాలు వేటిని బోధిస్తున్నాయి?
2. పాఠంలో నీకు ఏ పద్యాలు నచ్చాయి? ఎందుకు?
3. పాఠంలోని పద్యాలను భావయుక్తంగా చెప్పండి. రాగయుక్తంగా పాడండి.
4. ఈ పాఠంలోని పద్యాల్లో ఏయే విషయాలను ప్రస్తావించారు?

### II. చదవడం, అవగాహన చేసుకోవడం



1. కింది భావాలను తెలిపే పద్యపాదాలు పాఠంలో గుర్తించి రాయండి.

అ) గురువుల ఆజ్ఞను అతిక్రమించవద్దు.

______________________________

ఆ) పావురాలన్నీ కలిసి వలను ఎత్తుకొనిపోయాయి.

______________________________

ఇ) లాంతరులోని దీపంలా చలించకుండా ఉండాలి.

______________________________

ఈ) సంపాదించిన ధనం ఎన్నియుగాలు ఉంటుంది?

______________________________



2. కింది పద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

అన్ని దానములను నన్నదానమె గొప్ప
కన్నతల్లి కంటె ఘనము లేదు
ఎన్న గురుని కన్న నెక్కుడు లేదయా
విశ్వదాభిరామ వినురవేమ!



ప్రశ్నలు:

అ) అన్ని దానాల కన్నా గొప్ప దానం ఏది?

______________________________

ఆ) ఈ భూమి మీద ప్రతి వ్యక్తీ, ఎవరిని గొప్పగా భావిస్తాడు?

______________________________



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

ఇ) గురువు ఎందుకు గొప్పవాడు?

______________________________

ఈ) ఈ పద్యాన్ని రాసినవారు ఎవరు?

______________________________

**3. పాఠం ఆధారంగా జవాబులు రాయండి.**

అ) ఎవరి ఆజ్ఞను మీరగూడదు?

ఆ) ఐకమత్యంవల్ల పావురాలు ఏం చేశాయి?



ఇ) చదివితే ఎటువంటి పద్యాన్ని చదవాలి?

ఈ) జీవితంలో వేటికి తట్టుకొని నిలబడాలి?

ఉ) జనులు తమగొప్పలు చెప్పుకోవడం దేనికోసమని కవి చెప్పాడు?

## III. స్వీయరచన



**కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

అ) గురువుల ఆజ్ఞను ఎందుకు అతిక్రమించగూడదు?

ఆ) ఇతరుల మనసు నొప్పించేటట్లుగా మాట్లాడవద్దు అని ఉంది కదా! ఇతరుల పట్ల మీరెలా ప్రవర్తిస్తారు?

ఇ) ఐకమత్యంతో సాధించగలిగే పనులు ఏవి?

ఈ) కాని కార్యాలు అంటే ఏమిటి? అవి ఎందుకు చేయగూడదు.

ఉ) ఏ పనిలోనైనా విజయం సాధించాలంటే ఏం చేయాలి?

## IV. పదజాలం



**కింది పదాలు ఉపయోగిస్తూ వాక్యాలను రాయండి. అవే పదాలకు పర్యాయపదాలు రాయండి.**

**ఉదా:- భూమి, కార్యం    ధరిత్రి, ధరణి    పని, క్రియ**

భూమిని కాపాడుకోవడం మన తక్షణ కార్యం.

అ) వంశం, అపకీర్తి = ______________ ______________

ఆ) ఆరంభం, నిక్కం = ______________ ______________



https://amaravathiteacher.com

ఇ) జగతి, యుద్ధం = ______________ ______________

ఈ) సుగుణములు, శత్రువు = ______________ ______________

ఉ) తప్పు, ఇల్లు = ______________ ______________

## V. సృజనాత్మకత



### కింది వాటిలో ఒకదాన్ని చేయండి.

అ) 'ఐకమత్యమే మహాబలం' అనే సూక్తికి సరిపోయే ఒక కథను సొంతంగా రాయండి.

ఆ) పద్యభావాలకు సరిపోయే కొన్ని నీతివాక్యాలు తయారుచేయండి.

## VI. ప్రశంస



### కిందివాటిలో ఒకదాన్ని చేయండి.

అ) పాఠంలోని నీతిని గ్రహించారుకదా! అలాగే ఇతర భాషలైన ఆంగ్లము, హిందీ, ఉర్దూ మొ॥ భాషలలో ఉన్న నీతివాక్యాలను సేకరించి రాయండి.

ఆ) మీ తరగతిలో పద్యాలు బాగా పాడేవారిని ప్రశంసిస్తూ కొన్ని వాక్యాలు చెప్పండి.

## VII. భాషాంశాలు



### 1. కింద గీతగీసిన ప్రత్యయాలు ఏ విభక్తులో గుర్తించండి.

ఉదా ॥ రాముడు అడవికి వెళ్ళాడు. – ప్రథమా విభక్తి



అ) విద్యను అర్థించేవాడు విద్యార్థి.

ఆ) రవి జ్వరంతో బాధపడుతున్నాడు.

ఇ) సీత కోసం అన్వేషణ జరిగింది.

ఈ) కమల కంటె విమల తెలివైనది.

ఉ) రాజు యొక్క ఆజ్ఞ.

ఊ) దేశము నందు భక్తి.

### 2. కింది వాక్యాన్ని గమనించండి.

'నా చిన్నప్పుడు పరుగులు తీసిన రోజులు గుర్తుకువచ్చాయి'.



https://amaravathiteacher.com

పై వాక్యంలో 'చిన్నప్పుడు' అనే పదం 'చిన్న+ అప్పుడు' అనే రెండు పదాల కలయిక వల్ల ఏర్పడింది. దీన్నే సంధిపదం అంటారు.

ఉచ్చారణ సౌలభ్యంకోసం రెండు పదాలను వెంటవెంటనే కలిపి మాట్లాడవలసి, రాయవలసి వచ్చినప్పుడు సంధిపదం ఏర్పడుతుంది.

రెండు తెలుగు పదాల మధ్య జరిగే సంధులను 'తెలుగు సంధులు' అంటారు.

వ్యాకరణ పరిభాషలో రెండు స్వరాల (అచ్చుల) కలయికను 'సంధి' అనీ, ఆ రెండు స్వరాల మధ్య జరిగే మార్పును 'సంధికార్యం' అని అంటారు. మొదటిపదం చివరి అక్షరంలోని స్వరాన్ని 'పూర్వస్వరం' అని, రెండో పదం మొదటి అక్షరంలోని స్వరాన్ని 'పరస్వరం' అనీ అంటారు..

ఉదా ॥ రామ + అయ్య 'మ' లోని 'అ' (పూర్వస్వరం) + అయ్యలోని 'అ' (పరస్వరం)

కింది పదాలను విడదీయండి.

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ఉదా: మేనల్లుడు | = | మేన | + | అల్లుడు | = | (న్ +) అ | + | అ | = | అ |
| అ) ఒకప్పుడు | = | ..... | + | ....... | = | ....... | + | ... | = | .... |
| ఆ) వచ్చినందుకు | = | ..... | + | ....... | = | ....... | + | ... | = | .... |
| ఉదా: రాకుంటే | = | రాక | + | ఉంటే | = | (క్ +) అ | + | ఉ | = | ఉ |
| ఇ) చెప్పకున్న | = | ..... | + | ....... | = | ....... | + | ... | = | .... |
| ఈ) చేయకుంటే | = | ..... | + | ....... | = | ....... | + | ... | = | .... |
| ఉదా: లేకేమి | = | లేక | + | ఏమి | = | (క్ +) అ | + | ఏ | = | ఏ |
| ఉ) జరగకేమి | = | ..... | + | ....... | = | ....... | + | ... | = | .... |
| ఊ) పోవుటెట్లు | = | ..... | + | ....... | = | ....... | + | ... | = | .... |

పై పదాలలో పూర్వస్వరం 'అ' పరస్వరంతో కలిసినప్పుడు 'అ' లోపించింది. పరస్వరం రూపం కనిపిస్తుంది. దీన్ని **'అత్వసంధి'** అంటారు. హ్రస్వ (పొట్టి) 'అ' అనే అక్షరానికి 'అచ్చు' పరమైనపుడు అత్వసంధి ఏర్పడుతుంది.

కింది పదాలను కలిపి రాయండి. అత్వసంధి ఏర్పడ్డ విధానాన్ని గమనించండి.

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ఉదా: చాలిన | + | అంత | = | (న్ +) అ | + | అ | = | అ – చాలినంత |
| అ) ఉన్న | + | అప్పుడు | = | | | | | |
| ఆ) లేక | + | ఉంటే | = | | | | | |
| ఇ) అందక | + | ఉంటే | = | | | | | |
| ఈ) ఉండుట | + | ఎట్లు | = | | | | | |

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

## ప్రాజెక్టు పని

1. పద్యభావాలకు సరిపోయే జాతీయాలను / సామెతలను సేకరించి ప్రదర్శించండి.

## నేనివి చేయగలనా..?

| | | |
|---|---|---|
| 1. | పద్యభావాల గురించి సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 2. | పద్యాలను చదివి, భావాలు గ్రహించగలను. | ఔను / కాదు |
| 3. | పద్యభావాలను సొంతమాటల్లో రాయగలను. | ఔను / కాదు |
| 4. | పద్యభావాల ఆధారంగా నీతి వాక్యాలు రాయగలను. | ఔను / కాదు |

*"కష్టాలకు తట్టుకొని నిలబడగలిగినవారే
గౌరవం పొందుతారు."*





https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

యూనిట్ III

# 8. ఎవరతను?

## చదవండి-ఆలోచించండి-మాట్లాడండి

ఎగురవే వినువీథి - ఎగురవే జండా
శాంతి దూతగ నేడు - జాతీయ జండా
యుగ యుగంబుల జగతి నెగురవే జండా
సౌఖ్య ప్రదాతగా స్వాతంత్ర్య జండా॥

భారతీయుల మహా పోరాట ఫలితమా
వీరయోధుల రక్తధారలకు చిహ్నమా
శాంతి మాత అశోక ధర్మ చక్రము దాల్చి
శాంతినిల స్థాపించ నరుదెంచితివి నీవు॥



ప్రశ్నలు:

1. పై చిత్రం చూస్తే నీకేమనిపిస్తున్నది?
2. పై గేయం దేన్ని తెలియజేస్తున్నది?
3. జండాను దేనికి చిహ్నమని కవి చెప్పాడు?
4. స్వాతంత్ర్యం కోసం పోరాడిన వాళ్ళ గురించి చెప్పండి.

**ఉద్దేశం:** "సర్దార్" బిరుదాంకితుడైన వల్లభభాయి పటేల్ జీవితంలో చూపిన ధైర్యసాహసాలను పరిచయం చేయడమే ఈ పాఠం ఉద్దేశం.

**విద్యార్థులకు సూచనలు:**

1. పాఠం చిత్రంలోని వ్యక్తి ప్రజలనుద్దేశించి ఏం మాట్లాడుతున్నాడో ఊహించి చెప్పండి.
1. పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాల కింద, వాక్యాల కింద గీతలు గీయండి.
2. అర్థంకాని పదాలను, వాక్యాలను గుర్తించి మీ మిత్రులతో చర్చించండి.
3. పాఠ్యపుస్తకం చివరన ఉన్న 'అర్థాల పట్టిక' చూసి తెలియని పదాల అర్థాలను తెలుసుకోండి.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ
https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

అది చలికాలం కాదు. కాని కమ్మరి చేతులు వణుకుతున్నాయి. 'చూస్తూ చూస్తూ ఎలా కాల్చేది? మనసొప్పటం లేదు. పోనీ కళ్ళు మూసుకొని కాల్చేస్తే అమ్మో! ఇంకేమైనా ఉందా? ఏదైనా పొరపాటు జరిగితే? ఇలా ఆలోచిస్తూ కమ్మరి వెనుకడుగు వేస్తున్నాడు.



కమ్మరి ఆందోళనను చూస్తున్న బాలుడు చకచకా రెండడుగులు ముందుకు వేసి కమ్మరి చేతిలోని ఎర్రగా కాలిన ఇనుపచువ్వను చేతిలోకి తీసుకున్నాడు. ఆలస్యం చేయకుండా తన కంటికిపైన ఉన్న గడ్డపై (కణితిపై) పెట్టుకున్నాడు. అంతే అక్కడున్న వారంతా పిల్లవాడు చేసిన పనికి బిగుసుకపోయారు.

కడ్డీని పక్కన పడేసి నాన్నా! ఇక నా గడ్డ తగ్గిపోయినట్టే కదా! అని తండ్రిని అడిగాడు బాలుడు. ఆశ్చర్యం నుంచి తేరుకున్న తండ్రి 'ఓ! ఇక నీకే సమస్యాలేదు' అంటూ బాలుణ్ణి దగ్గరికి తీసుకుని ముద్దాడాడు.

ఇదంతా ఎందుకంటే, ఆనాటి కాలంలో గడ్డలను తగ్గించాలంటే ఇప్పటిలా సరయిన వైద్య సదుపాయాలు ఉండేవికావు. ఎర్రగా కాలిన ఇనపచువ్వతో కాల్చడమే దానికి మార్గం.

ఇంతటి ధైర్యం చూపిన ఆ సాహసబాలుడే తరువాత పేరుపొందిన స్వాతంత్ర్య సమరయోధుడయ్యాడు. ఆంగ్లేయులను ముప్పుతిప్పలు పెట్టాడు. స్వాతంత్ర్యం వచ్చాక మొట్టమొదటి హోమ్ శాఖామంత్రి అయ్యాడు. గాంధీ, నెహ్రూల తరవాత అంతటి గౌరవాన్ని సంపాదించాడు.

చిన్నప్పుడు పొలంపనుల్లో తండ్రికి సహాయం చేస్తూ, బడికి వెళ్ళి పాఠాలు చదువుకునేవాడు. న్యాయవాది కావాలని కలలు కనేవాడు. అందుకోసం పట్టుదలతో కృషిచేసి ఇంగ్లాండుకెళ్ళి ఆ కోర్సు చదివి వచ్చాడు. న్యాయవాది ఉద్యోగం



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

సంపాదించి నైపుణ్యంగల న్యాయవాదిగా పేరు తెచ్చుకున్నాడు. సంపాదనలో ఎక్కువగా దానధర్మాలకే ఖర్చు చేసేవాడు. కష్టాల్లో ఉన్నవాళ్ళ మీద జాలి చూపేవాడు. తన కోసం ఇతరులను బాధపెట్టేవాడు కాదు.

ఒకసారి ఏం జరిగిందంటే, ఆ న్యాయవాది, కోర్టులో ఓ కేసును వాదిస్తూ ఉన్నాడు. మీకు ఏదో టెలిగ్రామ్ వచ్చింది, అంటూ ఒకతను ఏదో పత్రం తెచ్చి ఇచ్చాడు. ఆయన దాన్ని చదువుకొని మడిచి కోటు జేబులో పెట్టుకున్నాడు. కోర్టులో వాదప్రతివాదాలు పూర్తి అయ్యాక విరామసమయంలో, ఏమిటండీ! మీకేదో టెలిగ్రామ్ వచ్చినట్లుందే! ఏమిటి సంగతి అని అడిగారు స్నేహితులు. ఆస్పత్రిలో ఉన్న నా భార్య చనిపోయింది అని గుండెల్లో దాచుకున్న విషాదాన్ని బయటపెట్టాడు. తన కష్టం వల్ల ఇతరులకు నష్టం కలగకూడదన్నది ఆయన భావన.

ఇంతకీ ఇంతటి సాహసచరిత్ర గల ధైర్యశాలి ఎవరో తెలుసా? భారతదేశపు ఉక్కుమనిషి (ఐరన్ మాన్ ఆఫ్ ఇండియా) అని పిలుస్తూంటాం ఆయన్ను.

ఆయనే సర్దార్ వల్లభ భాయి పటేల్. మనం గర్వించదగిన దేశనాయకుల్లో ఆయన ఒకరు.

1921 సంవత్సరం సహాయ నిరాకరణోద్యమం జరుగుతున్న కాలం. ప్రతీ రాష్ట్రానికి ఒక నాయకుడు – ప్రజలను చైతన్యపరచడానికి పూనుకున్నాడు. గుజరాత్ రాష్ట్ర బాధ్యత పటేలు తీసుకున్నాడు. ఇతడు ఏపని చేసినా తదేక దీక్షతో చేసేవాడు. అందుకే తన న్యాయవాద వృత్తిని వదులుకొని, రాత్రనక పగలనక శరీరకష్టాన్ని లెక్కచేయక పల్లె పల్లెకూ తిరిగాడు. స్వతంత్రదేశపు సౌఖ్యాలను అందరికీ బోధించాడు. విద్యాధికులలో పరసంస్కృతి వ్యామోహాలు పలచబారేటట్లు చేశాడు. స్వదేశీయ వస్తువులపట్ల అభిలాష పెంపొందించాడు. విదేశవస్తువులు వాడకం మానిపించాడు. ప్రజలలో పరస్పర సోదర భావం పెంపొందింపజేశాడు. బ్రిటీషువారికి ఇతడు కొరకరాని కొయ్యగా మారాడు. జాతీయ పతాకం చేతపట్టి, ఖద్దరు టోపీ పెట్టుకొని జనం వీధులలో తిరిగేటట్లుగా అందరికీ ప్రేరణ కలిగించాడు. "వందేమాతరం, పటేలుకు జై' అన్న నినాదాలు మిన్నంటాయి.

నాగపూరులో సత్యాగ్రహం జరుగుతున్నప్పుడు పటేలు గుజరాత్ రాష్ట్రం నుంచి స్వచ్ఛంద సేవకులను లెక్కకు మీరి పంపేవాడు. అక్కడి మహానాయకులను ప్రభుత్వం బంధించింది. "బోర్సద్" నగరంలోని ప్రజలమీద ప్రభుత్వం రెండు లక్షల సమిష్టి అపరాధాన్ని విధించగా పటేలు అందులోని యదార్థాన్ని విచారించి ప్రజలు నిరపరాధులని తెలుసుకొన్నాడు. "మనం తప్పుచేయనప్పుడు భయపడవలసిన పనిలేదు. అపరాధరుసుము చెల్లించనవసరం లేదు," అని హెచ్చరించాడు. ఎంత తలకిందులైన ఒక్కరి నుంచీ ఒక్క పైసా కూడా ప్రభుత్వం వసూలు చేయలేకపోయింది.

1928వ సంవత్సరంలో బార్డోలీ మండలానికి కరువు వచ్చింది. రైతులందరు తమకు తిండిగింజలు, పశువులకు గడ్డి లేక అలమటించారు. సర్కారుకు చెల్లించవలసిన భూమిశిస్తు మాఫీ చేయమన్నారు. లేదా ఆపుచేయండని విన్నపాలుచేశారు. బ్రిటీషువారు ఆ మాటలు పట్టించుకోకపోగా నూటికి ఇరవై రెండు వంతులు ఎక్కువ చేశారు. పటేలు నాయకత్వంలో రైతులందరూ సమావేశమయ్యారు. సత్యాగ్రహానికి సిద్ధంకమ్మని పటేలు పిలుపునిచ్చాడు. ప్రభుత్వంవారు ఒక మెట్టు దిగక తప్పలేదు. పెంచిన పన్నులు తీసివేశారు. జప్తుచేసిన సొత్తులను వాపసు చేశారు. శిక్షించినవారిని విడిచిపెట్టారు. సత్యాగ్రహ సమరంలో సంపూర్ణ విజయాన్ని సాధించినందుకు పటేలును ప్రజలు సర్దార్ బిరుదమిచ్చి గౌరవించారు.

స్వాతంత్ర్యం సిద్ధించిన తరవాత పటేలును ఉపప్రధానిగా ఎంపికచేయడం జరిగింది. దేశంలో శాంతిభద్రతలు శాశ్వతంగా నెలకొలపటం మీద ఆయన దృష్టిపెట్టారు. దేశవిభజన ఫలితంగా మతకల్లోలాలు చెలరేగాయి. వాటితో రక్తపాతం కూడా జరిగింది. వాటిని అణచటంలో పటేలు అసమానమయిన దక్షత చూపించాడు. పాకిస్తాన్‌నుంచి శరణార్థులు విరివిగా మనదేశానికి వస్తున్నారు. వల్లభభాయి పటేలు వారందరికీ నివాసాలు కల్పించాడు.



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

బ్రిటీషువాళ్ళు పన్నుల వసూళ్ళకు అనుకూలంగా, తమకు సాయంచేసిన బలవంతులైన రాజులను, నవాబులను సంస్థానాధీశులుగా నియమించారు. ఇటువంటివి 566 సంస్థానాలున్నాయి. బ్రిటీషువాళ్ళు మన దేశాన్ని విడిచి వెళ్తూ కొన్ని అపోహలనూ అపభ్రమలనూ కల్పించారు. పటేలు అవన్నీ రూపుమాపి భారతదేశంలో ఆ సంస్థానాలు మిళితమయ్యేటట్లు చేశారు. హైదరాబాదు సంస్థానం భారతదేశంలో కలవడానికి నిజాం అంగీకరించలేదు. శాంతిభద్రతలు సన్నగిల్లాయి. కాశీం రజ్వీ ప్రభృతుల చెప్పుడు మాటలు విని నిజాం ప్రభువు తన మంకుపట్టు వదలలేదు. భారతదేశానికి గుండెకాయ వంటి చోట ఇలాంటి పరిస్థితి పటేలుకు సహించరానిదయింది. ఈ పరిస్థితిని దండనీతితోనే అణచాలని తలచాడు. 1948 సెప్టెంబరు 13వ తేదీన భారతసైన్యం నలుమూలల నుంచి ఒక్కసారిగా వచ్చి హైదరాబాదు సంస్థానంలోకి ప్రవేశించింది. దీన్నే పోలీసుచర్య అంటారు. హైదరాబదు రాజ్యం భారత ప్రభుత్వ అధీనంలోకి వచ్చింది.

నిజాం తన అధికారాన్ని వదులుకోక తప్పలేదు. తన సంస్థానాన్ని అఖండభారతంలో కలపడానికి అంగీకరించాడు. అల్లర్లు సద్దుమణిగాయి శాంతిభద్రతలు నెలకొన్నాయి. ఇంత సులభంగా ఈ కార్యం సాధించడం సర్దార్ పటేలు ప్రజ్ఞా విశేషంవల్లనే.

శక్తినంతా మాతృదేశసేవకు ధారపోసిన పటేలు, గుండెజబ్బు వల్ల 1950 సం॥ డిసెంబరు 15వ తేదీన మనలను దుఃఖసాగరంలో ముంచి స్వర్గస్థులయ్యారు. చైనాదాడి, పాకిస్థాన్ విజృంభణల సందర్భాల్లో పటేలు జీవించి ఉంటే ఎంత బాగుండి ఉండేది అని భారతదేశంలో ఆబాలగోపాలం అనుకొన్నారు. దీన్ని బట్టి ఆయన ధైర్యసాహసాలను మనం అర్థం చేసుకోవచ్చు. తన సర్వస్వాన్ని దేశమాతసేవకు అంకితం చేసిన పటేలు ధన్యుడు, మనకు ఆదర్శ పురుషుడు.

## ఇవి చేయండి

### I. వినడం-మాట్లాడడం



1. 'ఎవరతను?' అని పాఠం శీర్షిక చూడగానే మీకేమనిపించింది? ఈ పాఠం ఎవరి గురించి ఉంటుందని మీరూహించారు?
2. పటేలు సాహసాలు వింటే మీకేమనిపించింది?
3. పటేలు ధైర్యం ప్రదర్శించిన సన్నివేశాల్ని మీ సొంతమాటల్లో చెప్పండి.

### II. చదవడం, అవగాహన చేసుకోవడం



1. ఈ కింది వాక్యాలు పాఠంలో ఎక్కడున్నాయో గుర్తించండి. కింద గీత గీయండి.

అ) వైద్య సదుపాయాలు ఉండేవి కావు.

ఆ) విషాదాన్ని బయటపెట్టాడు.

ఇ) అసమాన దక్షత చూపించాడు.

ఈ) ఆబాలగోపాలం అనుకున్నారు.

ఉ) భారతదేశానికి గుండెకాయ.



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

### 2. కింది వాక్యానికి సమానార్థాన్నిచ్చే సరైన వాక్యాన్ని గుర్తించండి.

**1) పటేలు ధైర్యసాహసాలు గల వ్యక్తి.** (      )

అ) పటేలు ధైర్యం ప్రదర్శిస్తాడు.

ఆ) పటేలు ఎదిరించి ధైర్యసాహసాలు ప్రదర్శిస్తాడు.

ఇ) పటేలుకు స్వతహాగా ధైర్యసాహసాలు ఉన్నాయి.

ఈ) పటేలుకు ధైర్యసాహసాలు ఎక్కువ.

### 3. కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

అ) పటేలు చిన్ననాటి కలలు ఏవి?

ఆ) పటేలు గుండెల్లో దాచుకున్న ఏ విషయం బయటపెట్టాడు?

ఇ) పటేలు ఎవరికి నివాసాలు కల్పించాడు? ఎందుకు?

ఈ) నిజాం ప్రభువుకు చెడుమాటలు చెప్పిందెవరు? దాని ఫలితమేమిటి?

ఉ) పటేలుకు సర్దార్ బిరుదు ఎందుకు వచ్చింది?

## III. స్వీయరచన



### 1. కింది ప్రశ్నలకు ఐదు వాక్యాలలో సమాధానాలు రాయండి.

అ) ధైర్యసాహసాలు ఉండడంవల్ల లాభమేమిటి?

ఆ) దేశంలో శాంతిభద్రతలు నెలకొల్పడానికి పటేలు ఏం చేశాడు?

ఇ) పటేలును ప్రజలు ఎలా గౌరవించారు?

### 2. కింది ప్రశ్నలకు పది వాక్యాలలో సమాధానాలు రాయండి.

అ) పటేలు గురించి సొంతమాటల్లో రాయండి.

ఆ) బార్డోలి సత్యాగ్రహానికి పటేలు ఏవిధంగా పిలుపునిచ్చాడు?

ఇ) పటేలు ఆంగ్లేయులను ఏవిధంగా ముప్పుతిప్పలు పెట్టాడు?

## IV. పదజాలం



### 1. కింది వాక్యాలలో గీతగీసిన పదాలకు అదే అర్థం వచ్చే పదాలను బ్రాకెట్లలో రాయండి.

అ) వందేమాతరం అంటే <u>తనువు</u> పులకిస్తుంది. (      )

i) శరీరం   ii) తల   iii) చెట్టు   v) ఆకాశం



https://amaravathiteacher.com

ఆ) పటేలు ప్రజ్ఞకు అందరూ ఆశ్చర్యపోయేవారు. (        )

i) అజ్ఞానం ii) తెలివి iii) ధైర్యం v) సాహసం

ఇ) భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. (        )

i) ఆకాంక్ష ii) స్వేచ్ఛ iii) కానుక v) బంధం

ఈ) ఈ దేశాన్ని ఎంతో మంది ప్రభువులు పాలించారు. (        )

i) దేవుడు ii) రాజు iii) మంత్రి v) రాక్షసుడు



2. కింద గీతగీసిన పదాలకు అర్థాలు రాయండి. ఈ పదాలతో సొంతవాక్యాలు రాయండి.

అ) రాబిన్ ఇప్పుడే తేరుకున్నాడు.

______________________

ఆ) కలలుకనడంతో కాలం గడవడంవల్ల ప్రయోజనంలేదు.

______________________

ఇ) రమాదేవి ఎప్పుడూ దానధర్మాలు చేస్తుంది.

______________________

ఈ) కోడి రామమూర్తి ఉక్కుమనిషి.

______________________

ఉ) భారతదేశం శాంతిభద్రత లకు నిలయం.

______________________

## V. సృజనాత్మకత



కింది వానిలో ఏదైనా ఒకదాన్ని రాయండి.

అ) సర్దార్ పటేలు ధైర్యసాహసాలను గురించి మిత్రునికి లేఖ రాయండి.

ఆ) ఈ పాఠ్యభాగం ఆధారంగా పటేలు గురించి 'ఏకపాత్రాభినయం' కోసం వాక్యాలు రాయండి. ఏకపాత్రాభినయం చేయండి.

## VI. ప్రశంస



కింది వానిలో ఏదైనా ఒకదాన్ని రాయండి.

అ) పటేలుకు సర్దార్ బిరుదు వచ్చిందిగదా! ఆయన్ని ప్రశంసిస్తూ అభినందన పత్రం రాయండి.

ఆ) పటేలు ధైర్యసాహసాలను తెలుసుకున్నారు గదా! దీని ద్వారా మీరు పొందిన స్ఫూర్తి గురించి ఒక లేఖద్వారా మిత్రునికి తెలియజేయండి.

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

## VII. భాషాంశాలు



**1. కింది వాక్యాలను, భావాన్ని బట్టి అవి ఏ వాక్యాలో గుర్తించండి. ఆ పక్కన రాయండి.**

ఉదా: ఎంత బాగుందో! – ఆశ్చర్యార్థకం

అ) నువ్వు చదువు. ________________

ఆ) అల్లరి చేయవద్దు ________________

ఇ) పరీక్షలు రాయవచ్చు. ________________

ఈ) తనూ బొమ్మలు వేయగలడు. ________________

ఇప్పుడు మరిన్ని వాక్యభేదాలు చూద్దాం.

1. రవి పనిచేస్తాడో, చెయ్యడో!

   ఈ వాక్యం చదివితే రవి పని చేయటం అనే విషయంలో అనుమానం అంటే సందేహం కలుగుతున్నది కదూ! ఇలా సందేహాన్ని తెలిపే వాక్యాలను **సందేహార్థక వాక్యాలు** అంటారు.



2. నువ్వు నూరేళ్ళు వర్ధిల్లు!

   ఈ వాక్యం ఏ అర్థాన్ని సూచిస్తున్నది? ఒక వ్యక్తిని ఆశీర్వదిస్తున్నట్లు కనబడుతోంది కదూ! ఇలా ఆశీర్వదిస్తున్నట్లు అర్థాన్ని సూచించే వాక్యాలను **ఆశీర్వాదార్థక వాక్యాలు** అంటాం.

3. దయచేసి పని చేయండి.

   ఈ వాక్యం ఒక పనిని చేయమని ప్రార్థిస్తూ ఉంది. అంటే ప్రార్థన అర్థాన్ని సూచిస్తున్నది. కాబట్టి ఇది **ప్రార్థనార్థక వాక్యం.**

   ఒక వాక్యం ప్రార్థన అర్థాన్ని సూచిస్తున్నట్లు ఉంటే అది ప్రార్థనార్థక వాక్యం అన్నమాట.

4. ఏం! ఎప్పుడొచ్చావ్?

   ఈ వాక్యం ప్రశ్నిస్తున్నట్లుంది కదూ! అంటే ఇది ప్రశ్నార్థక వాక్యం.

   ఒక వాక్యానికి ప్రశ్నను సూచించే అర్థం ఉంటే దాన్ని **ప్రశ్నార్థక వాక్యం** అంటాం.

5. వర్షాలు లేక పంటలు పండలేదు.

   ఈ వాక్యం మనకు రెండు విషయాల్ని తెలుపుతోంది. ఒకటి వర్షాలు లేవని, రెండు పంటలు పండలేదని. ఐతే పంటలు పండకపోవటానికి కారణం మొదటి విషయం. అంటే వర్షాలు లేకపోవటం. ఈ మొదటి విషయం రెండో విషయానికి



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

కారణమౌతూంది. అంటే హేతువు అన్నమాట. ఇలా హేతువు అర్థాన్ని సూచించే వాక్యం **హేత్వర్థక వాక్యం.**

ఒక పని కావడానికి కారణాన్ని లేదా హేతువును సూచించే అర్థం ఉన్న వాక్యాన్ని హేత్వర్థక వాక్యం అంటాం.

**2. కింది వాక్యాలు ఏ అర్థాన్ని సూచించే వాక్యాలలో రాయండి.**



అ) ఎవరా పైడిబొమ్మ? ________________

ఆ) పంటలు పండలేదు. ________________

ఇ) దయచేసి సెలవు ఇవ్వండి. ________________

ఈ) కిషన్ చదువుతాడో లేదో! ________________

ఉ) మీకు శుభం కలగాలి! ________________

ఇలాంటి వాక్యాల్ని మీ పాఠ్యాంశాలలో వెతికి రాయండి.



## ప్రాజెక్టు పని

**స్వాతంత్రోద్యమంలో పాల్గొన్న దేశనాయకుల చిత్రాలను సేకరించండి. వారి గురించి రాసి ప్రదర్శించండి.**



## నేనివి చేయగలనా..?



| | | |
|---|---|---|
| 1. | సర్దార్ పటేల్ గురించి సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 2. | కీలకవాక్యాలను, సమానార్థక వాక్యాలను పాఠంలో గుర్తించగలను. | ఔను / కాదు |
| 3. | సర్దార్ పటేల్ గురించి సొంతమాటల్లో రాయగలను. | ఔను / కాదు |
| 4. | పటేల్ గొప్పదనం గురించి లేఖ, ఏకపాత్ర అభినయం భాషణం రాయగలను. | ఔను / కాదు |

*'సంకల్ప బలం, గొప్ప ఆత్మవిశ్వాసం*
*మనిషిని ముందుకు వెళ్ళేలా చేస్తాయి'*



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

యూనిట్ III

# 9. చిన్నవస్తువులు

– నాళం కృష్ణారావు

**ఆలోచించండి–మాట్లాడండి**



**ప్రశ్నలు:**

1. పై చిత్రంలో ఏమేమి ఉన్నాయి?
2. అవి ఏం చేస్తున్నాయి?
3. అవి ప్రకృతికి ఎలా శోభనిస్తున్నాయి?
4. వాటిలో నీకు ఏది బాగా నచ్చింది? ఎందుకు?

**ఉద్దేశం:** ప్రకృతిలోని ఏ వస్తువునూ చిన్న చూపు చూడరాదని, ప్రకృతిని ఆస్వాదిస్తూ, ఆనందించాలనే విషయాన్ని విద్యార్థులకు తెలియజేయడమే ఈ పాఠం ఉద్దేశం.

**విద్యార్థులకు సూచనలు:**

1. పాఠం చిత్రం గురించి మాట్లాడండి.
2. పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాల కింద, వాక్యాల కింద గీతలు గీయండి.
3. అర్థంకాని పదాలను, వాక్యాలను గుర్తించి మీ మిత్రులతో చర్చించండి.
4. పాఠ్యపుస్తకం చివరన ఉన్న 'అర్థాల పట్టిక' చూసి తెలియని పదాల అర్థాలను తెలుసుకోండి.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

https://amaravathiteacher.com



తే॥ చిన్న మొగ్గను వికసింపకున్న నేమి-
లోపమొక్కింత కలుగునే లోకమునకు?
అనుచు మొగ్గలు మూతులు ముడిచెనేని,
చల్లగాడ్పులు గోల్పోవు సౌరభములు
తరువులెల్ల కళారహితంబు లగును 1

తే॥ చిన్న చినుకును నే రాలకున్న నేమి
లోపమొక్కింత కలుగునే లోకమునకు?
అనుచు చినుకులు మబ్బుల నణఁగెనేని,
చెఱువు లన్నియు నెండి శుష్కించిపోవు
సస్యములు లేక నశియించు జంతుగణము 2



తే॥ చిన్ని చుక్కను నే నుండకున్ననేమి
లోప మొక్కింత కలుగునే లోకమునకు?
అంచు తారలు దివి నుదయించకున్న
చిన్నవోవును గగనంబు చెన్ను తఱిగి
నావలల్లాడు కడలిలోఁ ద్రోవ తప్పి. 3

తే॥ చిన్ని దివ్వెను నే వెల్గకున్న నేమి
లోపమించుక కలుగునే లోకమునకు?
అనుచు దీపంబు వత్తుల నణఁగెనేని
చిమ్మచీకటి కడలెల్లఁ గ్రమ్మికొనుచు
లోకమంతయు నల్లకల్లోలమగును 4



తే॥ చిన్న కందును నే పుట్టకున్ననేమి
లోప మొక్కింత కలుగునే లోకమునకు?
అనుచు పసిపాప గర్భమందణఁగెనేని,
ప్రేమ యనునది లోపించు పృథివియందు
క్రమముగా సృష్టియెల్లను సమసిపోవు. 5







https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

**కవిపరిచయం:**



1. కవిపేరు : నాళం కృష్ణారావు
2. కాలము : 20వ శతాబ్దం
3. బిరుదులు : మధురకవి
4. రచనలు : తేనెచినుకులు, పాలతరగలు, మీగడ తరకలు, వెన్నమీగడలు, గోరుముద్దలు మొదలైనవి.
5. శైలి : మధురమైన లలితపదాలతో పిల్లలకు కూడా అర్థమయ్యే శైలి

**భావాలు**

1. నేనొక చిన్న మొగ్గను గదా! "నేను వికసించకుంటే లోకానికి ఏం లోపం కలుగుతుంది" అని మొగ్గలు వికసించకుండా ఉంటే, చల్లని గాలులు సువాసనలను కోల్పోతాయి. చెట్లన్నీ కళావిహీనంగా ఉంటాయి.
2. నేనొక చిన్న చినుకును గదా! "నేను నేలపై రాలకుండా ఉంటే కలిగే లోపమేముంది," అనుకొని చినుకులు మబ్బుల్లోనే దాక్కుంటే చెరువులన్నీ ఎండిపోతాయి. పైర్లు లేక జంతువులన్నీ నశిస్తాయి.
3. నేనొక చిన్న చుక్కను గదా! "నేను లేకుంటే లోకానికి కలిగే లోపమేముంది" అని నక్షత్రాలు ఆకాశంలో ఉదయించకుంటే ఆకాశం అందాన్ని కోల్పోయి చిన్నబోతుంది. సముద్రంలోని నావలు దారితప్పి ఇబ్బందిపడతాయి.
4. నేనొక చిన్న దీపాన్ని గదా! "నేను వెలగకపోతే ప్రపంచానికి కలిగే నష్టమేముంటుంది" అని దీపం వత్తులలో దాక్కుంటే, కారుచీకట్లు అంతటా కమ్ముకొని లోకం అల్లకల్లోలం అవుతుంది.
5. నేనొక పసిపాపను గదా! "నేను పుట్టకుంటే లోకానికి వచ్చిన లోపమేమి?" అని పసిపాప గర్భంలోనే ఉండిపోతే, ప్రపంచంలో ప్రేమ నశించిపోతుంది. క్రమేణా సృష్టి ఆగిపోతుంది.

## ఇవి చేయండి

### I. వినడం-మాట్లాడడం



1. ఈ పద్యాలు మనకు దేన్ని గురించి తెలుపుతున్నాయి? పద్యాన్ని రాగభావయుక్తంగా చదవండి.
2. "చిన్న వస్తువులు" అని పాఠంపేరు విన్నప్పుడు పాఠంలో ఏం ఉంటుందని ఊహించారు?
3. 'చిన్నవస్తువులు' పద్యాలు విన్నారు కదా! దీనిద్వారా కవి ఏం సందేశం ఇవ్వాలని అనుకుంటున్నారు.
4. ఈ పాఠానికి వేరే శీర్షిక పెట్టండి? ఆ శీర్షిక ఎందుకు పెట్టారో చెప్పండి?


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

https://amaravathiteacher.com

## II. చదవడం, అవగాహన చేసుకోవడం



1. ఈ పాఠంలో మొదటి పద్యాన్ని చదివి మొగ్గ ఏమనుకుంటున్నదో రాయండి?
2. "చిన్న చినుకును నేల రాలకున్ననేమి?" పద్యాన్ని చదివి మూడు ప్రశ్నలు తయారు చేయండి.
3. "చిన్న చుక్కను" ...పద్యం ఆధారంగా కింది పదాలను ఉపయోగించి వాక్యాలు రాయండి.

   (తారలు, గగనం, కడలి)



4. కింది పద్య పాదాలను సరియైన పదంతో పూరించండి.

   అ) చిన్నవోవును..................చెన్నుతఱిగి.

   ఆ) ........... లేక నశించు జంతుగణము.

   ఇ) తరువులెల్ల .................. లగును.



5. కింది పద్యపాదాలు తారుమారైనాయి. పాఠ్యాంశం ఆధారంగా క్రమంలో రాయండి.

   అనుచు పసిపాప గర్భమందణగెనేని
   క్రమముగా సృష్టి యెల్లను సమసిపోవు
   చిన్న కందును నే పుట్టకున్న నేమి
   ప్రేమయనునది లోపించు పృథివియందు
   లోపమొకింత కలుగునే లోకమునకు?

   ___________________________

   ___________________________

   ___________________________

6. కింది ప్రశ్నలకు సమాధానాలు మీ సొంత మాటల్లో రాయండి.

   అ) చిన్న మొగ్గ వికసించకుండా ఉంటే ఏమవుతుంది?

   ఆ) దివ్వె వెలగకపోతే ఏమవుతుంది?

   ఇ) చినుకులు నేలరాలకుండా ఉంటే ఏమవుతుంది?



## III. స్వీయరచన



1. కింది ప్రశ్నలకు ఐదు వాక్యాలలో సమాధానాలు రాయండి.

   అ) దీపం వెలుగునిస్తూ ఉంటుంది. అలాగే వెలుగు నిచ్చేవి ఇంకా ఏమేమి ఉన్నాయో ఆలోచించి రాయండి.

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

ఆ) మొగ్గ లేకపోతే చెట్లు కళాహీనమైపోతాయి. అలాగే చెట్లు లేని ప్రకృతి ఎలా ఉంటుందో ఊహించి రాయండి.

ఇ) "చూడడానికి చిన్నగా కన్పించే ప్రతి దాంట్లో కూడా ఏదో ఒక గొప్పదనం ఉంటుంది." దీన్ని సమర్థిస్తూ రాయండి.

**2. కింది ప్రశ్నలకు పది వాక్యాలలో సమాధానాలు రాయండి.**

అ) కవి ఈ పద్యాలను ఎందుకు రాసి ఉంటాడు?

ఆ) మీకు తెలిసిన మరికొన్ని చిన్నవాటి పేర్లు రాసి వాటి గొప్పదనాన్ని వివరించండి.

## IV. పదజాలం



**1. కింది వాక్యాలలో గీతగీసిన పదానికి అర్థాన్నిచ్చే పదాన్ని మీ పాఠ్యభాగంలో వెతికి రాయండి.**

అ) చల్లని గాలులు <u>సువాసన</u>లను కోల్పోతాయి.

ఆ) వాన పడకపోతే చెరువులు <u>ఇంకి</u>పోతాయి.

ఇ) ప్రేమలోపిస్తుంది <u>భూమి</u> యందు.

ఈ) <u>సముద్రం</u>లో ఓడలు దారితప్పి అల్లాడిపోతాయి.

**2. కింది పదాలకు సమానార్థక పదాలు రాయండి.**




## V. సృజనాత్మకత



**కింది గేయాన్ని పొడిగిస్తూ రాయండి.**

చిన్న పూవును నేను
నేను లేక సుగంధ మంతరించు
సీతాకోక చిలుకను నేను
నేను లేక రంగుల శోభ తగ్గు
చిన్న కోయిలను నేను





https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

నేను లేక ______________

______________

______________

______________



## VI. ప్రశంస



ప్రతిదాంట్లో ఏదో ఒక గొప్ప లక్షణం ఉంటుంది కదా! అట్లే మీ తరగతిలోని ఎవరైనా ఐదుగురి పేర్లు రాయండి. వాళ్లలోని గొప్పలక్షణాలు ఏమున్నాయో రాయండి.

## VII. భాషాంశాలు



**1. కింది పదాలను విడదీయండి.**

ఉదా॥ అ) ఏమంటివి = ఏమి + అంటివి = (ఇ + అ = అ)

సంధి జరగనప్పుడు యకారం ఆగమంగా వస్తుంది.

ఆ) ఏమియంటివి = ఏమి + య్ + అంటివి = (ఇ + అ = య)

ఇ) వచ్చిరిపుడు = __________ + _______ = ____________

ఈ) వచ్చిరియిపుడు = _____ + _______ + _______ = __________

పై సంధుల్లో హ్రస్వ 'ఇ' కారానికి 'అచ్చు' కలిసినపుడు సంధి జరిగింది. దీన్ని 'ఇత్వ సంధి' అంటారు. ఇది తప్పక జరగాలన్న నియమం లేదు. జరగవచ్చు. జరగకపోవచ్చు. వ్యాకరణంలో ఈ పరిస్థితిని 'వైకల్పికం' అంటారు.

**2. కింది పదాలను విడదీయండి.**

ఉదా॥ ఏమంటివి = ఏమి + అంటివి = (మ్ +) అ + అ = మ

అ) కోవెలలోకేగినారు = ________________________

ఆ) పైకెత్తినారు = ________________________

ఇ) మనిషన్నవాడు = ________________________

**3. కింది పదాలను కలపండి. మార్పును గమనించండి.**

ఉదా॥ ఏమి + అన్నారు = (మ్ + ఇ) + అ

అ) అది + ఎట్లా = _______________ = _______________



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books



| | | | | | |
|---|---|---|---|---|---|
| అ) | అతనికి + అందదు | = | ______________ | = | ______________ |
| ఇ) | మరి + ఎలా | = | ______________ | = | ______________ |
| ఈ) | ఎవరి + ఇల్లు | = | ______________ | = | ______________ |
| ఉ) | ఇది + అంతా | = | ______________ | = | ______________ |

## ప్రాజెక్టు పని

**పక్షులు, జంతువులు, సూర్యోదయం, అడవి... ఇలా అందమైన ప్రకృతి చిత్రాలు సేకరించండి. వాటి గొప్పదనం గురించి రాసి ప్రదర్శించండి.**

## నేనివి చేయగలనా..?

| | | |
|---|---|---|
| 1. | పద్యభావాలను సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 2. | పద్యాలను రాగంతో చదివి, భావాలను రాయగలను. | ఔను / కాదు |
| 3. | చిన్న వస్తువుల గురించి కవిహృదయాన్ని అర్థంచేసుకొని సొంతమాటల్లో రాయగలను. | ఔను / కాదు |
| 4. | గేయాల్ని పొడిగిస్తూ రాయగలను. | ఔను / కాదు |

*"చిన్నపనులు చేస్తూపోతే పెద్దపనులు*
*వాటంతటవే దగ్గరికి వస్తాయి."*



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

యూనిట్ III

# ఖరీదైన వాసన

చదువు-ఆనందించు

ఒకప్పుడు ఆగ్రాలో అబ్దుల్ రహమాన్ అనే ఒక పేదవాడు ఉండేవాడు. అతను చెప్పులు కుట్టి జీవించేవాడు. ప్రతిరోజూ తన పని తాను చేసుకునేవాడు.

అతని నిత్య జీవితంలో భోజనం చేసే సమయం చెప్పుకోదగింది. అబ్దుల్ రహమాన్ సరిగ్గా మధ్యాహ్నం ఒంటి గంటకు పని ఆపేసేవాడు. తన భార్య కట్టి ఇచ్చిన భోజనం డబ్బా తీసి అన్నం తినేవాడు.

అతని డబ్బాలో ఎప్పుడూ చాలా సాధారణమైన భోజనమే – రెండు పొడి రొట్టెలు, ఒక ఉల్లిపాయ, ఒక పచ్చిమిరపకాయ ఉండేవి.

ఒక హల్వా దుకాణానికి ఎదురుగా ఉన్న చెట్టు కింద కూర్చుని అబ్దుల్ రహమాన్ భోజనం చేస్తూండేవాడు.

అతను భోజనం చేస్తున్నంతసేపూ కమ్మని తాజా హల్వా వాసన పీలుస్తూ, విందుభోజనం చేస్తున్నట్లు ఆనందించేవాడు.

ఆ హల్వా దుకాణం యజమాని ఒట్టి పిసినారి.

"ఆ చెప్పులు కుట్టేవాడు చూడు. వాడు రోజూ హల్వా తింటున్నట్లే నోరు మెదుపుతాడు. నేనిక్కడ బోలెడు డబ్బుపోసి, మంచి నెయ్యి, జీడిపప్పు కొని ఆగ్రాలో ఎక్కడా లేని మంచి హల్వా తయారు చేస్తున్నాను. వీడేమో ఉచితంగా ఆ సువాసనంతా పీలుస్తున్నాడు" అని అనుకొనేవాడు.

ఒక రోజున హల్వా దుకాణం యజమాని రహమాన్‌ని తిట్టి, హల్వా వాసన అనుభవించినందుకు డబ్బు కట్టమని అడిగాడు.

పాపం రహమాన్ కాళ్ళ బేరానికి వచ్చి, ఎంత బతిమాలుకున్నా ప్రయోజనం లేకపోయింది.

వేరే పరిష్కారం లేక ఇద్దరూ రాజుగారి దగ్గరకే వెళ్ళాలనుకున్నారు.

సభలో అక్బర్ చక్రవర్తికి ఇద్దరూ జరిగిన విషయమంతా వివరించారు.

అక్బర్‌కి దుకాణం యజమాని వాదం అర్థం లేనిదిగా అనిపించింది. తన సలహాదారు, చతురుడు అయిన బీర్బల్‌ను చూస్తూ "మీ అభిప్రాయం ఏమిటి చెప్పండి!" అని అడిగాడు, అక్బర్.

"దుకాణదారు చెప్పేది నిజమే మహాప్రభూ! అబ్దుల్ రహమాన్ అతనికి పరిహారం ఇవ్వవలసిందే" అన్నాడు తనదైన శైలిలో, బీర్బల్.

సాధారణంగా న్యాయంగా ఉండే బీర్బల్ అలా తీర్పు చెప్పడం చూసి చక్రవర్తి ఆస్థానంలోని వారు ఆశ్చర్యపోయారు. దుకాణదారు తన అదృష్టానికి నవ్వుకున్నాడు.

"చూడు అబ్దుల్ రహమాన్, ఇదిగో ఈ బంగారు నాణెం ఆ దుకాణం యజమానికి ఇవ్వు" అంటూ ఒక బంగారు నాణాన్ని రహమాన్‌కిచ్చాడు బీర్బల్.

పాపం రహమాన్ బీర్బల్ చెప్పినట్లే చేశాడు.

దుకాణదారు నాణేన్ని జేబులో వేసుకుని వంగి వంగి మరీ దణ్ణం పెట్టి వెళ్ళబోయాడు.

"ఆగూ జిత్తులమారి స్నేహితుడా! ఒకసారి వాసన చూసి ఆ నాణెం నాకు తిరిగిఇవ్వు?" అన్నాడు బీర్బల్ నవ్వుతూ.

"ఏమిటీ అర్థంపర్థంలేని మాటలు? మీ ఉద్దేశమేమిటి?" గట్టిగా అరిచాడు హల్వా పెద్దమనిషి.

"బావుందయ్యా! అబ్దుల్ రహమాన్ నీ హల్వా వాసన చూసినందుకు నువ్వు పరిహారమడిగావు. నువ్వు కూడా ఆ నాణెం వాసన చూసి నాకివ్వు. పరిహారానికి అది చాలదా?" సభాసదులందరూ ఈ విచిత్రమైన తీర్పుకి హర్షధ్వానాలు చేశారు. దుకాణదారు క్షమించమని బీర్బల్ కాళ్ళమీద పడ్డాడు.

బీర్బల్ నుంచి బంగారు నాణెం పొందిన ఘనత అబ్దుల్ రహమాన్‌కు దక్కింది!



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

యూనిట్ IV

# 10. బాలవాఙ్మయము

- ఎల్లోరా

## ఆలోచించండి-మాట్లాడండి



తళతళ మెరుపులు
ఫెళఫెళ ఉరుములు
జలజల వానలు కురియగనే...
బిలబిల రైతులు
బిరబిర వచ్చి
నాటులు వేసిరి పొలములలో...
కలకల కంకులు
గలగల గింజలు
చకచక పంటలు పండినవీ...
పాలూ, బియ్యం
బెల్లం వేసి
పాయసమొండెను మా అమ్మ!
గిన్నెలు లేవు
దొన్నెలు చేసి
పంచుకు తిందాం రారండీ!
కలిసి ఉందాం రారండీ!!

ప్రశ్నలు:

1. ఈ గేయం దేన్ని గూర్చి తెల్పుతుంది?
2. ఈ గేయం పిల్లలు పాడుకొనేదా? పెద్దలు పాడుకొనేదా?
3. దీనిలో జంటపదాలను గమనించారా? ఇలాంటివి మరికొన్ని చెప్పండి.
4. పిల్లల పాటలు ఉన్న సాహిత్యాన్ని ఏమంటారు?

**ఉద్దేశం:** పసిపిల్లలు ఇప్పుడే విరిసిన పువ్వుల లాంటి వారని, ఆటపాటలతో వీరిని తీర్చిదిద్దితే వారిలో జాతీయతా సుగంధాలు పరిమళిస్తాయని అని చెప్పడమే ఈ పాఠం ఉద్దేశం.

ఈ పాఠ్యభాగం ఎల్లోరా రచించిన 'జానపద వాఙ్మయం' అనే గ్రంథం నుంచి తీసుకొన్నది.

**విద్యార్థులకు సూచనలు:**

1. పాఠం చిత్రాలను చూడండి. పిల్లలు ఆడుకుంటున్నప్పుడు ఏం మాట్లాడుకుంటారో ఊహించి చెప్పండి.
2. పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాల కింద, వాక్యాల కింద గీతలు గీయండి.
3. అర్థంకాని పదాలను, వాక్యాలను గుర్తించి మీ మిత్రులతో చర్చించండి.
4. పాఠ్యపుస్తకం చివరన ఉన్న 'అర్థాల పట్టిక' చూసి తెలియని పదాల అర్థాలను తెలుసుకోండి.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

బాలవాఙ్మయానికి కర్తృత్వం వహించేది తల్లి హృదయం. తెలుగు తల్లులు తమ పాపలకు ఉగ్గు పాలతో పాటు ఆటపాటలూ, కథలూ, గాథలూ నేర్పడంతో పాటు కావ్యరసాన్నీ, భక్తిరసాన్నీ కూడా రంగరించిపోస్తారు.

బాలలకు ప్రపంచంతో నిమిత్తం లేదు – కాని, భవిష్యత్తు తమదే. తమకు ఈర్ష్యాద్వేషాలు, కులమతాలు, హెచ్చుతగ్గులతో సంబంధంలేదు. అందుకే వారి చేష్టలు, గంతులు, పలుకులు ఆటలూ–పాటలూ ఏ ఒక్కరికో అందం అనిపించి, ఆనందం కలిగించి మకరందం కుమ్మరించేవి కావు. పిల్లల ఆట పాటలకూ, చిలిపితనపు చిట్టి పనులకు, తేనె చినుకుల యక్షప్రశ్నలకు మురియని హృదయం ఉండదు, అది చూచి, విని, సంతోష పడనివారు ఎవరు?



ఆటంబాంబులను గురించిన ఆలోచనలు వారికి ఉండవు. భయం, కుట్ర వారికి సంబంధించినవి కావు. లేదని బెంగా? ఉందన్న గర్వమా? అవి ఏవీ వారికి తెలియని విషయాలు! తినడం, ఆడుకోడం, పాడుకోడం – హాయిగా తల్లిఒడిలో, జోలపాటల కమ్మదనంలో నిద్రపోవడం – ఇవే వారి ప్రపంచం విషయాలు – ఇవే వారి మనోభావ మందారాలు!!

బాలురు, బాలికలు – వీరు విడివిడిగా ఆడుకొంటూ పాడుకొనేవి, కలిసిపాడుకొనేవి, ఆడుకొనేవి కూడా చాలా ఆటపాటలు ఈ బాలవాఙ్మయంలో ఉన్నాయి.

చెడుగుడు ఆట, ఆకు ఆట, కోతికొమ్మచ్చి ఆటలు, వాటికి సంబంధించిన పాటలూ బాలుర సొత్తు. బుజబుజరేకుల పెండ్లి ఆటపాట, ఉయ్యాలాట, తూరుతే పిల్లి, గొబ్బిళ్ళు మొదలయిన ఆటలూ వాటి పాటలూ బాలికలదే కాపీరైటు హక్కు!!

ఈ ఆటల్లో, పాటల్లో పురాణగాథలు, జానపద కథలు, నీతులు, ఆరోగ్య విషయాలు, ఆయుర్వేద రహస్యాలు భవిష్యత్ రథ సారథ్యానికి పరుగులు. భవిష్యత్ ప్రయాణానికి దారులు ఎన్నో ఉన్నాయి.

మన ప్రాచీన వాఙ్మయంలో ఆటలను పేర్కొన్నారు. వినండి! పాటల ద్వారా ఆటలు – ఆటల ద్వారా పాటలు – ఈ రెండింటి సమ్మేళనం ద్వారా శారీరక బలం, విజ్ఞాన హేతువుకూడా!

పూర్వకాలపు పిల్లల గేయాలను ఎవరు రచించారో. తెలియదు కాని, ఆ పాటలు మన తెలుగునేల నాలుగు చెరగులా ప్రతి తల్లి నోటా కంఠస్థమై ప్రచారానికి వచ్చాయి. ఈ పాటలు అనేక రీతులలో అనేక ప్రబోధిత రూపాలలో రచించి ఉన్నాయి. పూర్వకాలపు బాలసాహితిలో ఎంత తేలిక భాష వాడారో గమనించండి. ఒక్కొక్క పనికి, ఆటకు ఒక్కొక్క పాట, లేచింది మొదలు పడుకొనే వరకు జరిపే ప్రతి పనికి పాట – పనివిలువను ప్రతిబింబిస్తుంది. అటువంటి వాటిలో కొన్ని పరిచయం చేస్తాను.



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

ఉదయాన్నే చంటి పిల్లవాడు లేస్తాడు. అలా లేచీ లేవడంతోనే మన ఇళ్ళల్లో తల్లిపాలతో కలిపిన ఆముదం (ఉగ్గు) పెట్టడం పరిపాటి. ఉగ్గుపెట్టే సమయంలో పాడే ఈ పాటలు చూడండి.

"జీర్ణం జీర్ణం వాతాపి జీర్ణం
గుఱ్రాలు తిన్న గుగ్గిళ్ళు జీర్ణం....."

అంటూ ఉగ్గుతోపాటు పాతకథలను రంగరించి బోధించి, ఆఖరున

అబ్బాయి తాగిన పాలూ, ఉగ్గూ జీర్ణమై
కుందిలాగ కూర్చుని - పందిలాగ పాకి
లేడిలాగ లేచి - నందిలాగ నడిచి
తాంబేలు లాగ......."

అంటూ తనకొడుకు పైవాటిలాగా పుష్టి కలిగి ఆరోగ్యవంతుడుగా అవ్వాలని, ఆ తల్లి తన దీవెనలను పాటరూపంలో పాడుతుంది.

అక్కడి నుంచి స్నానానికి తీసుకువెళతారు పాపని.

"అమ్మకడుపు చల్లగా అత్తకడుపు చల్లగా
లెక్కలేని సొమ్మెట్టుకొని పుట్టులేని బట్టకట్టి
అనుమూ తనుమూ మునిమనుమలతో వర్ధిల్లాలి"

అంటూ తలకు నూనె పెడుతూ దీవిస్తారు. అటు అత్తగారి పెంపూ, ఇటు పుట్టింటి పెంపూ సుఖంగా ఉండి ఆయురారోగ్యాలతో వర్ధిల్లమని.

స్నానం పూర్తయ్యాక తల తుడిచి - కాళ్ళ మీద కూర్చోబెట్టుకొని ఆడిస్తూ పాడే పాటలు వినండి.

"గుమ్మాడమ్మా! గుమ్మాడీ!
ఏ వూరు వెళ్ళింది! గుమ్మాడీ!
ఏం తెచ్చింది! గుమ్మాడీ!
వేలూరు వెళ్ళింది! గుమ్మాడీ!
వెలక్కాయ తెచ్చింది గుమ్మాడీ!"

అంటూ ఆడిస్తూ ఊపుతారు. అలా ఊపుతూ పాటలు పాడుతూ ఉంటే చక్కగా నిద్రపోతారు పిల్లలు. అప్పుడు ఉయ్యాలలో పడుకోబెట్టి చక్కగా పాడుతూ ఊపుతారు. ఆ సమయంలో పాడే పాటలని లాలిపాటలనీ; - జోల పాటలనీ; - ఉయ్యాల పాటలనీ వ్యవహరిస్తారు. ఈ పాటలు సరైన వరసలలో చక్కనిగొంతుతో పాడుతుంటే ఆ సమయంలో పెద్దవాళ్ళకే కునుకుపాట్లు వస్తాయంటే ఆశ్చర్యం లేదు.

ఒకవేళ ఎంత ఊపినా నిద్రపోక చంటి పిల్లలు ఏడుస్తూంటే పాడే ఈ పాటలో పాపమీద ఉండే బలమైన ప్రేమకొద్దీ

తల్లి - ఏడవకు ఏడవకు వెర్రిపాపాయి!
ఏడిస్తె నీ కళ్ళు నీలాలుగారు!
నీలాలు గారితే నే చూడలేను!
పాలైనకారవే బంగారు కళ్ళ...

అంటూ తన ప్రేమను వెలిబుచ్చుకొని - కన్నబిడ్డ కనుల నీరు పెట్టడం చూడలేక పాలైన కారవే బంగారు కళ్ళూ..." అని వాపోతుంది



https://amaravathiteacher.com

అలాగే ఈ గేయం పరికించండి-

పిల్లరావే! తల్లి పిల్లలకు
నీళ్ళోసి పల్లెలకు పంపి....."

అన్న పాటలో ఎంత ఆనందముందో? చంటిపాపడిని చూసి, ఎప్పుడు పెద్దవాడవుతాడా అని ఉవ్విళ్ళూరే తల్లి సంతోషం పట్టలేక-

ఆడి రాగా ముద్దు వాడి రాగా ముద్దు
నట్టింట అబ్బాయి నడవంగ ముద్దు..."

అనుకుంటుంది - అంతకంటే మాతృహృదయం ఏం కోరుకుంటుంది చెప్పండి.

ముసలితనంలో కదలనవసరం లేకుండా ఉండే పని - పిల్లలను ఆడించడమొక్కటే, పిల్లలను దగ్గర కూర్చోపెట్టుకొని ఆటల రూపంలో పాడే ఈ పాటలు గమనించండి.

కాళ్ళా గజ్జె గంగానమ్మ!
వేగూ చుక్కా! వెలగా మొగ్గా!...

అంటూ ఆడిస్తారు.

ఈ ఆటపాటల్లో చక్కని శారీరక వ్యాయామం కూడా వుంది. ఇదే పద్ధతిలో పాడే ఈ పాటలు వినండి.



For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

తప్పెట్లోయ్ తాళాలోయ్
దేవుడిగుళ్ళో బాజాలోయ్....

అంటూ ఆడించి

మా పాపకు పాలూ ఉగ్గూ అంటూ నవ్విస్తారు...

అలాగే ఈ పాట వినండి.

"ఒక్కా ఓ చెలియా! - రెండు రోకళ్ళు
మూడు ముచ్చిలకా! - నాలుగు నందన్నా
అయిదూ చిట్టి గొలుసు! - ఆరు జవ్వాజి
ఏడుం బేడీలు! - ఎనిమిది వెన్నముద్ద
తొమ్మిది తోపచ్చు! - పది ఏటిలేడు..."

అనే ఈ పాట అంకెలు నేర్పడానికి చాలా ఉపయోగిస్తుంది. అలాగే చంటిపాపకు అన్నం తినిపించే సమయంలో ఏ వెన్నెల కాంతిలోనో ఉండి చందమామను చూపిస్తూ పిల్లవాడిని మాయపెడుతూ ఈ పాటలు పాడుతారు. ఈ పాటలు వింటుంటే మన చిన్నతనం కళ్ళముందు కనిపించడం లేదంటారా?

"చందమామ రావే! - జాబిల్లి రావే!
కొండెక్కి రావే! - కోటిపూలు తేవే!
పైడి గిన్నెలో పాలు పోసుకుని
వెండి గిన్నెలో పెరుగు పోసుకుని
ఒలవని పండు ఒళ్ళో వేసుకు
ఒలచిన పండు చేత్తో పట్టుకు
అలా అలా తిరిగొచ్చి అమ్మాయికియ్యవే!...."

ఈ పాట పాడుతూ, మధ్యమధ్యన కబుర్లు చెబుతూ అన్నంపెడితే ఎంత అల్లరి పాపలైనా ఇట్టే బువ్వ తినేస్తారు.

అలాగే పసిపాపలకు - తొక్కు పల్కులని సంభాషణ రావడానికి, నోరు సులువుగా తిరగడానికీ ఈ పలుకులు నేర్పుతారు.

"ధిమిత ధిమిత - ఏమి ధిమిత?
పసుపు ధిమిత!
ఏమి పసుపు? - ఛాయపసుపు...

ఇలాంటి పాటలు చాలా ఉన్నాయి.

అలాగే బాలురలో చిన్నతనం నుంచీ పరిశీలనాపటిమను అభివృద్ధి చేయటానికి పనికివచ్చే ఈ పాటను పరిశీలించండి.



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

“వీరీ వీరీ గుమ్మడి పండు! – వీరిపేరేమి?
దాగుడు మూతా – దండాకోర్!
పిల్లీ వచ్చే ఎలకా భద్రం
ఎక్కడి దొంగ లక్కడికే
గప్ చిప్ సాంబారు బుడ్డి...”



ఈ పాట వ్యాయామాన్ని పరిశీలన సామర్థ్యాన్ని కూడా పాపలకు అందిస్తుంది. ఇంతేకాదు. ఈ రకాలైన బాలలపాటల్లో కొన్ని ఆయుర్వేద రహస్యాలు కూడా ఉన్నాయని అంటారు. మచ్చుకు!

“కొండ మీది వెండిగిన్నె
కొక్కిరాయి కాలు విరిగె
దానికేమి మందూ?....”

అని ప్రశ్నించి...

“వేపాకు చిగురు – వెల్లుల్లిగడ్డా
నూనెమ్మ బొట్టు – నూటొక్కసారీ
పూయవోయి నూరి – పూటకొక్కతూరీ...”

అని సమాధానం ఇస్తుంది. ఇటువంటి ప్రథమచికిత్సా ప్రబోధితాలయిన పాటలు ఇంకా ఎన్ని ఉన్నాయో కదా?



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books



**కవిపరిచయం:**

| | | |
|---|---|---|
| 1. కవిపేరు | : | గొడవర్తి భాస్కరరావు |
| 2. కలంపేరు | : | ఎల్లోరా |
| 3. జన్మస్థలం | : | తూర్పు గోదావరి జిల్లా, ముంగండ గ్రామం. |
| 4. కాలం | : | 20వ శతాబ్దం |
| 5. రచనలు | : | జానపద గేయాలు, జానపద సాహిత్యం, రేపటి వసంతం, నిశ్శబ్ద తరంగాలు మొ॥నవి. |
| 6. సత్కారాలు | : | ఆం.ప్ర.సాహిత్య అకాడమీ అవార్డు పొందారు. |

## ఇవి చేయండి

### I. వినడం-మాట్లాడడం



1. ఈ పాఠం దేన్ని గురించి చెప్తోంది?
2. బాలవాఙ్మయం అంటే ఏమిటి?
3. మీ ఇంటిలో పెద్దలు మీ చిన్నతనంలో ఏయే పాటలు పాడి మిమ్మల్ని ఆడించేవారు? (మీ మాతృ భాషలోనివి / ఇతర భాషలలోనివి)
4. పాఠంనుంచి మీరు ఏం తెలుసుకున్నారు?

### II. చదవడం, అవగాహన చేసుకోవడం



1. కింది వాక్యాలలోని భావాలు ఏఏ పాటల్లో ఉన్నాయో రాయండి.

అ) పిల్లలు తిన్న ఆహారం జీర్ణం కావాలి ______________.

ఆ) మునిమనమలతో వర్ధిల్లాలి ______________.

ఇ) పిల్లలు ఏది చేసినా ముద్దే ______________.

ఈ) పసిపిల్లలకు నోరు సులువుగా తిరగడానికి ______________.

ఉ) అంకెలు నేర్పడానికి చెప్పేపాట ______________.

2. పాఠం చదవండి. కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

అ) బాలవాఙ్మయం ఎందుకు పుట్టింది?

ఆ) ఈ పాఠానికి ఇంకో శీర్షిక పెట్టండి. ఎందుకు ఆపేరు పెట్టవచ్చో వివరించండి.



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

ఇ) పెద్దవారు ఇళ్ళలో ఏమి చేస్తుంటారు?

ఈ) పిల్లలు ఎలాంటివారు?

ఉ) పూర్వకాలపు పిల్లల పాటల గురించి మీ అభిప్రాయమేమిటి?

**3. కింది పదాలు చదవండి. అవి పాఠంలో ఎక్కడ ఉన్నాయో గుర్తించి ఆ వాక్యాలు రాయండి.**



అ) తల్లి హృదయం

ఆ) సొత్తు

ఇ) నేలనాలుగు చెరగుల

ఈ) పని విలువ

ఉ) కళ్ళముందు

**4. పాఠం రెండో పేరా చదవండి. దానికి ప్రశ్నలు తయారుచేయండి.**

అ)

ఆ)

ఇ)

ఈ)



**5. ఈ కింది పద్యానికి శీర్షిక నిర్ణయించండి. అది ఎలా సమర్థనీయమో చెప్పండి.**



కంఠమెత్తి నీవు గంభీరముగ పాడు
తోడి వారగలసి ఆటలాడు
ఆట పాటలందు ఆరోగ్యముందిరా!
భవ్య సుగుణ శీల! భరతబాల!

**6. ఈ కింది వాక్యానికి సమానార్థాన్నిచ్చే వాక్యాన్ని గుర్తించండి.**

అ) భోజనం మధ్యలో నీరు తాగగూడదు.

(i) భోజనం ప్రారంభించాక నీరు తాగవచ్చు. ( )

(ii) భోజనం చివరలో నీరు తాగవచ్చు. ( )

(iii) భోజనం ప్రారంభించాక చివరి వరకూ నీరు తాగరాదు. ( )

(iv) వీటిలో ఏదీ కాదు. ( )

**7. కింది ప్రశ్నలకు పాఠం ఆధారంగా సమాధానాలు రాయండి.**

అ) అంకెలు నేర్పడానికి ఏ పాట ఉపయోగపడుతుంది?

ఆ) బాలల పాటల్లో ఆయుర్వేద రహస్యాలు ఎలా చెప్పారు?



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

ఇ) పిల్లలకు ఏయే విషయాలు తెలియవు?

ఈ) పూర్వకాలపు బాలసాహితిలో ఎలాంటి భాషను వాడారు?

ఉ) పిల్లవానికి ఉగ్గుపెట్టే సమయంలో ఏ పాట పాడతారు?

ఊ) చంటిపిల్లలు ఏడుస్తుంటే ఏ పాట పాడతారు?



## III. స్వీయరచన



**1. కింది ప్రశ్నలకు ఐదు వాక్యాలలో సమాధానాలు రాయండి.**

అ) పాఠ్యభాగ సారాంశాన్ని సొంతమాటల్లో రాయండి.

ఆ) బాలవాఙ్మయాన్ని మనం ఎందుకు తెలుసుకోవాలి?

ఇ) "పల్లెలలో, బాలవాఙ్మయం ఇంకా బతికి ఉంది" దీనిపై మీ అభిప్రాయం చెప్పండి.

ఈ) ప్రాచీన బాలవాఙ్మయం తల్లులు, పెద్దలు కర్తృత్వం వహించేవారు గదా! ఇప్పుడు దాని స్థానాన్ని ఏవి ఆక్రమించాయి?

ఉ) పిల్లల సొత్తు ఏదని మీరనుకుంటున్నారో వివరించండి.



**2. కింది ప్రశ్నలకు పది వాక్యాలలో జవాబులు రాయండి.**

అ) బాలసాహిత్యం ఆవశ్యకతను వివరించండి.

ఆ) బాలల పాటలను గురించి ఉదాహరణలు రాయండి.

ఇ) చిన్నతనంనుంచి ముసలి వారయ్యేవరకు మనవెంట బాలసాహిత్యం ఎలా అంటిపెట్టుకొని ఉంటుంది?

ఈ) ఈ పాఠ్యభాగ రచయితను గురించి రాయండి.

## IV. పదజాలం



**1. కింది జంటపదాలను జతపరచండి.**

| | | | | |
|---|---|---|---|---|
| అ) | ఆట | 1) | ద్వేషాలు | (      ) |
| ఆ) | కథలూ | 2) | మతాలు | (      ) |
| ఇ) | ఈర్ష్య | 3) | తగ్గులు | (      ) |
| ఈ) | కుల | 4) | తాళాలు | (      ) |
| ఉ) | హెచ్చు | 5) | తునుము | (      ) |
| ఊ) | తప్పట్లు | 6) | పాటలు | (      ) |
| ఋ) | అనుము | 7) | గాథలు | (      ) |





ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

2. పాఠంలోని 'లు'తో అంతమయ్యే బహువచన పదాలు రాయండి. వాటితో సొంతవాక్యాలు రాయండి.



| | | సొంతవాక్యం |
|---|---|---|
| ఉదా: ఆటలు | : | ఆటలాడడం వల్ల ఆనందం కలుగుతుంది. |
| ______ | : | ______________________________ |
| ______ | : | ______________________________ |
| ______ | : | ______________________________ |
| ______ | : | ______________________________ |
| ______ | : | ______________________________ |
| ______ | : | ______________________________ |
| ______ | : | ______________________________ |

3. పాఠంలోని పదాలతో కింది చక్రాన్ని పూరించండి. వాటితో సొంతవాక్యాలు రాయండి.






ఉదా : నందిలాగ నాలుగేళ్ళు జీవించినా చాలు.

అ) ______________________________

ఆ) ______________________________

ఇ) ______________________________

ఈ) ______________________________

ఉ) ______________________________





https://amaravathiteacher.com

**4. కింది గళ్ళలోనున్న ఆటలను గుర్తించి రాయండి.**

| | | | | |
|---|---|---|---|---|
| కో | చిం | త | మూ | గు |
| తి | త | లు | డు | దా |
| కొ | గిం | జ | లు | గు |
| మ్మ | చె | మ్మ | ప | రు |
| చ్చి | కు | ర్చీ | చె | క్క |

ఉదా : కోతి కొమ్మచ్చి





## V. సృజనాత్మకత



**కింది వానిలో ఒకదానిని చేయండి.**

అ) ప్రాచీనమైన ఆటలను, పాటలను సేకరించి గోడపత్రికలో ఉంచండి.

ఆ) 'మన ఆటలు' అనే శీర్షికతో ఒక వ్యాసం రాయండి.

## VI. ప్రశంస



**కింది వానిలో ఒకదానిని చేయండి.**

అ) బాలవాఙ్మయ పాఠంరచయిత ఎల్లోరాగారిని ప్రశంసిస్తూ, పత్రికలకు లేఖరాయండి.

ఆ) మీరు ఆడే పాత ఆటలను సేకరించి వాటిని పరిరక్షించాలని క్రీడలమంత్రికి లేఖ రాయండి.

## VII. భాషాంశాలు



**1. కింది పదాలను విడదీయండి.**

ఉదా॥ రాముడతడు = రాముడు + అతడు = (డ్ +) ఉ + అ = డ

అ) అతడెక్కడ = ______________ = ______________

ఆ) మనమున్నాము = ______________ = ______________

ఇ) మనసైన = ______________ = ______________

ఈ) ఎవరిచ్చారు = ______________ = ______________

హ్రస్వ 'ఉ' కారానికి (ఉత్తు' కు) అచ్చు కలిసినప్పుడు, ఉకారం లోపించి, పరాచ్చు నిలుస్తుంది. దీన్నే **"ఉత్వసంధి"** అంటారు.

**'ఉత్తు'**కు 'అచ్చు' పరమైనప్పుడు సంధి నిత్యం. ('నిత్యం' అంటే తప్పక జరుగుతుంది అని అర్థం).



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books



**2. ఈ కింది పదాలను కలిపి, మార్పును చర్చించండి.**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| ఉదా॥ ఏనాడు + ఏ శిల్పి | = | (డ్ +) ఉ + ఏ | = | దే | = | ఏనాడే శిల్పి |
| అ) గోపురము + అది | = | ________ | = | ____ | = | ____ |
| ఆ) మోగును + అంట | = | ________ | = | ____ | = | ____ |
| ఇ) కొనసాగవు + ఇపుడు | = | ________ | = | ____ | = | ____ |
| ఈ) మలినము + ఐన | = | ________ | = | ____ | = | ____ |



## ప్రాజెక్టు పని

**మీ అమ్మమ్మ / నానమ్మ / తాతయ్యలు లేదా వారి వయసు ఉండే పెద్దవాళ్ళను అడిగి వాళ్ళ చిన్నప్పుడు ఆడిన ఆటలను గురించి తెలుసుకొని వాటిని చార్టుమీద రాయండి.**



## నేనివి చేయగలనా..?



| | | |
|---|---|---|
| 1. | బాలవాఙ్మయం గురించి సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 2. | భావాలకు అనుగుణంగా గేయాలను గుర్తించగలను. | ఔను / కాదు |
| 3. | బాలసాహిత్యం గురించి, బాలల గేయాల గురించి సొంతమాటల్లో రాయగలను. | ఔను / కాదు |
| 4. | ప్రశంసా పూర్వకమైన లేఖలు రాయగలను. | ఔను / కాదు |

*"అసహనం మనిషి ప్రగతికీ, స్నేహానికీ అవరోధం."*



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

యూనిట్ IV

# 11. వైజ్ఞానిక కబుర్లు

**ఆలోచించండి - మాట్లాడండి**




- రెక్కలువస్తే విద్యార్థులు ఏం చేస్తారో ఊహించి మాట్లాడండి.
- కాలయంత్రంలో గగనతలంలో మీరు విహరిస్తే ఏం చేస్తారో ఊహించి చెప్పండి.
- మిమ్మల్ని మీరు విమానాన్ని కనిపెట్టిన రైట్ సోదరులలో ఒకరుగా ఊహించుకోండి. విమానాన్ని తయారుచేసిన వెంటనే మీరేం చేస్తారో ఊహించి చెప్పండి.

**ఉద్దేశం:** విద్యార్థులలో ఆలోచనాశక్తిని పెంపొందించడం, సైన్సు సంగతులమీద ఆసక్తి కలిగించడం. ఈ పాఠం ఉద్దేశం.

**విద్యార్థులకు సూచనలు:**

1. పాఠం చిత్రాల గురించి మాట్లాడండి. 93వ పేజీలో పిల్లలు కుర్చీలో కూర్చున్న వ్యక్తితో ఏ ఏ ప్రశ్నలు అడిగి ఉంటారో చెప్పండి.
2. పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాలకింద, వాక్యాలకింద గీతలు గీయండి.
3. అర్థంకాని పదాలను, వాక్యాలను గుర్తించి మీ మిత్రులతో చర్చించండి.
4. పాఠ్యపుస్తకం చివరన ఉన్న 'అర్థాల పట్టిక' చూసి తెలియని పదాల అర్థాలను తెలుసుకోండి.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books





రాఘవవాళ్ళ బాబాయి వచ్చాడనగానే పిల్లలందరికీ ఎక్కడలేని సంతోషం. ఆయనను పిల్లలంతా 'సైన్సు మామయ్య' అని ప్రేమగా పిలుచుకుంటారు. ఆ రోజు కూడా పొద్దున్నే బిలబిలా పిల్లలంతా రాఘవ ఇంటికి చేరారు. మామయ్యతో కబుర్లకోసం. వాళ్ళ కబుర్లేమిటో వాళ్ళ మాటల్లోనే విందాం–

మామయ్య : పిల్లలూ! ఈ రోజు పాఠశాలలకు సెలవు ఇచ్చారా? అంతా తీరికగా చేరారు.

రాజు : అవును మామయ్యా! ఈ రోజు మా స్కూలు పిల్లలంతా సినిమా చూడడానికి వెళుతున్నాం. 'గ్లోబల్ వార్మింగ్' అనే సినిమానట. ఇంకా సమయం ఉందని మేమంతా ఇక్కడికి వచ్చాం. అసలు గ్లోబల్ వార్మింగ్ అంటే ఏమిటి మామయ్యా?

మామయ్య : మామూలుగా భూమ్మీద ఉష్ణోగ్రత ఒక క్రమపద్ధతిలో ఉంటుంది. అది అలా ఉండటంవల్లనే మనం చక్కగా జీవించగలుగుతున్నాం. ఈ ఉష్ణోగ్రత మన అవసరాలను మించి ఉండటాన్నే గ్లోబల్ వార్మింగ్ అంటాం.



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

రాఘవ : అంటే భూమి అతిగా వేడెక్కడమేనా?

మామయ్య : అవును.

సౌమ్య : అయితే! భూమి అతిగా వేడెక్కడానికి కారణం ఏమిటి మామయ్యా?

మామయ్య : చాలా కారణాలున్నాయి. భూమి చుట్టూ ఓజోన్ అనే పొర భూమికి రక్షణ కవచంలా పనిచేస్తుంది. ఈ ఓజోన్‌పొర కరగడంవల్ల భూమి వేడెక్కుతుంది. ఇంతేకాక పర్వతాలు విరజిమ్మే లావా, ధూళికణాలు, కార్చిచ్చు, ఫ్యాక్టరీలు, వాహనాలు ఇలాంటివన్నీ భూమి ఉష్ణోగ్రతను పెంచుతున్నాయి.

సుమన్ : పెరుగుతున్న ఉష్ణోగ్రతను తగ్గించడానికి మనం ఏమైనా చేయవచ్చా?

మామయ్య : ఎన్నో చేయవచ్చు. చెట్లను పెంచాలి. ప్రజలకు అన్ని విషయాలూ చెప్పి చైతన్యవంతులను చెయ్యాలి. అందుకే మీకు సినిమా చూపిస్తున్నారు. తెలిసిందా?

రాధిక : నిన్న ఇంట్లో టీవీలో సినిమా చూస్తుంటే, మా నాన్న అలా టీవి దగ్గరగా కూర్చోని చూడడం కళ్ళకు మంచిది కాదన్నాడు. నిజమేనా మామయ్యా?

మామయ్య : చూడగూడదు. టీవీలోని దృశ్యాలు ఎప్పటికప్పుడు మారుతుంటాయి. దీనివల్ల కాంతిస్థాయి హెచ్చుతగ్గులకు గురౌతుంది. టీవీ నుండి విడుదలయ్యే కిరణాలవల్లకూడా కళ్ళకు హాని కలుగుతుంది.

సుమన్ : సినిమా థియేటర్‌లో ఇలాంటి కిరణాలు ఉండవుకదా! మామయ్యా?

మామయ్య : అవును. టీవీనుంచి విడుదలయ్యే కిరణాలు సూటిగా కళ్ళకు తాకడంవల్ల హాని కలుగుతుంది. అందుకే చీకట్లో తదేకంగా టీవీ చూడవద్దు. టీవీకి అతిదగ్గరనుంచి చూడవద్దు.

వైష్ణవి : చీకటి అంటే గుర్తొచ్చింది పిల్లులు చీకట్లోగూడా చూడగలుగుతాయంటారు. నిజమేనా మామయ్యా?

మామయ్య : నిజమే! అలా చూడడానికి కారణం దాని కంటి నిర్మాణమే. పిల్లి కంటిపాపని వెడల్పుచేసి చూడగలదు. దాని కంటి అమరిక ఎక్కువ కాంతిని చూసేలా ఉంటుంది. కాంతి పిల్లి కనుగుడ్డుమీద ప్రసరించినప్పుడు ఆ దృశ్యం మనలాగా చెదిరిపోదు. దానికంట్లో ప్రత్యేకమైన భాగాలుంటాయి. వీటిని రాడ్ అంటారు.

సుమన్ : ఆ రాడ్ వల్లే అవి చీకట్లో చూడగలుగుతాయా?

మామయ్య : అవును.

ప్రసాద్ : ఈ సంగతి వింటే మన కంట్లో కూడా అవి ఉంటే బాగుండుననిపిస్తుంది.

రాజు : ఔను. కరెంట్ లేకున్నా మనం చీకట్లో హాయిగా చదువుకోవచ్చు! (అంతా నవ్వుతారు).

మామయ్య : నవ్వండి.. నవ్వండి.. హాయిగా నవ్వండి.. అలా నవ్వురావడానికి కారణం తెలుసా మీకు?

కౌశిక్ : ఏదైనా జోక్ వింటే నవ్వొస్తుంది.

మాధవ : జోక్ విన్నా నవ్వొస్తుంది. ఏదైనా హాస్యసన్నివేశం చూసినా నవ్వొస్తుంది కదూ!

మామయ్య : ఔను. ఏదైనా జోక్ విన్నా, హాస్యసన్నివేశం చూసినా మన మెదడులోని ఒక నాడికి ప్రేరణ కలుగుతుంది. దీనివల్ల నవ్వొస్తుంది. మెదడులోని ఒక భాగం ముఖంలోని నవ్వేభాగాన్ని, మరోభాగం నవ్వు శబ్దాన్ని ప్రేరేపిస్తాయి. నవ్వడంవల్ల నాడులన్నీ ఉత్తేజం పొందుతాయి. మెదడు చురుగ్గా పనిచేస్తుంది. చక్కటి ఆరోగ్యానికి హాయిగా నవ్వాలి. ఒకసారి అంతా నవ్వండి చూద్దాం!

(అంతా నవ్వుతారు)



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

రాజేశ్ : ఇప్పుడు మా నాడులన్నీ ఉత్తేజం పొందుతున్నాయా మామయ్యా!

మామయ్య : అవును. రాజేశ్! అందరూ నవ్వుతుంటే నువ్వేమిటి, అదోలా ముఖం పెట్టావ్? ఏమయింది?

రాజేశ్ : నా చేతికి దోమకుట్టింది. ఇదిగో చూడండి. కుట్టినచోట దద్దురుకూడా వచ్చింది.

(అంతా రాజేశ్‌వైపు చూస్తారు)

మామయ్య : ఆ దోమ అలా ఎందుకు కుట్టిందో తెలుసా?

రాజేశ్ : రక్తం తాగడానికి.

మామయ్య : నిజమే! కాని దానికి రక్తం ఎందుకో తెలుసా?

(అంతా ఒకరిముఖం ఒకరు చూసుకుంటారు)

మామయ్య : ఆ కుట్టింది ఆడదోమ. ఆడదోమ శరీరంలో ఫలదీకరణం చెందిన అండాలకు కావలసింది ఒక రకమైన సొన. సొనను ఉత్పత్తి చేయాలంటే ప్రొటీన్లు కావాలి. ఈ ప్రొటీన్లు మానవుల జంతువుల రక్తంలో ఉంటాయి. రక్తం సాంద్రత ఎక్కువగా ఉంటుంది కదా! అందుకే దోమ తన నోటిద్వారా జలాన్ని స్రవింపజేసి ఆ రక్తాన్ని పలచగా చేస్తుంది. అందుకే అది కుట్టినచోట దురదగా ఉండి దద్దురు వస్తుంది.

రాజు : చిన్ని దోమ వెనక ఇన్ని సంగతులున్నాయన్నమాట! ఇవన్నీ వింటుంటే నిజంగా ఎంతో ఆశ్చర్యం వేస్తుంది.

మామయ్య : చిన్ని దోమ దగ్గరి నుంచి అంతరిక్షందాకా జరిగేవన్నీ అద్భుతాలే! ఆశ్చర్యాన్ని కలిగించే అంశాలెన్నో ఉంటాయి. ఔనా?

సౌమ్య : ఔను మామయ్యా! అంతరిక్షం అంటే గుర్తొచ్చింది. మానవులు అంతరిక్షంలోకి ఎన్నో ఉపగ్రహాలను పంపి ఎన్నో పరిశోధనలు చేస్తున్నారు.

వైష్ణవి : ఔను! ఈ మధ్య, దూరంగా ఎక్కడో ఉన్న అంగారకునిపైకి ఒక రోవర్‌ను పంపారు. ఆ సంగతి నాకు బాగా నచ్చింది.

మామయ్య : ఆ రోవర్ పేరేంటో చెప్పండి.

(అంతా ఆలోచిస్తూంటారు)

మామయ్య : నేనొక ఆధారం ఇస్తాను. 'శాస్త్రవేత్తలు ఆసక్తిని అంగారక గ్రహానికి పంపారు' ఇప్పుడు చెప్పండి.

వైష్ణవి : ఆసక్తితో పంపారా, ఆసక్తిని పంపారా మామయ్యా?

కౌశిక్ : గుర్తొచ్చింది. 'క్యూరియాసిటీ' అనే రోవర్‌ను పంపారు.





https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

వైష్ణవి : అందుకే మామయ్య 'క్యూరియాసిటీ' (ఆసక్తి) ని అంగారక గ్రహానికి పంపారన్నాడు.

రాధిక : మీ క్లూ బాగుంది మామయ్యా!

(అంతా నవ్వుతారు)



వేణు : మానవులు చాలా కష్టపడి ఉపగ్రహాలను తయారుచేసి పంపుతారు కదా! ఈ ఉపగ్రహాలవల్ల ఏం లాభం మామయ్యా?

మామయ్య : వినండి! ఉపగ్రహాలు మనకు చాలా విధాలుగా ఉపయోగపడతాయి. సమాచార సేకరణకోసం, వాతావరణ వివరాలకోసం ఉపయోగపడతాయి. మీరు చూసే టీవీ కూడా ఉపగ్రహాల సహాయంతోనే నడుస్తుంది. తెలుసా?

రాజు : అంతరిక్షంనుంచి ఈ ఉపగ్రహాలు భూమ్మీద పడిపోవా అంకుల్?

మామయ్య : బాగా అడిగావు. అంతరిక్షంలో పైపైకి వెళ్ళేకొద్దీ భూమికి ఉండే ఆకర్షణశక్తి తగ్గుతుంది. ఈ ఆకర్షణ శక్తినిబట్టి భూమిచుట్టూగల కక్ష్యలో ఉపగ్రహాలను ఉంచుతారు.

సౌమ్య : కక్ష్య అంటే ఏంటి మామయ్యా?

మామయ్య : ఒక క్రమంలో తిరిగే మార్గాన్నే కక్ష్య అంటారు. భూమికక్ష్యలో ఒక వస్తువును వదిలితే అది భూమ్యాకర్షణకులోనై భూమ్మీద పడకుండా భూమిచుట్టూ వేగంగా తిరుగుతుంది.

కౌశిక్ : అయితే అది జారిపడదన్నమాట!

మామయ్య : అన్నమాటే కాదు, ఉన్నమాటే అది!

సుమన్ : సైన్స్ సంగతులు ఎన్ని విన్నా,ఇంకా తెలుసుకోవాలనే అనిపిస్తుంది.

మామయ్య : చిన్నతనంనుంచి ఇలా ఆసక్తిగలవారే పెద్దయిన తరవాత ఎన్నెన్నో వస్తువులు కనిపెట్టారు. మనం చూసే ప్రతి వస్తువు కూడా మొట్టమొదట ఎవరో ఒకరు కనిపెట్టిందే కదా!

రాధిక : వాళ్ళూ మేధావులే నన్నమాట!

మామయ్య : అవునుకదా! మీరు కూడా బాగా చదువుకొని ఎన్నో కనిపెట్టాలి. మనం మరిచేపోయాం. మీ సినిమాకి టైం కావస్తుంది. అంతా వెళ్ళండి. ఒక్క సంగతి. సినిమా చూసి వచ్చాక 'గ్లోబల్ వార్మింగ్' గురించిన సంగతులు మీరే నాకు చెప్పాలి. సరేనా!

అంతా : అలాగే, ధన్యవాదాలు మామయ్యా! వస్తాం.

(అంతా వెళతారు)


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

## ఇవి చేయండి

### I. వినడం-మాట్లాడడం



1. గ్లోబల్ వార్మింగ్‌వల్ల కలిగే నష్టాలేవి?
2. టీవీ చూడడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?
3. నవ్వు ఎలా వస్తుంది?
4. ఉపగ్రహాలవల్ల లాభాలేవి?

### II. చదవడం, అవగాహన చేసుకోవడం

**1. కింది గల్పిక చదవండి. ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**



సిద్ధరామయ్య గొప్ప శాస్త్రవేత్త. కుంటివాళ్ళు ఉపయోగించే అద్భుత సాధనాన్ని కనిపెట్టాడు. ప్రపంచదేశాలన్నీ ఆయన కనిపెట్టిన వస్తువు అద్భుతంగా ఉందని మెచ్చుకొన్నాయి. భారతదేశం పద్మభూషణ అవార్డును ప్రకటించింది. పత్రికలు అన్నీ పొగిడాయి.

రోడ్డుమీద నడుస్తూఉన్న సిద్ధరామయ్య తనవైపు వడివడిగా వస్తున్న ఒక పేదవాడిని గమనించాడు. ఆయన కుంటుతూ కుంటుతూ వచ్చి సిద్ధరామయ్య కాళ్ళమీద పడి నమస్కరించాడు. జేబులన్నీ తడిమి ఎన్ని రోజుల నుండో నలగకుండా పెట్టుకొన్న పదిరూపాయలు నోటును తీశాడు. "మీరు చేసిన గొప్ప పనిని విన్నాను. ఏమీ లేనివాణ్ణి. ఇది నా బహుమతి తీసుకోండి" అంటూ పదిరూపాయల నోటును చేతిలో పెట్టాడు.

"నేను పొందిన ఎన్నో అవార్డుల కంటే కూడా నీ బహుమతి తృప్తినిచ్చింది" అంటూ నోటును మడత పెట్టకుండా జేబులో పెట్టుకున్నాడు సిద్ధరామయ్య.

అ) సిద్ధరామయ్యను పత్రికలు ఎందుకు పొగిడాయి?

ఆ) పేదవాడు బహుమతి ఎందుకు ఇచ్చాడు?

ఇ) సిద్ధరామయ్యకు ఆ బహుమతి ఎందుకు బాగా తృప్తిని కలిగించింది?

**2. పాఠ్యాంశంలోని సైన్సుకు సంబంధించిన పదాలను పట్టికగా రాయండి.**

| | | | | |
|---|---|---|---|---|
| ఉదా: ఓజోన్ | | | | |
| | | | | |
| | | | | |
| | | | | |



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

## III. స్వీయరచన



**1. కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాలలో సమాధానాలు రాయండి.**

అ) 'గ్లోబల్ వార్మింగ్' పెరగడానికి గల ఒక కారణాన్ని వివరించి దాని పరిష్కారం రాయండి.

ఆ) గ్రహాల ఆకర్షణ శక్తిని గురించి చదివారు కదా! గోడకు వేసిన బంతి తిరిగి మనవద్దకే వస్తుంది. కారణం ఏమిటో తెలుసుకొని రాయండి.

ఇ) పాఠ్యాంశంలో మీకు నవ్వు తెప్పించిన ఒక సన్నివేశాన్ని తెలపండి.

ఈ) ఉష్ణోగ్రత ఎక్కువైనప్పుడు మన శరీరంలో కలిగే మార్పులను గురించి రాయండి.

ఉ) పాఠ్యాంశంలో నీకు నచ్చిన ఒక అంశాన్ని గురించి తెలుపుతూ కారణాలు రాయండి.

ఊ) ఏదైనా ఒక వైజ్ఞానిక ప్రశ్నను ఊహించి ప్రశ్నకు జవాబును రాయండి.

**2. కింది ప్రశ్నలకు పదేసి వాక్యాలలో సమాధానాలు రాయండి.**

అ) 'పర్యావరణ పరిరక్షణ' గురించి సొంతమాటల్లో వ్యాసం రాయండి.

ఆ) పాఠ్యాంశంలో నీకు నచ్చిన ఒక అంశాన్ని గురించి తెలుపుతూ కారణాలు రాయండి.

## IV. పదజాలం



**1. కింది వాటిలో ఏవైనా రెండు పదాలను ఒకే వాక్యంలో ఉపయోగించి సొంతవాక్యాలు రాయండి.**

అ) రక్షణ కవచం　　ఆ) ఓజోన్‌పొర

ఇ) నాడులు　　ఈ) ప్రేరణ

ఉ) దృశ్యాలు　　ఊ) జ్ఞాపకం

**2. పిల్లిలాగ ఇతరజీవులేవైనా చీకట్లో చూడగలవా? తెలపండి.**

## V. సృజనాత్మకత



**భూమి మీద ఉన్న మానవుల్లో కొందరు ఉపగ్రహం సహాయంతో ఇంకొక గ్రహం మీదకి వెళ్ళారు. అక్కడ ఉన్న మానవులు చాలా వింతగా ఉన్నారు. వీరు ప్రతిదానికీ తమదగ్గరున్న రోబోలమీద ఆధారపడతారు. వాళ్ళు మానవులను చూసి ఆశ్చర్యపోయారు. ఆ గ్రహంమీది మానవులు, భూమినుండి వెళ్ళిన మానవులతో ఏం మాట్లాడి ఉంటారో ఊహించండి. సంభాషణల రూపంలో రాయండి.**

## VI. ప్రశంస



**1. కింది వాటిలో ఒకటి చేయండి.**

అ) ఎవరైనా ఒక గొప్ప శాస్త్రవేత్తను గురించి తరగతిలో ఉపన్యసించండి.

ఆ) 'నేనే ఒక శాస్త్రవేత్తనైతే' అనే అంశంమీద మాట్లాడండి.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

## VII. భాషాంశాలు



**1. కింది పదాలను విడదీసి రాయండి.**

ఉదా: వికసింపకున్న = వికసింపక + ఉన్న

అ) తరువులెల్ల = ________ + ________

ఆ) రాలకున్న = ________ + ________

ఇ) లోపమొక్కింత = ________ + ________

ఈ) కడలెల్ల = ________ + ________

ఉ) లోకమంతయు = ________ + ________



**2. కింది వాక్యాలు ఏ పురుషలో ఉన్నాయో గుర్తించి రాయండి.**

అ) నేను ఉదయం మేలుకొంటాను.

ఆ) మీరు ఎప్పుడూ మంచే పలకండి.

ఇ) మా ఊరు ధరూరు.

ఈ) అవన్నీ ఎండిపోయాయి.

ఉ) ఆయన మహనీయులు.



♦ **కింది పదాల్లో ఏయే పురుషలను సూచించే పదాలున్నాయో గుర్తించి పట్టిక తయారుచేయండి.**

అతను, మనం, ఆ, వీరు, నా, ఆమె, ఆయన, మా, మీరు, వారు, నువ్వు, ఆవిడ, అది, అవి, ఇవి, మీ, ఈయన, ఈవిడ, ఇది, ఇతను, నీ, నేను, వాళ్ళు, వీళ్ళు, ఈమె.

**3. కింది వాటిని గమనించండి.**



తెల్లగుఱ్ఱం, నాలుగుదిక్కులు, మాయిల్లు, అన్నదమ్ములు

వీటిలో



అ) తెల్లగుఱ్ఱం → తెల్ల, గుఱ్ఱం

ఆ) నాలుగు దిక్కులు → నాలుగు, దిక్కులు

ఇ) మాయిల్లు → మా, ఇల్లు

ఈ) అన్నదమ్ములు → అన్న, తమ్ముడు

} అనే రెండు అర్థవంతమైన పదాలు ఉన్నాయి.

ఇలా అర్థవంతమైన చిన్న పదాలు కలిసినప్పుడు ఏర్పడ్డ పెద్దమాటనే **"సమాసం"** అని అంటారు.



https://amaravathiteacher.com

♦ **కింది సమాస పదాలను పరిశీలించండి.**

అ) ద్వివిధాలు → రెండు సంఖ్యగల విధాలు
ఆ) త్రిరాత్రులు → మూడు సంఖ్యగల రాత్రులు
ఇ) నాలుగెకరాలు → నాలుగు సంఖ్యగల ఎకరాలు
ఈ) దశదిశలు → పది సంఖ్యగల దిక్కులు
ఉ) ద్వాదశాదిత్యులు → పన్నెండు సంఖ్యగల సూర్యులు

ఈ పదాలన్నింటిలోను తొలుత సంఖ్యే కనబడుతూంది కదూ! ఇలా సంఖ్య పూర్వ పదంగా సూచించే సమాసాన్ని "ద్విగుసమాసం" అని అంటాం కదూ!

మీ పాఠాల్లో ఉండే కొన్ని "ద్విగు సమాస" పదాలను వెదికి రాయండి,

**4. అ) కింది సమాసాలను ఉదాహరణలో చూపించిన విధంగా వివరించండి.**

అ) దశావతారాలు - పది (సంఖ్యగల) అవతారాలు
ఆ) ఏడు రోజులు ______________________
ఇ) పది మైళ్ళు ______________________
ఈ) చతుర్వేదాలు ______________________
ఉ) రెండు చీమలు ______________________



## ప్రాజెక్టు పని

**కింది వానిలో ఒకదాన్ని చేయండి.**

అ) శాస్త్రవేత్తలకు సంబంధించిన పత్రికలో వచ్చిన అంశాలను కొన్ని సేకరించండి. ఆల్బంగా తయారుచేయండి.

ఆ) కొందరు శాస్త్రవేత్తల పేర్లను వారు కనిపెట్టిన అంశాలను సేకరించి పట్టిక తయారుచేయండి.



## నేనివి చేయగలనా..?



| | | |
|---|---|---|
| 1. | ఒక సైన్సు అంశం గురించి మాట్లాడగలను. | ఔను / కాదు |
| 2. | పర్యావరణం గురించి, ఉపగ్రహాలవల్ల కలిగే ప్రయోజనాల గురించి సొంతవాక్యాలలో రాయగలను. | ఔను / కాదు |
| 3. | పాఠ్యాంశం ధారాళంగా చదవగలను. | ఔను / కాదు |
| 4. | ఊహించి శాస్త్రీయ అంశాలతో సంభాషణలు రాయగలను. | ఔను / కాదు |

*"మనం చేసే అన్ని వృథాలలోకీ
అత్యంత ఖరీదైనది కాలహరణం."*

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

# యూనిట్ IV ఉత్తర కుమార ప్రగల్భాలు చదువు-ఆనందించు

డాబుకు పోయినా, డంబాలు కొట్టినా, ఈ పలుకుబడిని ఉపయోగిస్తాం.

ఉత్తరుడు (ఉత్తర కుమారుడు) విరాటరాజు ఏకైక సుపుత్రుడు. అజ్ఞాతవాస సమయంలో పాండవులు మారు వేషాలతో, మారుపేర్లతో విరాటరాజు కొలువులో తలదాచుకున్నారు. పాండవులు విరాటరాజు కొలువులో ఉండి ఉంటారనే అనుమానంతో కౌరవులు విరాటరాజు దక్షిణం వైపున గోవులను ముట్టడించారు. విరాటుడు సైన్యమంతటితో అక్కడికి వెళ్ళాడు.

అంతలో గోపాలకులు వచ్చి, కౌరవులు ఉత్తర దిశనుండి వచ్చి గోవులను తోలుకుపోతున్నారని ఉత్తరుడితో మొరపెట్టుకున్నారు.

"తగిన సారథి లేడు, ఉంటేనా, కౌరవసేనను చీల్చి చెండాడి, గోవులను కాపాడగలను" అంటూ కోటలోని స్త్రీల ముందు కోతలుకోశాడు ఉత్తరుడు. సారథి లేడనుకోవడం మారువేషంలో, మారుపేరుతో (సైరంధ్రిగా మాలిని పేరుతో) ఉన్న ద్రౌపది విని, బృహన్నలకు సారథ్యం తెలుసునని అతనికి చెప్పింది. "నాలాంటి వీరునకు ఆటపాటలు నేర్పుతూ బతికే ఆ ఆడంగి బృహన్నలా సారథి?" అన్నాడు ఎగతాళిగా ఉత్తరుడు. సైరంధ్రి బృహన్నల సారథ్యాన్ని గూర్చి గొప్పగా పొగిడింది. చివరకు ఒప్పుకుని బృహన్నలను (అర్జునుడిని) సారథిగా నియమించుకొని రథం ఎక్కి యుద్ధానికెళ్ళాడు ఉత్తరుడు. అక్కడ శత్రుసేనలోని అతిరథులనూ, మహారథులనూ చూసి వణికిపోయాడు. తనకు భయంగా ఉందనీ రథాన్ని వెనక్కు తిప్పమనీ బృహన్నలను వేడుకున్నాడు. బృహన్నల అలా చేయలేదు. ఉత్తరుడు రథం నుండి దూకి పారిపోతూ ఉండగా. బృహన్నల అతడిని పట్టుకొచ్చి సారథిగా ఉండమనీ, తాను యుద్ధం చేస్తాననీ చెప్పాడు.

అప్పటికి పాండవుల అజ్ఞాతవాసపు గడువుకూడ పూర్తి అయింది. బృహన్నల మాటలకు ఉత్తరుడు ఆశ్చర్యపోయాడు. చేసేదిలేక, బృహన్నలకు సారథ్యం చేయటానికి ఒప్పుకున్నాడు. అప్పుడు బృహన్నల తాను శమీ వృక్షంపై దాచి ఉంచిన గాండీవాన్ని చూపించి, దాన్ని తీసుకురమ్మని ఉత్తరునికి చెప్పాడు.

శవంవలె కన్పిస్తున్న ఆ గాండీవాన్ని ముట్టుకోవటానికి ఉత్తరుడు భయపడి వణికిపోయాడు; ఆ గాండీవాన్ని గురించి బృహన్నల వివరంగా చెప్పి, తానెవరో చెబితేగాని ఉత్తరుడు బృహన్నల ఎవరో గ్రహించలేకపోయాడు.

అర్జునుని దేవదత్త శంఖం ధ్వనికి ఉత్తరుడు భయపడి స్పృహ తప్పి పడిపోయాడు. బృహన్నల అతడిని లేపి కూర్చోబెట్టి, యుద్ధం చేసి గెలిచాడు.

ఆనాటి ఉత్తరకుమారుని పేరుతో ఈనాటికి, మనం ఎందరినో పిలుస్తూనే ఉన్నాం. నిజానికి ఆకాలంలో ఆ ఉత్తరుడు ఒక్కడే. ఈ కాలంలో ఎందరో ఉత్తర కుమారులు.



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

యూనిట్ IV

# 12. సమ సమాజం

– తుమ్మల సీతారామమూర్తి చౌదరి

## చదవండి-ఆలోచించండి-మాట్లాడండి

ధర్మయ్య సత్యం, న్యాయం తప్పని కష్టజీవి. కూలిపని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ధర్మయ్య తండ్రికి జబ్బుచేయగా దగ్గరలోఉన్న ఇందూరు ఆసుపత్రికి తీసుకు వెళ్ళాడు. "వ్యాధి చాలాముదిరింది. వెంటనే ఆపరేషన్ చేయాలి. లేకుంటే ప్రాణానికే ప్రమాదం" అన్నాడు వైద్యుడు. ధర్మయ్య భార్యసొమ్ములు అమ్మి డబ్బు తెచ్చినా, మరో ఐదువేలు కావాలన్నాడు డాక్టరు. ధర్మయ్య వాళ్ళ వీధిలో శ్రీమంతుడైన లక్ష్మీపతి దగ్గరకు వెళ్ళి "లక్ష్మీపతిగారూ! అయిదు వేలు అప్పివ్వండి. త్వరలోనే వడ్డీతోసహా తీరుస్తాను" అని ప్రాధేయపడ్డాడు. "తినడానికి తిండిలేనివాడివి అప్పెలా తీరుస్తావ్? అని కసిరి పంపించాడు లక్ష్మీపతి. ధర్మయ్య వారినీ వీరినీ అడిగి దిక్కుతోచక ఏడుస్తూ ఉ ఒంటే... వినయ్ అనే విద్యార్థిచూసి చలించిపోయాడు. ఆ విషయంవారి తండ్రికి చెప్పాడు. "పాపం! ధర్మయ్య చాలా మంచివాడు. సహాయం చేయండి నాన్నా" అన్నాడు. వినయ్ తండ్రి కూడా ధనవంతుడు, పేదలపట్ల ఆదరభావం కలవాడు. సహాయంచేశాడు. దాంతో ధర్మయ్య తండ్రికోలుకున్నాడు.

**ప్రశ్నలు:**

1. ధర్మయ్య ఎలాంటి వ్యక్తి?
2. లక్ష్మీపతి స్వభావం ఎటువంటిది?
3. ధర్మయ్యకు సహాయం చేసిందెవరు? అతనెలాంటివాడు?
4. వినయ్ స్థానంలో మీరుంటే ఏం చేస్తారు?

**ఉద్దేశం:** ధనిక, పేద భావన లేని సమసమాజ స్థాపనకు కృషి చేయాలని తెలియచెప్పడమే ఈ పాఠం ఉద్దేశం. ఈ పాఠం "యుగకవిత" లోనిది.

❋ గుర్తు గల పద్యాలు కంఠస్థం చేయండి.

**విద్యార్థులకు సూచనలు:**

1. పాఠం చిత్రాలను చూసి పద్యభావాలను ఊహించి చెప్పండి.
2. పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాల కింద, వాక్యాల కింద గీతలు గీయండి.
3. అర్థంకాని పదాలను, వాక్యాలను గుర్తించి మీ మిత్రులతో చర్చించండి.
4. పాఠ్యపుస్తకం చివరన ఉన్న 'అర్థాల పట్టిక' చూసి తెలియని పదాల అర్థాలను తెలుసుకోండి.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books



ఒక యింట సిరులు మూల్గుట
యొక యింటన్ బ్రేవులఱచుచుండుట గల నే
లకు శాంతియుఁ, బాషాణము
నకు సంతానంబు నొక్కనాఁడే కలుగున్. 1

ఆఁకటికి మ్రగ్గి చలిదెబ్బ కలమటించి
మొండిరోగాల కవమానములకు లోఁగి
నాగరక లోకమున కొక్క నవ్వు విసిరి
పిలుచుచున్నాఁడు యమునహో! పేదవాడు. 2

ఎవని యెముకలీ మేడల కిటికలయ్యె
నెవని రక్తంబుచే గోడలిట్లు బిగిసె
నతనికా యిట్టి పరమహేయంపు బ్రదుకు
వానికా యిట్టి దుర్మరణానుభూతి. 3





https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

ఈ పేదలు మనవేల్పులు
పాపము! వీరెండి తడిసి పస్తుండి జగం
బాపోవ! గూడు పెట్టెద
రోపికలో వీరి కుద్ది యుండర యెవరున్. 4

పడగ విప్పి తోఁక పైనిల్చి ఫూత్కృతి
ధ్వనులు గ్రక్కు కోడె త్రాఁచు కాదు
కూడులేనివాని కుక్షిలో నెగసిన
చిచ్చు కడిఁది ముప్పు దెచ్చు మహికి. 5

* పరులగోడు సుంత పట్టించుకొననిచో
శాంతి లేదు మనకు నింతయైన
వినుడు! తమ్ములార! విశ్వహితార్థులై
మనుఁడు మంచిబాటఁ గనుఁడు చనుఁడు. 6



* సంపన్నులు తమ బంగరు
గంపలకున్ దాము ధర్మకర్తల యని భా
వింపవలయుఁ బేదల సిరి
పెంపవలయుఁ, ద్రుంపవలయు బిసిడితనమ్మున్. 7

* పసిడి మెండుకొన్న పొంతఅలున్నను
ప్రేమలేనివాఁడు పేదవాఁడె,
రువ్వకాదు గ్రుడ్డిగవ్వ లేకుండిన
నార్తుఁ జూచి కరఁగునతఁడు ధనియె. 8


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

**కవిపరిచయం:**



1. కవిపేరు : తుమ్మల సీతారామమూర్తి చౌదరి
2. జననం-మరణం : 1901-1990
3. జన్మస్థలం : గుంటూరు జిల్లా, రేపల్లె తాలుకా, కావూరు అనే గ్రామం.
4. రచనలు : మహాత్మకథ, ఆత్మార్పణము, రాష్ట్రగానము, ధర్మజ్యోతి, పఱిగపంట, ఉదయగానము, శబల, సర్వోదయగానము, తెనుగునీతి, నేను, పైరపంట మొదలయినవి.
5. బిరుదులు : 'అభినవ తిక్కన', 'తెనుగు లెంక'
6. శైలి : సులభంగా తెలిసేది, మృదుమధురంగా ఉంటుంది.

## పద్యభావములు

1. ఒక ఇల్లు సిరిసంపదలతో తులతూగుతూ ఉంటుంది. మరొక ఇంట్లో ఆకలికేకలు వినిపిస్తూంటాయి. ఇలాంటి చోట శాంతి వర్ధిల్లటం, రాళ్ళకి సంతానం కలగటం ఒక్కసారే జరుగుతాయి. రాళ్ళకు సంతానం కలగటం అసంభవయినట్లే అన్యాయం ఉన్నచోట శాంతిస్థాపన జరగడం కూడా అసంభవమే.
2. ఆకలికి మగ్గిపోయి, చలిదెబ్బకు విలవిలలాడిపోతున్నాడు పేదవాడు. అతన్ని మొండిరోగాలు పట్టివిడవటంలేదు. పైగా అడుగడుగునా అవమానాలే. ఇవన్నీ భరించలేక పేదవాడు ఏడవలేక నవ్వుతూ యముణ్ణి పిలుస్తున్నాడు.
3. పేదవాడు ఎముకలరిగేలా కష్టపడితేతప్ప ఒక భవననిర్మాణం జరగదు. పేదవాడి ఎముకలే భవంతులకు ఇటుకలయ్యాయి. అతడు రక్తం ధారపోస్తేనే గోడలు పటిష్టంగా ఉన్నాయి. అటువంటి పేదవాడు పరమ దయనీయంగా బతుకుతున్నాడు. దారిద్ర్యానికి తట్టుకోలేక దుర్మరణానికి పాల్పడుతున్నాడు.
4. ఈ పేదవాళ్ళు మనకు దేవతలతో సమానం. వీళ్ళు ఎండలో ఎండుతారు. వానలో తడుస్తారు. ఒకపూట తింటారు. మరోపూట పస్తుంటారు. కాని మిగిలిన ప్రజలు తృప్తిపడేలాగ వాళ్ళకు కూడు పెట్టేది వీళ్ళే. ఓపికలో వీళ్ళకు సాటివచ్చేవాళ్ళు ఎవరూ లేరు.
5. పాము విషజంతువు. తాచుపాము మరీ ప్రమాదకరమైనది. అది పడగవిప్పి తోకమీద నిలబడి బుసలుకొడుతున్నప్పుడు దాన్ని సమీపించడం కన్నా ప్రమాదకరమైనది, కూటికి గతిలేనివాని కడుపుమంట.
6. ఇతరుల బాధలను కొంతవరకైనా పట్టించుకోవాలి. ఆ పని చేయకపోతే ప్రజలకు శాంతి ఉండదు. ప్రపంచం మేలు కోరేవారు మంచిమార్గాన్ని ఎంచుకొని దాన్నే అనుసరించాలి.
7. ధనవంతులు ఉదారంగా వ్యవహరించాలి. తమ సంపదకు తాము ధర్మకర్తలుగా ఉంటూ విరివిగా దానధర్మాలు చేయాలి. బీదవారి ఇంట్లో సిరులు కురిసేలా చూడాలి. పిసినారితనాన్ని వదిలిపెట్టాలి.
8. ఎంత బంగారమైనా కొనవచ్చు. ఎన్ని ధనరాశులైనా ఉండవచ్చు. కాని ప్రేమలేకపోతే ఆ వ్యక్తి పేదవాడికిందే లెక్క. తనదగ్గర ఒక్క పైసా లేకపోయినా పేదవాణ్ణి చూసి జాలిపడేవాడు ధనవంతుడే ఔతాడు. అంటే ఉన్నంతలో సాయం చేయాలి అని అర్థం.



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

# ఇవి చేయండి

## I. వినడం-మాట్లాడడం



1. పాఠంలోని పద్యాలలో ఎవరికి సంబంధించిన విషయాలున్నాయో చెప్పండి.
2. పాఠం ఆధారంగా పేదవారి జీవన విధానం గూర్చి చెప్పండి.
3. పద్యాలు రాగంతో పాడండి. భావం చెప్పండి.
4. పాఠంలో మీకు నచ్చిన అంశమేదో చెప్పండి.
5. ఈ పాఠం ద్వారా కవి ఏం చెప్పదల్చుకొన్నాడు?

## II. చదవడం, అవగాహన చేసుకోవడం



1. కింది భావానికి సరిపడే పద్య పాదాలను పాఠంలో వెతికి ఖాళీల స్థలంలో రాయండి.

అ) పేదవాడు యముణ్ణి పిలుస్తున్నాడు.

______________________________

ఆ) మంచి మార్గాన్ని ఎంచుకొని అనుసరించండి.

______________________________

ఇ) ఎవరి ఎముకలు భవంతులకు ఇటుకలయాయి?

______________________________

ఈ) తిండిలేనివాని కడుపులో మంట.

______________________________

2. కింది చరణాల ఆధారంగా భావంలో ఖాళీలను పూరించండి.



దిన మహోరాత్రములు తెగి ధనాఢ్యున కొకటే
నొనర నిరుపేదకును, వొక్కటే, అవియు

కొరలి శిష్టాన్నములు గొనునాకలొకటే
తిరుగు దుష్టాన్నములు తిను నాకలొకటే

భావం:

పగలు, రాత్రులు ________ ఒకటే ________ ఒకటే ________ రకరకాల రుచులతో భోజనం చేసేవాడి ________ దొరికిన వాటితో ________ చేసేవాడి ________ ఒకటే.



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

3. **పద్యభావాలను చదవండి. సరయిన భావంతో ఖాళీలు పూరించండి.**

అ) ______________________ విలవిలలాడిపోతున్నాడు పేదవాడు.

ఆ) పేదవాడు రక్తం ధారపోస్తేనే ______________________

ఇ) ఓపికలో వీరికి ______________________ ఎవరూ లేరు.

ఈ) ఇతరుల బాధలను ______________________

ఉ) తన దగ్గర ఒక్కపైసా లేకపోయినా ______________________

4. **కింది ప్రశ్నలకు పాఠం చదివి జవాబులు రాయండి.**

అ) పేదవాడు యముణ్ణి ఎందుకు పిలుస్తున్నాడు?

ఆ) పేదవాని బతుకు ఎలా ఉంది?

ఇ) పేదవారి ఓపిక ఎలాంటిది?

ఈ) ధనవంతులు ఎలా వ్యవహరించాలి?

ఉ) ఆకలిమంట ఎలాంటిది?

## III. స్వీయరచన



1. **కింది ప్రశ్నలకు ఐదు వాక్యాల్లో సమాధానాలు రాయండి.**

అ) 'పేదవాళ్ళు దేవతలతో సమానం' అన్న కవి మాటలగురించి మీ అభిప్రాయం ఏమిటి?

ఆ) నాడు-నేడు పేదవాడు మృత్యువును ఆహ్వానించడానికి కారణాలేవో ఊహించి రాయండి.

ఇ) 'మంచిబాటఁ గనుడు చనుఁడు' అన్న కవి మాటల్ని ఎలా సమర్థిస్తారు?

ఈ) 'ఇబ్బంది పడుతున్న 'పేదవాళ్ళు ఎదురైతే' మీరెలాస్పందిస్తారు?

ఉ) 'అతనికా యిట్టి పరమహేయంపు బ్రదుకు' అని కవి ఎందుకన్నాడో రాయండి.

2. **కింది ప్రశ్నలకు పది వాక్యాలలో సమాధానాలు రాయండి.**

అ) పేదల జీవితాన్ని గురించి కవి తెలిపిన అంశాలను సొంతమాటల్లో రాయండి.

ఆ) నువ్వే ధనవంతుడవైతే పేదల విషయంలో ఎలా ప్రవర్తించాలనుకుంటున్నావో సొంతమాటల్లో రాయండి.

ఇ) పేదలకు సంబంధించి మీకెదురైన సంఘటనను సొంతమాటల్లో రాయండి.

## IV. పదజాలం



1. **కింది వాక్యాలలో గీతగీసిన పదానికున్న సమానార్థాన్ని మరో సందర్భంలో ప్రయోగించండి.**

ఉదా:- రహీం రంజాన్ మాసంలో <u>ఉపవాసం</u> ప్రార్థనలు చేస్తాడు.

ఆయన <u>ఉపవాసం</u> ఉండి అయినా ఇతరులకు అన్నం పెట్టాలనుకుంటాడు.



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

అ) ఎల్లారెడ్డి గ్రామంలో ఆర్తులు ఎందరో ఉన్నారు.

ఆ) సంపన్నులకు పేదవారి పట్ల దయను ఉండాలి.

ఇ) ఎందరో అభాగ్యులు పరమ హేయమైన జీవనం గడుపుతున్నారు.

ఈ) ఎల్లప్పుడూ పరహితాన్నే కోరాలి.

**2. కింది వాక్యాలలో గీతగీసిన పదానికి అదే అర్థాన్నిచ్చే పదాలున్నాయి. వాటిని గుర్తించి కుండలీకరణంలో (        ) రాయండి.**

ఉదా:-అ) సిరి కలవారు సంపత్తి లేనివారిపట్ల ఉదారంగా వ్యవహరించాలి. వారి సంపద దొంగల పాలయినది. (సంపత్తి, సంపద)

అ) పసిడి సొమ్ములు ధరించాలని పైడి నగలు చేయించుకుందామనుకున్నారు. కాని బంగారం ధర బాగా పెరిగింది. (        )

ఇ) 'వేల్పు' ను భక్తితో ఆరాధిస్తారు. గుళ్ళో దేవుడికి సేవలు చేస్తారు. మానవులకు సేవచేయటం దైవానికి సేవచేయటం వంటిదే. (        )

ఈ) అతనిది పాషాణ హృదయం. రాయిలా కఠినమైనది కాబట్టి ఎంతకీ కరగదు. శిలాహృదయులు పేదలను చూసి జాలిపడరు.

ఉ) లోకంలో సత్యం పలికేవారున్నారు. ఆ జగంలోనే అసత్యమాడేవాళ్ళూ ఉన్నారు. జగత్తులో అనేక రకాల మనుషులుంటారు. (        )

## V. సృజనాత్మకత



**కింది వాటిలో ఒకదాన్ని చేయండి.**

అ) నిత్య జీవితంలో పేదల కష్టాలను చూస్తున్నారు కదా? వాళ్ళ వివరాలను తెలుపుతూ 'పేదల గాథలు' అనే శీర్షికతో పత్రికల కోసం 'వార్త' రాయండి.

ఆ) పేదరిక నిర్మూలనను గురించి చిన్న ఉపన్యాసం ఇవ్వండి.

## VI. ప్రశంస



**విరాళం సేకరించి అనాథాశ్రమానికి పంపిన విద్యార్థులను ప్రశంసిస్తూ అభినందన సందేశం రాయండి.**

## VII. భాషాంశాలు



**1. గీతగీసిన పదాలను గమనించండి.**

రాము, డేవిడ్, జాన్, కరీం మిత్రులు. వీళ్ళు సెలవులకు హైదరాబాదు వెళ్ళారు.

పైన గీత గీసిన పదాలు పురుషులను గురించి తెలుపుతున్నాయి కదా! ఇలా పురుషులను గురించి తెలిపే పదాలను పుంలింగ పదాలు అంటారు.

♦ ఇప్పుడు మరోరకమైన పదాలు చూడండి.

మంగ, రమ, చాందినీ, సఫియా, షబ్‌నమ్ జూకు వెళ్ళారు అక్కడ ఎన్నోజంతువులను పక్షులను చూశారు.



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books



గీతగీసిన పదాలు స్త్రీలను గురించి తెలుపుతున్నాయి కదా! ఇలా స్త్రీలను గురించి తెలిపే పదాలను స్త్రీలింగ పదాలు అంటారు.

ఈ కింది గీత గీసిన పదాలు గమనించండి.

లలిత్, ఇమ్రాన్ తోటకు వెళ్ళి, అక్కడ మామిడి <u>చెట్టు</u> చూశారు.

పక్కనే <u>గోడ</u>ను ఊతంగా తీసుకొని ఆ <u>వృక్షం</u> ఎక్కారు.

గీత గీసిన పదాలను గమనించారు కదా! ఇలాంటి పదాలు ఆయా ప్రదేశాల్లో కదలకుండా స్థిరంగా ఉంటాయి. ఇలా స్థిరంగా ఉండే వాటిని జడాలు అంటారు. వీటినే నపుంసక లింగపదాలు అంటారు.

**2. మీ పాఠాల ఆధారంగా పుంలింగ, స్త్రీలింగ, నపుంసక లింగ పదాల జాబితాను తయారుచేయండి.**

**3. ఈ కింది పేరాను చదవండి. పుంలింగాలను, స్త్రీలింగాలను, నపుంసక లింగాలను గుర్తించండి.**

సయ్యద్ దావూద్ మియా శంకర్‌ని కలిశాడు. వీళ్ళిద్దరూ డేవిడ్ ఇంటికి వెళ్ళారు. డేవిడ్ చెట్టుకింద కూర్చున్నాడు. వీళ్ళు వచ్చారని కుర్చీలు తెచ్చాడు. కూర్చోమని చెప్పాడు. కింద కూర్చుంటే హాయిగా ఉంటుంది. చాప తెప్పించండి అన్నారు. రమణి చాప తెచ్చింది. అందరూ కూర్చొని మాట్లాడుకుంటూండగా. షబానా 'టీ' పట్టుకొచ్చింది. 'టీ' తాగుతూ దేశకాల పరిస్థితులను గురించి మాట్లాడుకున్నారు.



## ప్రాజెక్టు పని

**కింది వానిలో ఒకదానిని చేయండి.**

అ) 'మానవ సేవే మాధవసేవ' గా భావించిన మదర్ థెరిసా లాంటి వారి వివరాలను సేకరించండి.

ఆ) పేదల కష్టాలు ఇతివృత్తంగా ఉన్న కథలను పాఠశాల గ్రంథాలయ పుస్తకాలలో చదివి ఇతరులకు చెప్పండి.



## నేనివి చేయగలనా..?



| | | |
|---|---|---|
| 1. | పదాల ఆధారంగా కవి ఇచ్చిన సందేశాన్ని చెప్పగలను. | ఔను / కాదు |
| 2. | పద్యాలను చదివి, భావాలను అర్థం చేసుకోగలను. | ఔను / కాదు |
| 3. | అభిప్రాయాలను సొంతమాటల్లో రాయగలను. | ఔను / కాదు |
| 4. | పత్రికలకు వార్తలు రాయగలను. ఉపన్యాసం ఇవ్వగలను. | ఔను / కాదు |

*"సమాజంలో ఇమడలేనివానికి సమాజం సంతోషాన్నివ్వజాలదు."*



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

# అర్థాల పట్టిక

**అ**

అంతిమం = చివర
అదృష్టం = భాగ్యం
అనాథ = ఎవరూలేనివాడు
అనివార్యం = తప్పనిసరి అయినది
అనుమతి = సమ్మతి
అపఖ్యాతి = అపకీర్తి
అభయం = భయంలేనిది, భయంలేకపోవడం
అభిరామ = ప్రియమైన
అమోఘం = గొప్పది; తిరుగులేనిది
అరయు (క్రి.) = తెలుసుకోడం
అల్లకల్లోలం = చెల్లాచెదరు
అసంపూర్ణం = పూర్తిగాలేని

**ఆ**

ఆంతర్యం = అంతరార్థం
ఆత్మస్థైర్యం = మానసిక దృఢత్వం
ఆయాళ్ళ = ఆరోజు
ఆరంభం = మొదలు
ఆవేదన = బాధ
ఆస్థానం = సభ

**ఇ**

ఇంచుక = కొంచెం
ఇల = భూమి

**ఈ**

ఈర్ష్య = అసూయ

**ఉ**

ఉత్కంఠ = తహతహ
ఉల్లాసపరచడం = సంతోషపరచడం

**ఎ**

ఎరుక = తెలియడం
ఏన్గెదిన్న = ఏనుగుతిన్న

**ఒ**

ఒక్కింత = కొంత, కొద్దిగా
ఒట్టిమాటలు = పనికిరానిమాటలు, ఉత్తిమాటలు
ఓజస్సు = ఉత్సాహం

**క**

కందువ = చిన్న
కడలి = సముద్రం
కడులు = అంచులు
కద్దు = ఉంది
కరతాళధ్వనులు = చప్పట్లు
కపటం = మోసం
కలహం = యుద్ధం, ఘర్షణ
కలత = బాధ
కల్తీ = కలుషితం


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

కల్ల = అబద్ధం
కళారహితం = కళ (అందం) లేకపోవడం
కాక = వేడి
కానుక = బహుమతి
కాయకష్టం = శారీరక కష్టం
కార్యం = పని
కారాగారం = చెరసాల
కాళం = పాము
కిటుకు = రహస్యం, గుట్టు
కీర్తి = మంచిపేరు, గౌరవం
కుంది = రాతికుదురు
కృతజ్ఞత = చేసినమేలు మరవకపోవడం
కొండ = పర్వతం
కొండెలు = చాడీలు
కోన = అడవి
కోల్పోవు = పోగొట్టుకొను
కోకొల్లలు = అనేకం

గ

గగనం = ఆకాశం
గణం = గుంపు
గృహం = ఇల్లు
గాడ్పు = గాలి
గాయాలు = దెబ్బలు
గిట్టని = నచ్చని
గిత్త = పిల్లలు ఊదుకొనేపీక
గుదిబండ = పశువుల మెడకు కట్టే కఱ్ఱ

చ

చాటు (క్రి.) = వెల్లడించడం
చికిత్స = రోగానికి చేసే ప్రతిక్రియ మాన్పడం
చిహ్నం = గుర్తు
చెట్టపట్టాల్ = చేయి చేయి కలుపుకొని
చెన్ను = అందం
చెర = బందీఖానా, జైలు, కారాగారం

జ

జాడ = గుర్తు
జాతం = పుట్టుక
జేజేలు = ప్రశంసలు

త

తనయుడు = కుమారుడు
తరువు = చెట్టు
తలంపు = ఆలోచన
తారలు = నక్షత్రాలు
తెరపగాలి = చల్లగాలి
త్రోవ = దారి

ద

దర్శనం = చూడడం
దళం = సమూహం, ఆకు
దిట్ట = సామర్థ్యం గలవాడు, గట్టివాడు
దివి = ఆకాశం, స్వర్గం
దివ్వె = దీపం



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

దూఱడం = నిందించడం
ద్వేషం = పగ
దొడ్డ = గొప్ప
దోషం = తప్పు

ధ

ధార్మిక = ధర్మపరమైన, పుణ్యంకలిగించే
ధైర్యం = ధీరత్వం

న

నడత = ప్రవర్తన
నవలోకం = కొత్తలోకం
నిక్కము = నిజము

ప

పటిమ = గట్టిదనం
పద్మం = కమలం
పరిపాటి = సహజం, ఆనవాయితీ
పొనుపు = పరుపు, పడక
పొరకు = పొరిపోకు
పిన్న = చిన్న
పుష్టి = బలం
పృథ్వి = భూమి
ప్రగతి = అభివృద్ధి
ప్రతిభ = సహజమయిన తెలివి
ప్రథమ = మొదటి
ప్రదర్శన = వివరించి చూపడం
ప్రభువు = రాజు
ఫలం = పండు

బ

బండారం = రహస్యం
బహుమతి = కానుక
బట్టీపట్టడం = కంఠస్థంచేయడం
బిగువు = పటుత్వం
బోధపడటం = అర్థమవడం

భ

భద్రత = జాగ్రత్త
భేదం = తేడా

మ

మకరందం = తేనె
మన్నన = మెప్పు
మర్మం = రహస్యం
మహస్సు = ఉత్సవం
మాధుర్యం = తీయదనం, తీపి
మిథ్య = భ్రమ, లేనిది
మీరకు = అతిక్రమించకు
ముడుచుకొను = చిన్నబోవు
మూలం = మొదలు
మృష = అబద్ధం
మెండు = ఎక్కువ
మేదిని = భూమి



https://amaravathiteacher.com

For All Classes NFor All Classes New Text Books Open Below Link
https://bit.ly/all-classes-new-text-books

**య**

యథాం = సత్యం

**ర**

రణం = యుద్ధం
రాజదర్బారు = రాచకొలువు
రిపువు = శత్రువు
రుజువు = సాక్ష్యం, నిదర్శనం
రువ్వుచు = వెదజల్లుతూ

**వ**

వంకరటింకర = తిన్నగాలేకపోవడం
వంచకుడు = మోసగాడు
వకీలు = న్యాయవాది
వర్షం = వాన
వ్యర్థం = పనికిరాని
వాఙ్మయం = భాష
వాత్సల్యం = ప్రేమ
వాహ్యాళి = నడక
విధించు (క్రి.) = ఏర్పాటుచేయడం
వివాహం = పెళ్ళి
విశ్వం = ప్రపంచం
విశేషం = అతిశయం
విహరించు (క్రి.) = తిరగడం
వేడుకొను (క్రి.) = ప్రార్థించడం
వేతనం = జీతం
వైభవం = వేడుక, గొప్పతనం, సంపద

**శ**

శరవేగం = బాణందూసుకుపోయేటంతవేగం
శాశ్వతం = నాశనంలేనిది, ఎప్పటికీ ఉండేది
శాస్త్రీయం = శాస్త్రసంబంధమైనది
శ్రీ = సంపద
శుష్కించు (క్రి.) = ఎండిపోవడం

**స**

సంపద = ఐశ్వర్యం
సంపాదించు (క్రి.) = గడించడం
సత్కరించు (క్రి.) = సన్మానించడం, గౌరవించడం
సన్మానం = గౌరవం
సబబు = తగినది, న్యాయం, ఉచితం
సభికులు = సభలో ఎండువాళ్ళు
సమయస్ఫూర్తి = సమయానికి తగినఆలోచన
సరళం = తేలికయినది
స్పర్థ = పోటీ; కలహం
సాధన = అభ్యాసం
స్కాలర్‌షిప్ = ఉపకారవేతనం

**హ**

హతమార్చుట (క్రి.) = చంపడం
హస్తి = ఏనుగు



https://amaravathiteacher.com